RNI.No. APTEL/2014/57702

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

సంపుటి : 10 || సంచిక : 160 || గుంటూరు || గురువారం, నవంబర్ 21, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12

సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు

- 150 రోజుల పాలనపై సభలో చంద్రబాబు
- సంక్రాంతి నాటికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు..
- రిలయన్స్ బయోగ్యాస్ రాబోతోంది: చంద్రబాబు
- రోడ్లపై గుంతలు పూడ్చడానికి రూ. 860 కోట్లు విడుదల చేశామన్న చంద్రబాబు
- రూ. 75 వేల కోట్లతో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని వెల్లడి
- అన్న క్యాంటీన్ల సంఖ్యను పెంచుతామన్న సీఎం
- బెల్టు షాపు పెడితే.. బెల్టు తీస్తా
- ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానన్న చంద్రబాబు
- వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని విమర్శ
- రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని వ్యాఖ్య



అమరావతి

ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా 150 రోజుల పాలనపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఏపీ చరిత్రలో ఎప్పుడూ చూడని ప్రజాతీర్పు వచ్చిందన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటు కనిపించిందని తెలిపారు. "నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరించారు. అందరికంటే ఎక్కువ సార్లు నన్ను ప్రజలు సీఎం చేశారు. ఎన్నో ఇబ్బందులు పెట్టారు.. జైలుకు కూడా పంపారు. బాంబు దాడి నుంచి శ్రీవారే నన్ను కాపాడారు. నేను ఏ తప్పూ చేయలేదు. సీఎం అయ్యాక రాష్ట్రాన్ని బాగు చేస్తారా.. చేయగలుగాతాము అనే నమ్మకం ఉందా అని పలువురు నన్ను అడిగారు. నేను పారిపోను.. పారిపోలేను. అధికారం ఉన్నా.. అధికారం లేకపోయినా ప్రజల కోసమే పనిచేశాను. ఇప్పుడు కూడా ప్రజలు తీర్పు ఇచ్చి నన్ను గెలిపిస్తే.. అభివృద్ధి చేసి తీరుతాను అని ప్రతిజ్ఞ చేసి ముందుకు వచ్చాను" అని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను

చంద్రబాబులో ఎప్పటికీ మార్పురాదు

- వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు
- చంద్రబాబు అబద్ధాల మీద అబద్ధాలు చెబుతున్నారని మండిపాటు
- అప్పుల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- మేం చేసిన పనులు చంద్రబాబు తన ఖాతాలో వేసుకుంటున్నాడని ఆరోపణ
- మా కుటుంబంలో విభేదాలున్నాయి... మీకూ కుటుంబం ఉంది కదా
- తల్లి, చెల్లి పేరుతో రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం
- చంద్రబాబు ఎప్పుడైనా తల్లిదండ్రులను ప్రజలకు చూపించాడా? అని ప్రశ్న
- తల్లిదండ్రులకు కనీసం రెండు పూటలు భోజనం పెట్టాడా? అన్న జగన్

అమరావతి

చంద్రబాబు అబద్ధాల మీద అబద్ధాలు చెబుతున్నారని... ఆయనలో ఎప్పటికీ మార్పు రాదని మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు అబద్ధాలనే నిజాలుగా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని

మరో మార్గంలో కొత్తగా వందే భారత్ రైలు

- ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- ఇప్పటికే సెమీ హైస్పీడ్ రైలు దేశవ్యాప్తంగా 50కిపైగా మార్గాల్లో దూసుకుపోతున్నది.
- ప్రస్తుతం ఈ కొత్త రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ
- ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్‌లో కశ్మీర్ నుంచి న్యూఢిల్లీకి అనుసంధానించే వందే భారత్ రైలును వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభం
- 272 కిలోమీటర్ల యూఎస్‌బీఆర్ఎల్ ప్రాజెక్ట్‌లో రైల్వే 255 కిలోమీటర్ల పూర్తయ్యింది

ఈసీ కొరడా... ఏడుగురు పోలీసుల సస్పెండ్

- సమాజ్‌వాదీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓటర్ గైడ్‌లైన్స్ ఉల్లంఘనకు పోలీసులను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్టు ఆదేశాలు
- "అర్హత కలిగిన ఓ ఒక్కరిని ఓటు వేయకుండా అడ్డుకోరాదు
- ఓటింగ్ సమయంలో ఎలాంటి వివక్షను సహించేది లేదు
- దోషిగా తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయి"
- ఎన్నికల కమిషన్ ఒక ప్రకటనలో స్పష్టం

లోకాయుక్త చట్ట సవరణ బిల్లుకు ఆమోదం

ఏపీ కేబినెట్ సంచలన నిర్ణయాలు..

- పార్లమెంట్‌లో అనుసరించిన విధానం ఇక్కడ కూడా కొనసాగించాలని నిర్ణయం
- దేవాలయ కమిటీల్లో ఇద్దరు సభ్యులకు చోటు కల్పించేలా చట్టసవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం
- కర్నూల్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కేబినెట్‌లో వచ్చిన ప్రతిపాదనలకు నిర్ణయం
- ఈగల్ పేరుతో యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్‌కు ప్రత్యామ్నాయ విభాగం ఏర్పాటుకు నిర్ణయం

గ్యాంగ్‌స్టర్ల రాజధానిగా ఢిల్లీ

- నేరస్థులు, దోపిడీదారులు, గూండాలకు భయం లేకుండా పోయింది
- ఎప్పుడైనా కాల్పులు జరుపుతాం, ఎవరినైనా చంపుతాం, ఎవరినానా పొడుస్తాం అనుకుంటున్నారు
- ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితి దిగజారింది
- ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ఘాటు విమర్శలు

మంచి నీటి సమస్యను తీర్చే బాధ్యత తనదే

- చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుంది
- రక్షిత మంచినీరు పొందటం ప్రజల ప్రాథమిక హక్కు అని వ్యాఖ్యానించిన డిప్యూటీ సీఎం
- గత ప్రభుత్వంలో జగన్ పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆస్తుల పత్రాలపై బొమ్మలు పెట్టుకున్నారు
- విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టటం అభినందనీయం
- గత ప్రభుత్వం ఫిల్టర్ బెడ్లు కూడా మార్చలేదు
- రక్షిత మంచినీరు పొందటం ప్రజల ప్రాథమిక హక్కు
- తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా ఉండటానికి చంద్రబాబే కారణం
- వైసీపీ ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేసిందని ఆగ్రహం

అమరావతి

తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా ఉండటానికి ఏపీ సీఎం చంద్రబాబే కారణమని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేసి ఇబ్బంది పెట్టిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. గత ప్రభుత్వం ఏపీని అన్ని రంగాల్లో వెనక్కి తీసుకెళ్లిందని ఆరోపించారు. కానీ భవిష్యత్తు పట్ల చంద్రబాబు ఓ నమ్మకాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు. అందరిలోనూ నమ్మకాన్ని తెచ్చిన సీఎంకు ఆయన ధన్యవాదాలు చెప్పారు. వైసీపీ దోపిడీ, అరాచకాలను చూసే ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. 150 రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో పూర్తిగా సంతృప్తి చెందామన్నారు. రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి దిశగా వెళ్తోందని



మావోయిస్టు అగ్రనేత కీలక నిర్ణయం

- రంగంలోకి పోలీసులు
- ఒడిశా స్టేట్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఎమ్ఏ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ చేయాలి
- జైల్లో మొత్తం ఆరుగురు ఖైదీలు ఉన్నత విద్యను అభ్యసించాలని నిర్ణయం
- ఒడిశాలోని వివిధ జిల్లాల్లో జరిగిన విధ్వంసాల్లో మావోయిస్టు అగ్రనేత సవ్యసాచి పాండ ప్రమేయం ఉందనే అరోపణలు

ఆ ఇద్దరినీ అరెస్టు చేయాల్సిందే..

- వైఎస్ షర్మిల డిమాండ్
- వర్రా రవీందర్ రెడ్డి కేసులో అవినాశ్ ను విచారించాలి
- తమపై కించపరిచే పోస్టులు పెట్టించింది అవినాశ్ రెడ్డి అని పోలీసులు నిర్ధారణకు వచ్చారన్న షర్మిల
- సజ్జల భార్గవరెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్న
- తెర వెనకున్న వారిని అరెస్ట్ చేయకపోతే న్యాయం జరగదని వ్యాఖ్య

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న పలు ఘటనలపై కూటమి ప్రభుత్వం కొరడా ఝుళిపిస్తోంది. సోషల్ మీడియాలో గత ఐదేళ్లుగా పోస్టులతో రెచ్చిపోయిన ప్రతీ ఒక్కరినీ టార్గెట్ చేస్తోంది. అయితే ఇందులో కొందరిని మాత్రం చూసీ చూడనట్లుగా వదిలేస్తోందన్న విమర్శలు -

సంపాదకీయం

ఆనందాంధ్రను ఆవిష్కరించే బడ్జెట్!

ఆనందాంధ్రను ఆవిష్కరించే విధంగా రాష్ట్ర బడ్జెట్ రూపొందించారు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్. పన్నుల బాదుడు జోలికి పోకుండా కొత్త ఆదాయ వనరులను అన్వేషిస్తూ, మూలధన వ్యయాన్ని పెంచుతూ రాష్ట్రాన్ని ప్రగతిబాట పట్టించే విధంగా బడ్జెట్‌లో బాటలు వేశారు. అభివృద్ధి పూర్తిగా అడుగంటి ఏపీ అస్తిత్వమే ప్రశ్నార్థకమయిన వేళ రాష్ట్ర భవిష్యత్తును కాచుకోవడమే లక్ష్యంగా విద్వంస ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ మహాయజ్ఞానికి ఎన్డీయే 2.0 ప్రభుత్వం సమగ్ర ఆర్థిక ప్రణాళికను రూపొందించింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తీర్చిదిద్దిన 2024-25 ఆర్థిక సంవత్సరం పూర్తి స్థాయి బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ నవనిర్మాణం దిశగా కొత్త అడుగులువేసింది. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి పునరంకితమవుతూ నిధుల కేటాయింపులు చేశారు. అభివృద్ధి సంక్షేమం, ఎన్నికల హామీల అమలు, రాజధాని, పోలవరం నిర్మాణం వంటి అనేక ఒత్తిళ్ల మధ్య కూడా భారీ కసరత్తు చేసి భారీ బడ్జెట్‌ను రూపొందించారు. ఏ వర్గాన్ని అసంతృప్తి పరచకుండా దీర్ఘకాలంలో చేకూరే ప్రయోజనాలు.. ప్రస్తుతం చేకూరే ప్రయోజనాలు, హామీలు, భరోసాలు బాగానే కల్పించారు. బడ్జెట్ రూపొందించే సమయంలో వాస్తవికతను ప్రజల కళ్లకు కట్టారు. భారమైనా భారీగానే బడ్జెట్ కేటాయింపులు జరిపి సమస్యలకు తలోగ్గేదిలేదన్న తెగువను కనబర్చారు ఆర్థిక మంత్రి. విధ్వంసమైన రాష్ట్ర పునర్నిర్మాణానికి, అన్ని వర్గాల అభ్యున్నతికి ఆర్థిక మంత్రి కేశవ్ తొలి పద్దు వేగుచుక్కలా పొడిచింది. రాజధానికి నిధులిచ్చింది. పోలవరానికి వరాలు కురిపించింది. అమరావతి, పోలవరాన్ని వేగంగా నిర్మించాలన్న సీఎం చంద్రబాబు లక్ష్యాలకు అనుగుణంగా అన్నివైపుల నుంచి సహకారం లభిస్తుంది. అమరావతి రాజధాని నిర్మాణానికి, భూములిచ్చిన రైతులకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలకు కలిపి రూ.3,445 కోట్లు కేటాయించారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణాన్ని ఒక కొలిక్కి తేవాలన్న లక్ష్యంగా పెట్టుకున్న చంద్రబాబు ప్రభుత్వం భారీగా కేటాయింపులు చేశారు. ఒకవైపు ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల సాయానికి పచ్చజెండా ఊపిన ప్రభుత్వం రాజధాని పనులు పరుగులు పెట్టించేందుకు బడ్జెట్‌లో ఇతోధికంగా నిధులు ఇచ్చింది. రాబోయే నాలుగు నెలల్లో ఈ నిధులతో అమరావతి నిర్మాణ పనులు పరుగులు తీయనున్నది. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల కింద ఆస్తులు సృష్టించేలా మూలధన వ్యయం చేసేందుకు రూ.32,712 కోట్లు కేటాయించారు. అయిదు కోట్ల ఆంధ్రుల జలదేవాలయం పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 5.445 కోట్లు కేటాయించడం అభినందనీయం. పోలవరం ప్రాజెక్టు తొలి దశకు రూ.12,127 కోట్లు ఇచ్చేందుకు మోడీ ప్రభుత్వం అంగీకరించింది. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం సహా మిగిలిన నిర్మాణ పనులు 2027 మార్చినాటికి పూర్తి చేసి జాతికి అంకితం చెయ్యనున్నారు.. అమరావతి, పోలవరం నిర్మాణాలను పరుగులు తీయించాలని నిర్ణయించడం సీఎం చంద్రబాబు దీక్షా దక్షతలకు అద్దం పడుతుంది. 2025, న్యూ ఇయర్‌లో ఆంధ్రప్రదేశ్ గేరు మార్చబోతున్నది. ఏపీని వెలుగుల వైపు మళ్లించబోతున్నారు. తన తొలి పద్దులోనే సూపర్ సిక్స్ పథకాలకు ప్రాధాన్యత ఇస్తూ పేదల గుండెల్లో ఎన్డీయే ప్రభుత్వానికి పెద్దపేట వేశారు. అన్నదాతా సుఖీభవా అంటూ, అమ్మకు వందనాలు పలికింది తొలిపద్దు. ఆడబిడ్డ నిధితో పాటు త్వరలోనే కొత్త సంక్షేమ పథకాలు ప్రారంభం కాబోతున్నాయని సంకేతాలిచ్చింది. జగన్ జమానాలో మంగళం పాడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా మళ్లీ స్వయం ఉపాధి పథకాలు చేపట్టేందుకు వీలుగా రాయితీపై రుణాలిచ్చేందుకు బాటలు వేశారు. గత పాలనలో దగా పడ్డ మధ్య తరగతి ప్రజలు, అట్టడుగు ప్రజలు వారి జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా అన్ని వర్గాల జీవనాన్ని గుణాత్మకంగా మార్చే బృహత్తర లక్ష్య సాధన కోసం పేదప్రజల సంక్షేమానికి ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ఎన్డీయే ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించింది. చదువుకునే ప్రతి విద్యార్థికి రూ. 15 వేల చొప్పున సాయం చేస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా దీనికోసం తల్లికి వందనం' పథకానికి రూ.6,487 కోట్లుబడ్జెట్ లో కేటాయించడం హర్షణీయం. వ్యవసాయ ప్రధానమైన ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు కలిపి రూ.48,402 కోట్లు కేటాయించారు. ఇందులో ఉచిత విద్యుత్తు రూ.7.211 కోట్లు, జలవనరుల శాఖకు రూ. 16,705 కోట్లు ఖర్చు చెయ్యనున్నారు. వంశదార స్టేజ్-2, వెలిగొండ, హంద్రీనీవా, గాలేరు-నగరి సుజల స్రవంతి, చింతలపూడి ఎత్తిపోతల పథకంకు, మహేంద్ర తనయ సాగునీటి ప్రాజెక్టులతో పాటు అనేక ఇతర ప్రాజెక్టులు నిర్మాణానికి నిధులు కేటాయించడం అభినందనీయం. గత ఐదేళ్లలో రాష్ట్రంలో రహదారులు ధ్వంసమయ్యాయి. గత ప్రభుత్వం కనీసం గుంటలు కూడా పూడ్చలేదు. ఈ బడ్జెట్‌లో రహదారుల పునర్నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చారు. ఇందుకోసం రూ.5.441 కోట్లు కేటాయించారు. గ్రామాల్లో పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి రూ.1,098 కోట్ల పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.16,739 కోట్లు కేటాయించారు. పల్లెల్లో జలజీవన్ మిషన్ పనులకు ప్రాధాన్యం ఇచ్చారు. ఆసియా మౌలిక సౌకర్యాల అభివృద్ధి బ్యాంకు నిధులతో చేపట్టే ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులిచ్చి ఇళ్లలో జలజీవన్ మిషన్ పనులు ఊపందుకునేందుకు ఈ బడ్జెట్ వీలు కల్పించింది. పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహక బకాయిలు చెల్లించేందుకు ఈ బడ్జెట్‌లో రూ.2,270.70 కోట్లు నిధులు కేటాయించారు.. కొత్తగా పెట్టుబడులతో వచ్చే పారిశ్రామిక వేత్తలకు భూసేకరణ, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు మూలధన వ్యయం కింద నిధులు కేటాయించారు. 2019లో రూ.3.6 లక్షల కోట్ల మేర ఉన్న రాష్ట్ర రుణభారం 2024 మార్చి నాటికి దాదాపు రూ.11లక్షల కోట్లకు చేరింది. వీటిని సరిదిద్దడానికి కొత్త ప్రభుత్వం దృఢసంకల్పంతో, సృజనాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలి. ఈ క్రమంలో ద్రవ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి.

మనవ జీవన విధానం పై టెలివిజన్ ప్రభావం

1996 నవంబర్ 21, 22 తేదీలలో ఐక్యరాజ్య సమితి మొదటి ప్రపంచ టెలివిజన్ ఫోరమ్‌ను నిర్వహించింది, దీనిలో ప్రముఖ మీడియా ప్రముఖులు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో సమావేశమై నేటి మారుతున్న ప్రపంచంలో టెలివిజన్ గురించి పెరుగుతున్న ప్రాముఖ్యతను చర్చించారు. అందుకే నవంబర్ 21ని ప్రపంచ టెలివిజన్ దినోత్సవంగా ప్రకటించాలని మహాసభ నిర్ణయించింది. అప్పటి నుండి నవంబర్ 21 న ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. టీవీ అద్భుతమైన ఆవిష్కరణలలో ఒకటి. మానవ జీవన విధానం పై ప్రభావాన్ని సృష్టించిన ఏకైక ఎలక్ట్రానిక్ మీడియా ఇది. టెలివిజన్"' (దూర దర్శన్) అనునది సుదూర ప్రాంతాలకు ఒక మాధ్యమం ద్వారా చలన చిత్రాలను, ధ్వనిని ఒకేసారి గ్రహించగలిగే సాధనం. దీనిద్వారా దృశ్య, ధ్వని సమాచారాన్ని ఒకేసారి గ్రహించవచ్చు. ఇది నలుపు-తెలుపు, రంగుల్లో చిత్రాలను చూపించే సాధనం. టెలివిజన్ అనే పదమునకు మూలం లాటిన్, గ్రీకు పదాలు. "దూర దృష్టి" అనే అర్థం వచ్చే గ్రీకు పదం. టెలి అనగా దూరం, లాటిన్ పదం విజియో అనగా దృష్టి అని అర్థము.విద్యుత్ సహాయంతో వార్తల్ని పంపే టెలిగ్రాఫ్ కనుక్కోబడిన రోజుల్లోనే బొమ్మల్ని కూడా ఇలా పంపడానికి వీలవుతుందా అని అలెగ్జాండర్ బెయిన్ అనే స్కాట్?లాండ్ మనో వైజ్ఞానిక శాస్త్రజ్ఞుడు ప్రయత్నిం చాడు. దీనికోసం 1842 లో ఇతడు రూపొందించిన చిన్ని యంత్రాన్ని బేక్?వెన్ అయిదేళ్ళ తరువాత మెరుగు పరచాడు. ఈ యంత్రంలో ప్రసారిణి, రిసీవర్ అనే రెండు స్థూపాలుంటాయి. దాదాపు అర్ధ శతాబ్దం తరువాత ఆర్థర్ కార్న్ అనే జర్మన్ భౌతిక శాస్త్రజ్ఞుడు ఈ పద్ధతిని మెరుగు పరిచాడు. ప్రసారిణిలో సూదికి బదులు పోటో ఎలక్ట్రిక్ సెల్ ని ఉపయోగించాడు. ప్రసారం చేయాల్సిన బొమ్మ వివిధ భాగలపై క్రమంగా కాంతిని పడనించాడు. ఇలా చేయడాన్ని "స్కానింగ్" అంటారు. వివిధ భాగాల కాంతి తీవ్రతలకు అనుగుణంగా విద్యుత్ ప్రవాహంలో మార్పులు సంభవిస్తాయి. ఈ విద్యుత్తును రిసీవర్కి పంపిస్తారు. మారుతున్న విద్యుత్ కి అనుగుణంగా ఇక్కడ ఓ చిన్న దీపం వెలుగుతూ, దాని కాంతి తీవ్రతలో హెచ్చు తక్కువలు ఏర్పడతాయి. తిరుగుతున్న స్థూపం చుట్టూ అతికించ బడిన ఫొటోగ్రాఫీ కాగితంపై ఈ కాంతి పడినప్పుడు ప్రసారిణిలో వుండే బొమ్మలాంటి ప్రతిబింబం నిర్మించ బడుతుంది.ఇలాంటి పద్ధతి ఇప్పుడు కూడా వినియోగిస్తున్నారు. పోలీసు శాఖకీ, వార్తాపత్రికలకీ ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంది. వార్తలకు సంబధించిన పోటోలను వివిధ నగరాల నుండి వెలువడే పత్రికల్లో ఏక కాలంలో ముద్రించటానికి ఈ పద్ధతి బాగా ఉపకరిస్తుంది. అమెరికా లోని కొన్ని పత్రికా సంస్థలు ఈ పద్ధతి ద్వారా మొత్తం వార్తా పత్రికలనే పేజీల వారీగా ప్రసారం చేయటం 1950 నుంచి వాడుకలో ఉంది. స్కానింగ్ విధానము దిశలో మొదటి ప్రయోగం 1883 లోనేజరిగింది. బెర్లిన్ విశ్వవిద్యాలయం లోని పోల్ నిప్ కో అనే విద్యార్థి కాస్త మొరటుగా ఉండే స్కానింగ్ సాధనాన్ని నిర్మించాడు. ముఖ్యంగా రెండు ఆవిష్కరణలు అతని ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేశాయి. మొదటికి టెలిఫోన్. సెలేనియం అనే లోహంపై సూర్యకాంతి

పడి నప్పుడు దానిగుండా విద్యుచ్ఛక్తి మరింత సులువుగా ప్రవహిస్తుందనే విషయాన్ని కనుక్కోవడం రెండోది. దీని ఆధారంగానే ఫోటో ఎలక్ట్రిక్ సెల్ నిర్మించబడినది. సెలేనియం పై పడే కాంతి తీవ్రతలలో తేడాలను బట్టి విద్యుత్ ప్రవాహం మారుతుంది. గనుక ఒక దృశ్యాన్ని ఈ సిద్ధాంతం ఆధారంగా ప్రసారం చేయాలని నిప్ కో ప్రయత్నించాడు.దృశ్యాన్ని చిన్నచిన్న భాగాలుగా చేసి, వాటిని ఓ క్రమ పద్ధతిలో వేగంగా స్కాన్ చేయాలి. వాటి కాంతి తీవ్రతల తేడాను బట్టి ప్రవహించె విద్యుత్ పరిమాణంలో మార్పులు ఏర్పడతాయి. రిసీవర్ లో ఈ విద్యుత్తుని మళ్ళీ కాంతిగా మారిస్తే, తెరపై తొలిదృశ్యాన్ని నిర్మించవచ్చు. ఈ సిద్ధాంతం ఆధారంగా నిప్కో నిర్మించిన పరికరానికి విద్యుత్ దూరదర్శిని అని పేరు పెట్టారు. క్రూక్స్ అనే శాస్త్రజ్ఞుడు నిర్మించిన కాథోడ్ కిరణ నాళాన్ని స్ట్రాస్?బర్గ్ విశ్వ విద్యాలయంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ బ్రాన్ మెరుగుపరిచాడు. కిరణ నాళంలో ఒక వైపున వుండే తెరని కొన్ని రసాయనిక పదార్థాలతో పూస్తే దానిపై ఎలక్ట్రాన్ లు పడినపుడు కాంతివంతమైన చుక్కలు ఏర్పడతాయని బ్రాన్ కనుగొన్నాడు. బ్రాన్ నాళం అనబడే ఈ పరికరం 1897 లో తయారైంది. ఈ సూత్రం ఆధారంగానే జూలియస్ ఎల్?స్టర్, హాన్స్ గైటర్ అనే ఇద్దరు జర్మన్ శాస్త్రజ్ఞులు సెలేనియం కంటే అతి వేగంగా, సమర్థవంతంగా పనిచేసే ఫోటో ఎలక్ట్రిక్ సెల్ ని నిర్మించారు.స్కాట్లండ్ కు చెందిన ఓ క్రైస్తవ మతాధికారి కొడుకు జాన్ లోగీ బెయిర్డ్ కొన్ని ఆకారాల్ని సుమారు మూడు మీటర్ల దూరందాకా ప్రసారం చేయడంలో కృతకృత్యులయ్యాడు. తరువాతి పరిశోధనల ఫలితంగా 1925 అక్టోబరు 2 వ తేదీన ఓ కంపెనీలో పనిచేసే అబ్బాయి ముఖాన్ని ప్రసారంచేయగా, ఈ చిత్రాన్ని పక్క గదిలోని రిసీవర్లో చూడటం జరిగింది. కొన్ని నెలల తర్వాత, అతడు తన పరికరాన్ని వైజ్ఞానిక సంఘ సభ్యులకూ, పత్రికా విలేఖరులకూ ప్రదర్శించాడు. అనేక విఘ్నాలు ఏర్పడినా పార్లమెంట్ వత్తిడి మూలంగా 1929 లో బి.బి.సి ప్రయోగాత్మకంగా టెలివిజన్ కార్యక్రమాల్ని ప్రసారం చేయటం మొదలుపెట్టింది.

టెలివిజన్ ప్రసారాల్ని క్రమంగా ప్రసారం చేయడం లండన్ లో 1936 నవంబర్ 2 వ తేదీన ప్రారంభమైనది. ఒక వారం ప్రసారం బెయిర్డ్ పద్ధతిలో జరిగితే మరుసటి వారం జ్యోరికిన్ పద్ధతిలో జరిగుతుండేవి. రెండు పద్ధతుల్ని మార్చి మార్చి వాడాక జ్యోరికిన్ పద్ధతినే తుదకు ఎన్నుకున్నారు. ప్రపంచ యుద్ధ కాలంలో అమెరికాలో టెలివిజన్ కు అంకురార్పణ జరిగింది. యుద్ధం ముగిసిన తరువాత టెలివిజన్ రిసీవర్ ల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. 1960 నాటికి దేశంలో మూడింట రెండు వంతుల జనాభా టెలివిజన్ కార్యక్రమాల్ని తిలకించటానికి వీలైంది. విన్న విషయాల కంటే కళ్లకు కట్టినట్టు చూసిన కార్యక్రమాల ప్రభావం మూలాన రేడియో తెరమరుగై, టెలివిజన్ విశ్వరూపం ధరించి ప్రపంచ మంతటా వ్యాపించటం మొదలైంది. ఆధునిక ప్రజాస్వామ్యంలో ఇది కీలక సాధనం. సాంకేతిక ప్రగతి ఊహించలేని స్థాయికి ఎదిగింది. చేయిలో ఉంచుకోవటానికి వీలైన పరిమాణంలో టెలివిజన్ సెట్ ని 1952 లో తయారు చేశారు.మొదట నలుపు తెలుపు దూరదర్శినిలు మాత్రమే వచ్చాయి. కొంతకాలానికి రంగుల దూరదర్శిని వాడకంలోకి వచ్చింది. %-% పెద్ద సాధారణ టీవీ నుండి స్మార్ట్, సొగసైన టీవీ వరకు టీవీ అసాధారణమైన వృద్ధిని సాధించింది. టీవీ సిగ్నల్స్ కూడా అనలాగ్ నుండి డిజిటల్ గా మార్చబడ్డాయి. ఈ రోజు %ణ% (హై డెఫినిషన్) టీవీ, ఐపిటివి, మొబైల్ టివి మరియు 3 డి టివి ఉన్నాయి.ఈ రోజు టీవీ ప్రసారం, కమ్యూనికేషన్, కంప్యూటర్ల కలయికకు ఇది ఒక అద్భుతమైన ఉదాహరణ. వెబ్ బ్రౌజింగ్, వీడియో కాల్స్ మరియు సోషల్ నెట్‌వర్కింగ్ చేయవచ్చు.భారత దేశంలో 1959లో టివి ప్రవేశించగా, 1961 లో ఉపాధ్యాయుల కోసం టెలివిజన్ కార్యక్రమాలు ప్రవేశ పెట్టబడ్డాయి.1965 లో ఢిల్లీ ద్వారా ప్రతిరోజూ న్యూస్ బులెటిన్‌తో ఒక గంట సమయం, కొన్ని వినోద కార్యక్రమాలు కూడా ప్రారంభం అయినాయి.1967 లో కృషి దర్శనం, గ్రామీణ, రైతుల కోసం కార్యక్రమాలు ఉన్నాయి.1972 లో టీవీ సేవలు ముంబైకి విస్తరించ బడ్డాయి.1975 నాటికి కలకత్తా, చెన్నై, శ్రీనగర్, అమృత్సర్, లక్నో వంటి నగరాల్లో కూడా టీవీ స్టేషన్లు ఉన్నాయి.1975-76లో ఉపగ్రహ బోధనా టెలివిజన్ ప్రయోగం 2,400 గ్రామాలకు తీసుకువచ్చింది.ఏప్రిల్ 1, 1976 న, దూరదర్శన్ ఆల్ ఇండియా రేడియో నుండి విడిపోయింది. దూరదర్శన్ భారత ప్రభుత్వం నిధులు సమకూర్చిన స్వతంత్ర ప్రజా సేవా ప్రసారకర్త. భారత్‌లో టీవీ ప్రసారాలను 1972 లో ఢిల్లీ లో చిన్నగా భూస్థిత నెట్ వర్క్ ను ప్రస్తుతం దూదదర్శన్ ప్రారంబించి, 1984 నాటికల్లా కలర్ ప్రసారాలను ప్రవేశ పెట్టారు. రామాయణం, మహా భారత్, భారత్ ఏక్ ఖోజ్, రజని వంటి గొప్ప సిరీయళ్లను చూపారు. 1990 తరువాత అంతర్ జాతీయ చానల్స్ ఉపగ్రహ ప్రసారాలు ప్రారంబించినా1995 లో ప్రాంతీయ చానల్స్ రాకతో కేబుల్ టీ.వి వ్యవస్థ ప్రారంభమైయింది.

రామ కిష్టయ్య సంగన భట్ల...

సామాన్యులకు సులభమైన సమాచార, వినోదాలను పంచే వేదికలు టెలివిజన్లు

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

దృశ్యంతో శ్రవణాన్ని జోడించి చలించే చిత్రాలను ప్రసారం చేయగలిగే ఎలక్ట్రానిక్ ఉపకరణాలను టెలివిజన్ లేదా టీవీ అని పిలుస్తున్నాం. ప్రపంచంలోనే అత్యంత ప్రజాధరణ పొందిన సమాచార, వార్తా, విద్య, సంస్కృతి, వాతావరణ, క్రీడా, సంగీత, వినోదాలను సమానపాళ్లతో వడ్డించగల ఏకైక చవకైనది టీవీ మాత్రమే. నేటి డిజిటల్ యుగంలో ఆర్థిక స్తోమతకు సంబంధం లేకుండా ప్రతి కుటుంబంలో ఒక టీవీ డబ్బా, ఒక సెల్‌ఫోన్ కనీస అవసరంగా తిష్ట వేశాయి. టీవీ ప్రసారాలు కేబుల్, శాటలైట్, ఇంటర్నెట్,డిస్క్/డివిడీ, సాంప్రదాయ ప్రసార పద్ధతుల్లో మనకు అందుతున్నాయి. నేడు ప్రపంచవ్యాప్తంగా 1.67 బిలియన్ల కుటుంబాల్లో టీవీలు ఉన్నాయి. యూఎస్‌లో సగటున ప్రతి ఒక్కరు 4 గంటలు టీవీలు వీక్షిస్తున్నారు.

ప్రపంచ టీవీ దినం-2024 థీమ్:

టీవీ ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాత సమాజం 1996 నుంచి ప్రతి ఏట 21 నవంబర్ రోజున "ప్రపంచ టీవీ దినం" పాటించడం, ప్రపంచాభివృద్ధిలో టీవీ పాత్రను చర్చించడం లాంటి అంశాలను అవగాహన పరచడానికి, టీవీ ఆవిష్కర్తలకు కృతజ్ఞతలు తెలియజేయడానికి ఈ వేదిక ఉపయోగపడుతున్నది. టీవీ వేదికల్లో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న వార్తలను క్షణాల్లో మన ఇంటికి చేర్చడం, ప్రజాభిప్రాయాలకు వేదిక కావడం, సంస్కృతీ వారసత్వాలను కాపాడుతూ ప్రసారం చేయడం, విభేదాలకు సమాధానాలు వెతికే చర్చలు జరపడం, సామాజిక సానుకూల మార్పులకు ఊతం ఇవ్వడం,ప్రత్యక్ష ప్రసారాలను మన కళ్ల ముందుంచడం లాంటి పలు అంశాలను అందరి దరికి చేర్చుతున్న టీవీ సాధ్యం నేడు పేదలకు వినోదాలను పంచే సాధనంగా ప్రజాధరణ పొందింది. ప్రపంచ టీవీ దినం-2024 థీమ్‌గా "టీవీ : కనెక్టింగ్ ది వరల్డ్"అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు.

టీవీ జీవిత చరిత్ర:

1927లో ఫిలో టేయిలర్ ఫార్న్‌స్‌వర్థ్ అనే 21 ఏండ్ల కుర్రాడు తొలిసారి ప్రపంచానికి టీవీని పరిచయం చేయడం, 1930ల్లో టీవీ సెట్స్ తయారు కావడం, 1936లో బిబిసి వేదికగా టీవీ కార్యక్రమాలు ప్రసారం కావడం, 1941లో యూఎస్‌లో తొలి టీవీ స్టేషన్ ద్వారా వాణిజ్యపరంగా ప్రసారాలు ప్రారంభం అయ్యాయని టీవీ చరిత్ర స్పష్టం చేస్తున్నది. ప్రభుత్వాలు, సంస్థలు, పౌరసమాజం సమిష్టిగా టీవీ వేదికగా అభివృద్ధి పథాన నడవడం కొనసాగుతున్నది, మరింత వేగం కొనసాగాల్సి ఉంది. టీవీ చరిత్రలో ఎన్నో మార్పులు జరిగాయి. నాటి సాంప్రదాయ ప్రసార వ్యవస్థల నుంచి నేడు స్మార్ట్‌ఫోన్‌లో దూరేంతగా శాస్త్రసాంకేతికాభివృద్ధి జరిగింది.

టీవీ ప్రయోజనాలు జాబితా పెద్దది:

ప్రపంచం ఏ మూలన ఏమి జరుగుతుందో తెలుసుకొనిక్షణాల్లో మన ముంగిటికి చేర్చే ఎలక్ట్రానిక్ సాధనంగా టీవీ అగ్రభాగాన నిలవడం, నేటి డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ ద్వారా కూడా టీవీ కార్యక్రమాలను పడక గదిలో నుంచి చూసే సౌలభ్యం మనకు దక్కడం నమ్మశక్యంగా లేదు. స్థానిక సమస్యలను వెలికి తీయడం, సామాజిక సమస్యలను చర్చించే వేదికగా పని చేయడం, సాంస్కృతిక వినిమయం, నాణ్యమైన కార్యక్రమాలనుప్రసారం చేయడం, విద్యారంగంలో తనదైన పాత్రను నిర్వహించడం, సమాచార వితరణ, ఆటపాటల సమాగమం, వినోదాల విందు భోజనాలు, అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను వెలికి తీయడం, సంక్షోభాలకు సమాధానాలు వెతకడం, అక్రమాలను బహిర్గత పరచడం, చీకటి వ్యాపారాలకు వెలుగులోకి తేవడం, శాంతి పాఠాలు బోధించడం, శాంతి భద్రతలకు ఊతం ఇవ్వడం, ఆర్థిక సామాజిక సమస్యలకు వేదికగా మారడం, ముఖ్యమైన కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం, మానవ సంబంధాలను పెంపొందించడం, మరుగుపడిన ప్రతిభావంతులను గుర్తించి వెలికి తీయడం, ప్రపంచ వైవిధ్యాలను పరిచయం చేయడం లాంటి పలు ప్రయోజనాలు ఎన్నో మన ఇంట్లోని టీవీ పెట్టెకు ఉన్నాయి.

టీవీ ప్రతి ఒక్కరి ప్రాణ నేస్తం అయ్యింది. టీవీ చూడకుండా కనీసం ఒక్క రోజు కూడా గడవడం లేదు. టీవీలు సామాన్యులకు వినోదాలను పంచుతూనే ఉన్నది. నేటి డిజిటల్ ఏఐ యుగం నుంచి రేపటి రానున్న రోజుల్లో టీవీ మరెన్నో మార్పులు పొందనుందో చూడాల్సి ఉంది. నేటి యువత, పిల్లలు టీవీలను తమ వ్యక్తిగత ఎదుగుదలకు మాత్రమే వాడుకోవాలని, కాలయాపన చేస్తూ అనవసర, అక్కరకురాని కార్యక్రమాలకు తావివ్వకుండా తమ భవిష్యత్తు నిర్మాణాలకు నిచ్చెనగా ఉపయోగించికోవాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఈడియట్స్ బాక్స్‌గా కాకుండా ఎలీట్ బాక్స్‌గా టీవీ మనకు ఉపకరించాలని ఆశిద్దాం, నాణ్యమైన టీవీ ప్రసారాలు కొనసాగాలని మనసారా ఆశీర్వదిద్దాం.

మసక బారుతున్న కౌటుంబిక సంబంధాలు

భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు, నాగరికత పురోగతికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. ఆ వ్యవస్థ మూలాలే నేడు ఆధారాలను కోల్పోతున్నాయి. రక్త సంబంధము, సహచరత్వము, ఒకే నివాసం అంశాల విషయంలో కుటుంబ నైతిక, సామాజిక సూత్రాలు, సమైక్యత, సంఘటిత సమిష్టి జీవన విధానం గురించి ఈ కాలంలో వట్టింపులు లేకుండా పోతున్నాయి.కుటుంబం అనగా ఒకే గృహంలో నివసించే కొంత మంది మానవుల సమూహం. వీరు సాధారణంగా పుట్టుకతో లేదా వివాహముతో సంబంధమున్నవారు. సమాజంలో వివిధ మతపరమైన వివాహ చట్టాలు కుటుంబ వ్యవస్థను గుర్తించాయి.నాగరికత విస్తరణకు పూర్వమే మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని వివిధ గ్రంథాలలో పొందుపరచబడి ఉంది. నాగరిక ప్రపంచంలోనూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లింది. మనదేశంలో ఉమ్మడి కుటుంబాలు సిరిసంపదలతో తూలతూగాయనడంలో సందేహం లేదు. ఒక కుటుంబంలో తాత మొదలు వారి పిల్లలు వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి అనే గొడుగు కింద ఒదిగి పోయేవి. ఇంటి లోని పెద్దకు అందరూ గౌరవం ఇవ్వాల్సిందే. ఆయన మాటే వేదవాక్కు. అందరిదీ ఉమ్మడి వ్యవసాయమే. సమష్టి సంపదనే, సమష్టి భోజనాలే ఉండే వంటే ముచ్చటేస్తుంది. తల్లిదండ్రులు, అత్తమామలు, అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు, బావా మరదళ్లు, బంధు మిత్రులు, తాతలు, బామ్మలు, మనవలు, మనవ రాండ్రతో కళకళలాడే ఉమ్మడి కుటుంబాలు ఆప్యాయతలు ప్రేమానురాగాలకు నిలయాలు. పిల్లలు చిన్నవయస్సులో ఉన్నపుడు తల్లిదండ్రుల చెంతనే ఉంటారు. వారు పెద్దవారై పెళ్ళిళ్ళు అయిపోతే ఎవరి కుటుంబాలు వారివే. అంటే ఒక కుటుంబం నుంచి మరిన్ని కుటుంబాలు ఉద్భవిస్తున్నాయి. ఒక కుటుంబం మరెన్ని కుటుంబాలను సృష్టించి నప్పటికీ వంశవృక్షపు వేళ్లు మాత్రం మొదటి కుటుంబం వద్దే ఊనుకుని ఉంటాయి. అందుకే సంవత్సరంలో ఒక రోజైనా అందరూ కలుసు కోవాలని సరదాగా గడపాలని కోరుకోవడం సహజం.ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో. కేవలం ఫోన్‌లోనో, మొబైల్‌లోనో యోగ క్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా లేకపోలేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మనదేశం పుట్టిల్లు. ఇప్పుడు ఆ సంస్కృతి భూతద్దం పెట్టి వెతికినా దొరకదంటే అతిశయోక్తి కాదు. అనేక కుటుం బాలు వ్యక్తిగత కారణాలతో విచ్ఛిన్నం కావడం మనం రోజూ చూస్తూ ఉన్నదే. అయినప్పటికీ మన దేశంలో అనేక కుటుంబాల మధ్య కనిపించే అన్యోన్యతా భావం మరే దేశంలోనూ కనిపించదు.విదేశీ పాలకుల పాలనలో ఉమ్మడి కుటుంబాలుగా చెలామణి అయిన ఎన్నో కుటుంబాలు నవనాగరిక ప్రపంచంలో విచ్ఛిన్న మయ్యాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వెరసి ఉమ్మడి వ్యవస్థ మీద తీవ్ర ప్రభావాన్ని చూపింది. నవ నాగరిక ప్రపంచంలో రెండు కుటుంబాలు కాదు కదా రెండు మనసులు కూడా కలసి జీవించ లేని పరిస్థితి నెలకొంది.డబ్బు సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలకరించుకునే

సమయం చిక్కడం లేదంటే మన కుటుంబాలు ఎంతగా విచ్ఛిన్న మయ్యాయో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి కుటుంబాలలో కలిసి మెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి పెళ్లయిన మరునాడే వేరు కాపురాలు పెట్టుకుని జంటలుగా ఒంటరై పోతున్నారు. దీంతో సలహాలిచ్చే పెద్ద దిక్కులు లేకపోవడం,

ఆపదలో ఆదుకునే ఆత్మీయులు దూరం కావడం, కనీసం మనసులోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటి సమాజంలో మనకు నిత్యం కనిపించే దృశ్య

ప్రజలకు స్వచ్ఛమైన నీతి నిజాయితీ గల పాలన అందించేది ఒక్క బీజేపీ పార్టీఏ.

- భారతదేశాన్ని అగ్రరాజ్యాల వరుసన నిలబెట్టిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీదే.
- దేశ ప్రధాని పేద ప్రజలకు ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై బిజెపిలో 25 కుటుంబాలు చేరికలు.
- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, నియోజకవర్గ అభ్యర్థి పుల్లారావు.

ఖానాపురం నవంబర్ 20 వుదయం ప్రతినిధి.భారత దేశ ప్రజలకు స్వచ్ఛమైన నీతి నిజాయితీ గల పాలన అందించే సత్తా దేశ ప్రధాని నరేంద్ర మోడీకె ఉందని అది భారతీయ జనతా పార్టీకే సాధ్యమవుతుందని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి, నియోజకవర్గ బిజెపి అభ్యర్థి కంభంపాటి పుల్లారావు (ప్రతాప్)లు తెలిపారు. మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్, చేరికల ముఖ్య నాయకుడు తౌటు రమేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, బిజెపి నియోజకవర్గ అభ్యర్థి పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలోని ప్రజలకు స్వచ్ఛమైన మచ్చలేని పాలన అందించే ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేనని అది ఒక్క బిజెపి పార్టీకే సాధ్యమవుతుందని తెలుపుతూ, గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ప్రజలకు చేసింది ఏమీ లేదని తెలుపుతూ, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది గుండుసున్నేనని తెలుపుతూ, నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని ప్రజలు

భారతీయ జనతా పార్టీ వైపే చూస్తున్నారని తెలుపుతూ వచ్చే గ్రామపంచాయతీ ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలుపుతూ, ఇకనుంచి ప్రతి గ్రామంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వాగ్దానాలను పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న నేటి వరకు ఇచ్చిన హామీలను వాగ్దానాలను నేర్చుకపోవడంతో ప్రజలతో కలిసి నిలదీస్తామని తెలిపారు. ఇకనుంచి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై చర్చించి ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని తెలిపారు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బిజెపి నియోజకవర్గ అభ్యర్థి సమక్షంలో సీనియర్ నాయకుడు తౌటు రమేష్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన వారు తోటకూరి సాంబయ్య, వంగ ఉప్పలయ్య, వీరమల్ల కుమారస్వామి, వీరమల్ల వీరస్వామి, పుప్పాల భద్రయ్య, పుప్పాల శ్రీనివాస్, కె.ఆయిల్ రెడ్డి, ఎర్ర ఏసు, బోడ చంద్రు, బోడ మంగ్య, తక్కెళ్ళపల్లి వెంకన్న, చిన్నపేళ్లి వెంకటయ్య, మేడపెళ్లి యాకయ్య, పర్వతపు రాజయ్య తోపాటు 25 కుటుంబాలు స్వచ్ఛందంగా పార్టీలో చేరారు, చేరిన వారందరికీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహరములు, పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్రరెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, మాజీ కన్వీనర్ దామెరుప్పుల శేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు నార్లాపురం పాపయ్య, మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు, మండల సీనియర్ నాయకులు లింగబత్తుల యాకసాయన్న, రాధరపు అశోక్, భూక్య లకుపతి, బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆకుల హేమంత్, మండల నాయకులు గొంది కిరణ్, కొరటాల శ్రీనివాస్, సామ మల్లారెడ్డి, మండవ నరేష్, సహదేవ్, ఖలీల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ పేటలో 120 హజరత్ అమినో దిన్ వలియా గ్రంథ ఉత్సవం

ఊరుకొండ మండల్ నవంబర్ 20 వుదయం ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామంలో ఉర్సు ఉత్సవాలు దర్గా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు నిర్వహించారు ఈ ఉర్సు ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహిస్తారు మొదటిరోజు అమినో ఓలియా గంధం ఉత్సవాలు నిర్వహిస్తారు రెండవ రోజు దీపారాధన నిర్వహిస్తారు మూడవరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు యువకులు. కమిటీ సభ్యులు. పాల్గొన్నారు

ఊరుకొండ పేట దేవాలయం టెండర్ వాయిదా

ఈవో సత్య చంద్రారెడ్డి

ఊర్కొండ న్యూస్ 20 వుదయం ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం టెండర్లు వాయిదా వేసినట్లు హాలియా ఈవో సత్య చంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలో ఉరుకొండ పేట దేవాలయం యొక్క సంవత్సరపు టెండర్లు దేవాదాయ మహబూబ్నగర్ కార్యాలయంలో బుధవారం రోజు జరగవలసిన టెండర్లు. వాయిదా వేసినట్లు ఆలయ ఈవో సత్య చంద్ర రెడ్డి తెలిపారు . టెండర్ల తేదీ త్వరలో ప్రకటిస్తామని మీడియా ద్వారా తెలిపారు

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల నిరసన

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 20(వుదయం):పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కళ్లకు గంతలు కట్టుకొని జగిత్యాల లో స్థానిక తహసిల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ముందు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మహమ్మద్ అక్రమాలిక్ మాట్లాడుతూ నెల రోజుల్లో బకాయిలు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ఇప్పటికీ కాలేదు యాజమాన్యాలు ఇప్పటికే బందు ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వం కూడా చూసి చూడనట్టుగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఉంది దీని వల్ల పేద డిగ్రీ విద్యార్థుల చదువుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది అటు చదువులు కొనసాగించలేక ప్రభుత్వం యాజమాన్యాల మధ్య విద్యార్థుల భవిష్యత్ పై ప్రబావం పడుతుంది గత ప్రభుత్వం చేసిన తప్పులను రేవంత్ ప్రభుత్వం చేస్తుంది అని అన్నారు ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఎమ్మెల్సీలకు పాలన అధికారులకు ఏ విధంగా అయితే వేతనా బత్యాలు చెల్లిస్తున్నారు మరి విద్యార్థులకు చెల్లించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల కార్యదర్శి నితిన్ మచ్చ అధ్యక్షులు తోట రాజేష్ టౌన్ నాయకులు కార్యకర్తలు సోహాల్ అరుణ్ కుమార్ నరేష్ రాకేష్ రోషన్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఎవరు కూడా మీడియా,సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు

జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.

నర్సాపూర్ నవంబర్ 20 (వుదయం ప్రతినిధి)మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. .ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిదిలో మీడియా, మరియు సోషల్ మీడియాలో వస్తున్న చనిపోయిన వ్యక్తి పై %ఖీ×=% నమోదు అనే అంశం యొక్క వివరాలను వెల్లడిస్తూ .. నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన భూ వివాదం విషయంలో తేదీ:23.09.2024 ఫిర్యాదుదారుడు ఇమ్మడి శ్రీనివాస్ ఫిర్యాదు ఇవ్వగా నలుగురు వ్యక్తులపై cr.no 242/2024 బ/ం 329(3),324(4),=/ఇ 3(5) దీచీూ శీట Narsapur గా FIR నమోదు చేయడం జరిగినది.ఏదైనా ఫిర్యాదు వస్తే చట్ట ప్రకారం మొదటగా FIR నమోదు చేసిన తర్వాత ఆ కేసుకు సంబందించి పూర్తి విచారణ చేపట్టిన తర్వాత ఆ కేసుకు సంబందించి మా విచారణలో భాగంగా అట్టి సంఘటనతో సంబందం ఉన్న వారిని బాద్యులుగా చేసి మిగతా వారిని అనగా అట్టి సంఘటనతో సంబందం లేని వారిని కేసు నుండి తొలగించడం జరుగుతుంది. ఈ కేసులో కూడా అట్టి కేసుకు సంబందించి ఫిర్యాదులో ఉన్న వ్యక్తి పాత్లోత్ విఠల్ కేసు కాక ముందే మరణించినాడని మా విచారణలో తెలగానే ఈ కేసు నుండి అట్టి వ్యక్తి పేరును కేసు నుండి తొలగించనైనది . లిఈ మద్యనే అనగా తేదీ:08.11.2024 నాడు ఇదే కేసుకు సంబందించి మళ్ళీ భూ వివాదం జరగగా మళ్ళీ నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా %ఎతీ.అశీ 292/2024 బ/ం 329(3),324(4),352,351(2) =/ఇ 3(5) దీచీూ శీట ఛీుతీఖిజూబతీ% గా కేసు నమోదు చేయడం జరిగినది.లి ఇట్టి విషయంలో మళ్ళీ కేసు నమోదు కావడంతో ఒక వర్గం వారు పోలీస్ వారిని అబాసుపాలు చేసేలా మీడియా, సోషల్ మీడియాలో చనిపోయిన వ్యక్తి పై %ఖీ×=% నమోదు అని తప్పుడు ప్రచారం చేస్తూ వార్తలు రావడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని లిఈ విషయంలో పోలీస్ వారిది ఎలాంటి తప్పు లేదని ఫిర్యాదుదారుడు ఇచ్చిన ఫిర్యాదులో చనిపోయిన వ్యక్తి పేరు ఉన్నదని అది మా విచారణలో అతడు చనిపోయాడని తెలవగానే అట్టి వ్యక్తి పేరును కేసు నుండి తొలగించడం జరిగిందని అన్నారు.లి ఈ కేసుకు సంబందించి ఎవరైనా తప్పుడు ప్రచారాలు చేసే వారి పై పూర్తి విచారణ చేపట్టి అందుకు కారణం అయిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు. ప్రజలు ఎవరు కూడా మీడియా, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని పోలీస్ శాఖా ఎల్లప్పుడూ చట్ట ప్రకారం నడుచుకుంటుందని బాదితులకు అండగా ఉంటుందని అన్నారు.

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తక్షణమే మంజూరు చెయ్యాలి

యాదాద్రి భువనగిరి /వుదయం పతినిధి:- మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో గుండు వెంకటనర్సు మాట్లాడుతూ. గత పదకొండు నెలలుగా ప్రజలు రేషన్ కార్డులకోసం , పెంచిన పెంక్షన్ కోసం వృద్దులు, రైతు భరోసా కోసం రైతులు, ఇందిరమ్మ ఇండ్లకోసం గూడు లేని పేదలు కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారని, ఇవి ఏవి ఇవ్వకుండా ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకుంటే ప్రజలు ఎలా పాల్గొంటారని ప్రశ్నించ్చారు. ప్రజా పాలన ప్రభుత్వంగా చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం, దీపావళికి ఇండ్లకు ముగ్గులు పోసి, పేదలకు దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ఈ నెల 5, 6, తేదీల నుండి ధరఖాస్తులు స్వీకరించి గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ప్రకటనలతో మభ్యపెడుతూ, కాలయాపన చేస్తూ, పేదలను మనోవేదనకు గురిచేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి పదకొండు నెలలు కావస్తున్న, దీపావళి పండుగపోయి పదిహేను రోజులు గడుస్తున్నా, ఇంతవరకు ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారం ఓ కొలిక్కి రాలేదని విమర్శించారు. మార్చి నెలలో ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వం ఎనమిది నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఒక్క అడుగు కూడ ముందుకు వేయలేదని, అన్నారు. ఇచ్చిన హామీలు వెంటనే అమలు చెయ్యాలని, ఆశగా ఎదురు చూస్తున్న ఇండ్లులేని పేదలకు ఇప్పటికైన ఇందిరమ్మ ఇండ్లను, రేషన్ కార్డులను, మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని, కోరారు. లేని యెడల పేద ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి ప్రభుత్వం పై పోరాడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పసునూరి చంద్రరెడ్డి, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, కురిమేటి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుడు ప్రజలను చల్లగా చూడాలి

మంథని,,నవంబర్20(వుదయం ప్రతినిధి): పెద్దపల్లి ప్రజలను దేవునివల్లి శ్రీ లక్ష్మి నరసింహస్వామి చల్లగా చూడాలని ఎమ్మెల్యే విజయరమణరావు కోరుకున్నారు. బుధవారం పెద్దపల్లి మండలం దేవునిపల్లి గ్రామంలో సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం, జాతర మహోత్సవంలో పాల్గొని కోరిన కోర్కెలు తీర్చే లక్ష్మి నరసింహస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాల సాక్షిగా ఎమ్మెల్యేని ఆశీర్వదించారు.

కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యునిగా మంద రమేష్ గౌడ్

హనుమకొండ, నవంబర్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) : నిరంతరం గీతా కార్మికుల హక్కుల కొరకు ఉద్యమిస్తూ గౌడ కుల అభివృద్ధికి పాటుపడుతున్న కారంగుల మంద రమేష్ గౌడ్ ను తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులుగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు ప్రకటించారు . ఈ సందర్భంగా రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ శక్తివంచన లేకుండా గీతా కార్మికుల హక్కుల కొరకు ఉద్యమిస్తామని, హక్కుల సాధనే లక్ష్యంగా పనిచేస్తూ గౌడ కులాభివృద్ధికి పాటుపడతామని తెలిపారు.

వరి కోత యంత్రాల యజమానులకు రైతులకు అవగాహన.

తాహసిల్దార్ పి కిరణ్ కుమార్.

ఖానాపురం నవంబర్ 20 వుదయం ప్రతినిధి.మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని వరి కోత యంత్రాల యజమానులకు రైతులకు తాహసిల్దార్ పీ కిరణ్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వరి కోత యంత్రాల యజమానులతో రైతులతో మాట్లాడుతూ రైతుల వరి పంట పొలాలను యంత్రాల ద్వారా కోసేటప్పుడు వరి కోత యంత్రాల యజమానులు డ్రైవర్లు వరి పంట పొలమును కోసేటప్పుడు వరి ధాన్యం గింజలు క్రింద పడిపోకుండా వరి ధాన్యంలో చెత్తాచెదారం రాకుండా యజమానులు డ్రైవర్లు పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపుతూ, రైతులు వరి ధాన్యమును యంత్రాల ద్వారా వరి కోసేటప్పుడు పంట పొలం వద్దనే రైతులు ఉండి ఎప్పటికప్పుడు యంత్రాలను పరిశీలిస్తూ వరి ధాన్యం గింజలు కింద పడిపోకుండా ధాన్యంలో చెత్తాచెదారం పొల్లు లేకుండా చూసుకోవాలని రైతులకు తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో భోగ శ్రీనివాస్, ఆర్ ఐ పేరక సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ జంపన్న, కానిస్టేబుల్ సీతారామరాజు, వరి కోత యంత్రాల యజమానులు డ్రైవర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

వరి కోత యంత్రాల యజమానులకు రైతులకు అవగాహన.

తాహసిల్దార్ పి కిరణ్ కుమార్.

ఖానాపురం నవంబర్ 20 వుదయం ప్రతినిధి.మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని వరి కోత యంత్రాల యజమానులకు రైతులకు తాహసిల్దార్ పీ కిరణ్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వరి కోత యంత్రాల యజమానులతో రైతులతో మాట్లాడుతూ రైతుల వరి పంట పొలాలను యంత్రాల ద్వారా కోసేటప్పుడు వరి కోత యంత్రాల యజమానులు డ్రైవర్లు వరి పంట పొలమును కోసేటప్పుడు వరి ధాన్యం గింజలు క్రింద పడిపోకుండా వరి ధాన్యంలో చెత్తాచెదారం రాకుండా యజమానులు డ్రైవర్లు పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపుతూ, రైతులు వరి ధాన్యమును యంత్రాల ద్వారా వరి కోసేటప్పుడు పంట పొలం వద్దనే రైతులు ఉండి ఎప్పటికప్పుడు యంత్రాలను పరిశీలిస్తూ వరి ధాన్యం గింజలు కింద పడిపోకుండా ధాన్యంలో చెత్తాచెదారం పొల్లు లేకుండా చూసుకోవాలని రైతులకు తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో భోగ శ్రీనివాస్, ఆర్ ఐ పేరక సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ జంపన్న, కానిస్టేబుల్ సీతారామరాజు, వరి కోత యంత్రాల యజమానులు డ్రైవర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తా

బోథ్, ,నవంబర్20(వుదయం ప్రతినిధి): 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఆదిలాబాద్ లోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. గ్రంథాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. పుస్తక పఠనాన్ని ప్రతి ఒక్కరు అలవరచుకోవాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు.

కల్లూరు డివిజన్‌లో 63 శాతం సమగ్ర సర్వే పూర్తి

సత్తుపల్లి, నవంబర్20 (వుదయం ప్రతినిధి):కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 6 మండలాలలో సమగ్ర కుటుంబ సర్వే 63 శాతం పూర్తి చేసినట్లు ఆర్డీఓ రాజేందర్ తెలిపారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని కల్లూరు, తల్లాడ, వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, ఏన్కూర్ మండలాలలో 1, 03, 453 కుటుంబాలకు గానూ 64, 483 కుటుంబాల సర్వే జరిగినట్లు ఆర్డీఓ వివరించారు. ఈనెల 24వ తేదీ వరకు దాదాపు సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు, కృషి చేస్తున్నట్లు ఆర్డీఓ అన్నారు.

డివైడర్ను ఢీకొని కారు బోల్తా

నడికూడ, నవంబర్ 20 (వుదయం ప్రతినిధి): ప్రమాదవ శాత్తు ఓ కారు రోడ్డు డివైడర్ను ఢీకొట్టి బోల్తా పడిన ఘటన సోమవారం అర్ధ రాత్రి జరిగింది.. వివరాల్లోకి వెళ్తే నడి కూడ గ్రామ శివారులో పరకాల నుంచి హుజూరాబాద్ వైపు వెళ్తున్న కారు రోడ్డు డివైడర్ను వేగంగా ఢీకొని పల్టీకొట్టి అవ తల ఎగిరిపడింది. ఈ ఘటనలో కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. స్థానికుల సమాచారంతో పరకాల పోలీసులు చేరు కొని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాణానికి గురైన వారు హుజూరాబాద్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. క్షతగాత్రులు 108లో వరంగల్ ఎంజీఎం దవాఖానాకు తరలించినట్లు ఎస్సై శివకృష్ణ తెలిపారు. కాగా, ఈ ఘటన గురించి ఎలాంటి ఫిర్యాదు అందలేదని వారు పేర్కొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేకనే మంత్రి శ్రీధర్ బాబు పై ఆరోపణలు

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 20(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో, రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే ఆయనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాదుగుల పవన్ శర్మ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. పుట్ట మధుకు బినామీగా ఉన్న చల్ల నారాయణరెడ్డి ఎమ్మెల్యే టికెట్ కోసం పార్టీలు మారుతూ అన్ని పార్టీల రాష్ట్ర నాయకుల ముందు మోకరిల్లారని ఎద్దేవా చేశారు. పుట్ట మధు అధికారంలో ఉన్నప్పుడు లాయర్ దంపతుల హత్య జరిగితే ఎందుకు స్పందించలేదని, ఆయన హస్తం లేనిదే ఆ హత్యలు జరిగాయ అని ప్రశ్నించారు. కాటారం డివిజన్లో పేదల దగ్గర నుంచి వేలాది ఎకరాల భూమిని కొల్లగొట్టిన చల్ల నారాయణరెడ్డి మావోయిస్టులకు భయపడి ప్రభుత్వం దగ్గర నుండి గన్మెన్ ను పెట్టుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. శ్రీధర్ బాబు తండ్రి శ్రీపాదరావు వద్ద రాజకీయం నేర్చుకున్న నాయకులంతా శ్రీధర్ బాబు వెనకే తిరిగి ఆయనకు వెన్నుపోటు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నప్పటికీ తన మచ్చలేని నాయకత్వాన్ని నిరూపించుకోవడానికి మంత్రి శ్రీధర్ బాబు డిజిపి కి ఫిర్యాదు చేసి ఆరోపణలపై విచారణ జరపాలని కోరారు అని అన్నారు. ఇప్పటికైనా తమ నాయకుడు శ్రీధర్ బాబు పై లేనిపోని ఆరోపణలు చేసి అభివృద్ధిని అడ్డుకోవాలని చూసేవారిని మంథని నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. రాబోవు రోజుల్లో పుట్ట మధు చల్ల నారాయణరెడ్డిని నియోజకవర్గంలో ఉండే అవకాశం లేకుండా ప్రజలే చేస్తారని అన్నారు.

పిల్లలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

: జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి.

యాదాద్రి భువనగిరి/రాజపేట, నవంబర్ 20 వుదయం ప్రతినిధి: ప్రతినిధి పిల్లలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, సంతోషకరమైన బాల్యాన్ని గడపాలని యాదాద్రి భువనగిరి జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా రాజపేట మండలంలోని బేగంపేట ప్రాథమిక ,ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులతో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించి ప్రసంగించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉంటూ, వారిని చెడు అలవాట్లకు దగ్గర కాకుండా చూడాలని సూచించారు. తెలంగాణా ప్రభుత్వం మాదకద్రవ్యాల వాడకం, రవాణా పైన ప్రత్యేక నిఘా పెట్టి,కట్టడి చేయడానికి శ్రద్ధ చూపిస్తుందని అన్నారు.

అనంతరం మండలం లోని మల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి చందా రమేష్ తో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్,వంశీధర్,ఉపాధ్యాయులు నరేష్ ,ప్రదీప్ ఖన్నా,రమేష్ ,కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకత సీఎంగా రేవంత్ రెడ్డి

: బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్

యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 20 వుదయం ప్రతినిధి : దేశంలోనే అతి తక్కువ సమయంలో ఎక్కువ శాతం ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న సీఎంగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలువనున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఊట్కూర్ అశోక్ గౌడ్ ఘాటు విమర్శ చేశారు. బుధవారం రాజాపేట మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు రాజపేట మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో నిరసన రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టి సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేసిన సందర్భంగా మాట్లాడారు. ఏడాది పాలన పేరుతో ప్రజా పాలన సంబరాల కార్యక్రమంలో భాగంగా వరంగల్ లో జరిగిన సభలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు వివరిస్తూ, ప్రజలకు అందిస్తున్న మరిన్ని సేవా కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించాల్సి ఉండగా, ప్రధాని మోదీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లను విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో సహా ప్రజలకు, మహిళలకు, రైతులకు, విద్యార్థులకు, యువతకు, నిరుద్యోగులకు గ్రామీణ పట్టణ ప్రాంతాల ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒరగబెట్టిందేమీ లేదన్నారు. మాటల గారడీతో పది సంవత్సరాల కాలం ప్రజలను మోసం చేసిన కెసిఆర్ కంటే ఎక్కువగా మాటల గారడీతో రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నాడని ఆరోపించారు. వరంగల్ సభలో బిజెపి నేతలపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో బిజెపి కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇచ్చిన కాలువల ద్వారా సాగు నీటి సరఫరా హామీ ని నెరవేర్చకపోతే రైతు ఉద్యమానికి బిజెపి అండగా ఉంటుందన్నారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదన్నారు. రాజపేట మండలానికి సంవత్సర కాలంగా ఒక రూపాయి అభివృద్ధి పని కూడా జరగలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు దాచేపల్లి రాజు, కుమ్మరి లక్ష్మణ్, దాచేపల్లి శ్రీనివాసులు, భూక్య శ్రీనివాస్ నాయక్, మహమ్మద్ ఖాజా, బూర్గు రాజశేఖరరెడ్డి, మెండు భగవాన్ రెడ్డి, శంకర్, వనం ఆనంద్, బెడిద కృష్ణ, కిష్టయ్య, సంగం మధు, మార్క శివ, దిడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాతూరి వెంకన్న మాదిగకు సన్మానం..

ఎల్కతుర్తి నవంబర్ 20(వుదయం ప్రతి నిది) బుధవారం రోజున భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో ప్రముఖ పేరుగాంచిన డాక్టర్ సుధాకర్ హాస్పటల్ లో ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ తిప్పని సుధాకర్ హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన సాతూరి వెంకన్న మాదిగ ఇటీవలే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆదేశాలతో వికలాంగుల హక్కుల పోరాట సమితి (%ఎన్పీఆర్%) రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సాతూరి వెంకన్న మాదిగను పట్టుశాలువాతో ఘనంగా సన్మానించిడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా వికలాంగులకు పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సాతుర్ వెంకన్న మాదిగ మాట్లాడుతూ సన్మానించిన ప్రముఖ వైద్య నిపుణులు మరియు గురువు సమానులైన డాక్టర్ తిప్పని సుధాకర్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్.

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 20(వుదయం):సారంగాపూర్ మండల కేంద్రంలో పాటు కొనపూరు లక్మిదేవిపల్లి రేచపల్లి గణేష్ పల్లి గ్రామంలో ఫ్యాక్స్ మరియు ఐకెపి సెంటర్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి సెంటర్ వారిగా సెంటర్లలో ట్యాబ్ డాటా ఎంట్రీ చేస్తున్న వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతుల కొనుగోలు ప్రక్రియని ట్యాబ్ డేటా ఎంట్రీ పూర్తి స్థాయిలో నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధు సూదన్, డీఎస్ఓ జితేందర్ రెడ్డి ,ఎమ్మార్వో సివిల్స్ సప్లై ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే పనితీరును పరిశీలించడం ఎంపీడీఓ

ఊర్కొండ ,నవంబర్20(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంఈరోజు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా గుడిగానిపల్లి, మాదారం, రాచాలపల్లి గ్రామాలను సందర్శించి, సర్వే పనితీరును పరిశీలించడం జరిగింది. జిల్లా కలెక్టర్ గారి ఆదేశముల ప్రకారం సర్వేలో వున్న ఉపాధ్యాయులు ఎక్కువ సమయం సర్వే చేసి త్వరగా పూర్తి చేయుటకు అందరు ఎన్యూమరేటర్లకు సూచనలు జారీ చేయడం జరిగింది. అలాగే పై మూడు గ్రామాల్లోని నర్సరీలను కూడా పరిశీలించి లక్ష్యానికి అనుగుణంగా వేగవంతంగా బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేయుటకు ఆదేశములు జారీ చేయడం జరిగింది. ఈ సందర్శనలో శ్రీ లక్ష్మణ్, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, ఎన్యూమరేటర్లు పాల్గొనడం జరిగింది. ఎంపీడీఓ ఊర్కొండ.

మండల పూజలో 07వ రోజు మహా అన్నదానం.

నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 20. నర్సంపేట పట్టణంలోని శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్నదానంలో దాతలుగా పల్లె పాటి వివేక్, ప్రీతి, అద్విత్ కుమార్, శివరాం అమెరికా దేశ నివాసితులు, దుగ్యాల దేవేందర్రావు రూప ప్రతిక్ అంజలి, అవ్యయ్, బేతం అఖిల్ తల్లి రేణుక, ఎండి విశాల్ తల్లి జిన్ని జన్మదిన వేడుక, జూలూరు ప్రభాకర్ రాజ్యలక్ష్మి లు ఆలయంలో అర్చకులు పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోష తో పడమట్లపై జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహాఅన్నదానం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా,మాదారపు చంద్రశేఖరం గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, రాజశేఖర్, బండారుపల్లి చెంచారావు, శ్రీరాం కిరణ్ పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీను, శ్రీరాముల శంకరయ్య,దొడ్డ వేణు శ్రీరాముల కార్తీక్, భరత్ స్వామి కాట రఘు స్వామి ల తో పాటు ఆలయ గురుస్వాములు అర్చకులు గుమస్తా దేశి రాము, శ్రీధర్, మర్రి రాజు 500 మాలదార స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు

ఎన్.హెచ్.ఆర్.సి ఎన్జీవో తెలంగాణ నార్త్ జోన్ అధ్యక్షులుగా కొరిపెల్లి ప్రశాంత్

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 20(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కొరిపెల్లి ప్రశాంత్ జాతీయ మానవహక్కుల మండలి ఎన్జీఓ తెలంగాణ నార్త్ జోన్ అధ్యక్షులుగా నియమిస్తూ మానవ హక్కుల మండలి ఎన్జీవో జాతీయ అధ్యక్షుడు అయిలినేని శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేసినట్లు కొరిపల్లి ప్రశాంత్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు అయిలినేని శ్రీనివాస్ రావు కి కొరిపెల్లి ప్రశాంత్ కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని,నార్త్ జోన్ లోనిఉమ్మడికరీంనగర్,ఆదిలాబాద్,నిజామాబాద్ జిల్లాల్లో మానవహక్కుల పట్ల చైతన్యం,హక్కుల రక్షణ,సమాచార హక్కు చట్టం సద్వినియోగం చేస్తామని,హక్కుల ఉద్యమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ తో ముందడుగు వేస్తామని కోరిపల్లి ప్రశాంత్ ప్రకటనలో పేర్కొన్నారు.

బాలలు తమ హక్కులను తెలుసుకోవాలి

కామారెడ్డి జుక్కల్ నియోజకవర్గం ,నవంబర్20(వుదయం ప్రతినిధి): బాలలు తమ మనసులోని భావాలను ఇతరులతో పంచుకోవాలని,పలువురు వక్తలు , ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మద్నూర్ లోని ప్రధాన పట్టణంలో గల తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయం మరియు జూనియర్ కళాశాలలో లిప్రపంచ బాలల హక్కుల దినోత్సవమునులి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఉపాధ్యాయులు మాట్లాడారు. బాలలు తమ ప్రొఫెషనల్స్ ,విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ప్రిన్సిపాల్ లినందాల గంగా కిషోర్లి అన్నారు. లిసంస్కృతభాషా ప్రచార సమితి, నిజామాబాదు, ఆదిలాబాదు ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు,ప్రముఖ వద్యకవి, వ్యాఖాత,సంస్కృతోపన్యాసకులు. ప్రధానవక్త బి వెంకట్లి మాట్లాడుతూ– బాలలు విచ్చుకునే పువ్వు లాంటివారని ,నిర్మలంగా ప్రవహించే పావన నదివంటి వారని. ఏమి ఆశించకుండా తీయని ఫలాలను అందించే వృక్షాలలాంటి వారని, బాలలు వారి హక్కులను,చక్కగా తెలుసుకోవాలని, వారి పసి హృదయాల్లో దాగివున్న భావాలను పెద్దవారికి తెలియజెప్పాలని,వారిలో దాగిన సృజనాత్మకశక్తిని వెలికి తీయాలని,సమాజంపట్ల మంచి భావాలను కలిగి ఉండాలని వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసముతో కలిగి ఉండాలని అన్నారు.

అలరించిన బాలల పరిరక్షణ ప్రమాణముహక్కుల పరిరక్షణ కోసం పాటుపడతామని, మొబైల్ కు దూరంగా ఉంటామని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటామని,మంచి అలవాట్లను అలవరచుకొంటామని, పెద్దవారిని ప్రేమిస్తామని, బాలల పట్ల స్నేహపూర్వకంగా ఉంటామని, భారతీయతను కాపాడుతావని, ప్రపంచంపట్ల శాంతి స్వభావమును కలిగి ఉంటామని, లిబాలల హక్కుల పరిరక్షణ ప్రతిజ్ఞను సామూహికంగా చేశారు.అసిస్టెంట్ ప్రిన్సిపాల్ బచ్చు సుమన్లి, తెలంగాణ గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి జాదవ్ గణేశ్, ఉపాధ్యాయులు– జి రాము, యల్ వేణుగోపాల్, కే సంతోష్, సమీనా మహమ్మదీ, 533 మంది పాఠశాల,కళాశాల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు...

ఎర్నేని బాబు జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదానం

కోదాడ, నవంబర్,20(వుదయం) కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు జన్మదిన వేడుకలు ఎర్నేని యువసేన ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎర్నేని టవర్స్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు ఎర్నేని అభిమానులు భారీగా తరలివచ్చి బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.తమ అభిమాన నాయకుడు ఎర్నేని ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకొని రాజకీయాల్లో ఉన్నతమైన పదవులు అందుకొని పేదలకు వారు మరింత కాలం సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం పేదలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎర్నేని కుసుమ, బాబు దంపతులు కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాల చైర్మన్ వంగవీటి రామారావు, ముత్తినేని సైదేశ్వర రావు, భాష బోయిన భాస్కరరావు, దేగ శ్రీధర్, అల్తాఫ్ హుస్సేన్ , రావెళ్ల కృష్ణారావు, నెమ్మాది దేవమని, పంది తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి...

సీఎస్ఆర్ నిధులపై ఎమ్మెల్యేతో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సమీక్ష

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 20 (వుదయం ప్రతినిధి)కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు సిఎస్ఆర్ నిధులు అందజేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశ్రమల ప్రతినిధులను కోరారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకటరావు, కోరం కనకయ్యలతో పాటు వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక,విద్య, వైద్య రంగాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయిస్తామన్నారు. ఇక్కడ ఉన్న సంస్థలు జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ ఫండ్స్ ను తమ వంతు బాధ్యతగా రెండు శాతం నిధులను అందజేయాలని ఆయన కోరారు. గతంలో సిఎస్ఆర్ నిధుల కింద జిల్లాలో అన్ని నియోజకవర్గాల పరిధిలో ఉన్నటువంటి ప్రభావిత ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులను విజయవంతంగా చేపట్టడం జరిగిందన్నారు. సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. సీఎస్ఆర్ నిధులను స్థానిక ప్రజాప్రతినిధుల సూచనల మేరకు అవసరమైన పనులకు ఖర్చు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సింగరేణి, కేటీపీఎస్, ఐటిసి,నవభారత్,బీటీపీఎస్ యాజమాన్యాలకు చెందిన ఉన్నతాధికారులు,జీఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య,సీపీఓ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధ సాధన కోసం ధర్మయుద్ధ మహాసభ విజయవంతం చేయండి..

నడి కూడ, నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) నడికుడ మండల ఎంఆర్పిఎస్ నూతన కమిటీ ఎన్నికకు ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సభ అధ్యక్షత వహించగామంద కుమార్ మాదిగ ఎంఎస్పి జాతీయ నాయకులు, వేల్పుల సూరన్న మున్నూరు కాపు ఎమ్మెస్పీ జాతి నాయకులు ,బొడ్డు దయాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొని నడికుడి మండల నూతన ఎమ్మార్పీఎస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. నడికుడ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా సంఘాల సుమన్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా శనిగరపు కుమారస్వామి మాదిగ, ఉపాధ్యక్షులుగా చెరిపెల్లి రాముమాదిగ, దుప్పటి సుమన్ మాదిగ, దండు సిద్ధార్థ మాదిగలు, కార్యదర్శులుగా దుప్పటి కృపాకర్ రామంచ మహేందర్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తారీఖున సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తూ నిండు అసెంబ్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత ఏబిసిడి వర్గీకరణ అమలు చేసే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది అవసరమైతే ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చి వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో చెప్పడం జరిగింది. నాలుగు నెలలు గడిచినా కూడాఎస్సీ వర్గీకరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడక పోవడం మాదిగ జాతిపై చిత్తశుద్ధి లేదని నిదర్శనంగా రేవంత్ రెడ్డి సర్కారు కపట ప్రేమ చూపిస్తుంది. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అతిపెద్ద పోరాటానికి శ్రీకారం చుడుదామని రేవంత్ రెడ్డి సర్కార్ పైన యుద్ధం చేస్తాం ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామనిరానున్న రోజులలో ప్రతి గ్రామ గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ . పునర్నిర్మాణం చేసి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కేంద్రంగా. లక్షలాది మాదిగల ధర్మయుద్ధ మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దల సుకుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దుప్పటి మొగిలి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుప్పటి శ్రీకాంత్ మాదిగ,

రామచంద్ర నరేష్ మాదిగ రామంచ రాజు మాదిగ, దుప్పటి కృష్టపురం దుప్పటి రాజయ్య, దుప్పటి రమేష్, మరియు మాదిగ కుల పెద్దలు, వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు

రెండు పడకల ఇండ్ల పంపిణీ వెంటనే చేపట్టాలి.!

– డివైఎఫ్ఐ

హనుమకొండ, నవంబర్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) : ఇప్పటికి రెండు పడకల గదులు పూర్తయి ఐదు సంవత్సరాలు గడుస్తున్న ప్పటికీ వాటిని పంపిణీ చేయకపోవడం లో ఆంతర్యం ఏమిటని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, కార్యదర్శి డి.తిరుపతి ప్రశ్నించారు. బాలనముద్రంలోని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. గత ప్రభుత్వం పంపిణీ చేయని ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నగరంలో ఉన్న ఇండ్లను ఇప్పటివరకు ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన కాళోజి కళాక్షేత్రం కు కనుచూపు దూరంలో ఉన్న రెండు పడకల ఇండ్ల ప్రారంభం అసలు ప్రస్తావనే లేదని, గతంలో అక్కడ ఉన్న లబ్ధిదారులు నిరాహార దీక్ష చేస్తుంటే త్వరలో ప్రారంభం ఇస్తామని హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి పర్యటనలో ఇచ్చిన హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని అన్నారు. రెండు పడక లైన్లు కాంగ్రెస్ హయాంలోనే పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటికీ ఇన్నిసార్లు ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చిన కనీసం దాని ఊసే ఎత్తడం లేదని అన్నారు. చాలామంది నిరుపేదలు నిలువ నీడ లేక దాని చుట్టుపక్కల గుడిసెలు వేసుకొని పదేళ్ల నుంచి జీవనం కొనసాగిస్తున్నారని, ప్రభుత్వాలు మారిన డబుల్ బెడ్ రూమ్ లో పంపిణీ మాత్రం జరగడం లేదన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి డబుల్ బెడ్ రూమ్ లు నిర్మాణం చేస్తే వాటిని పంపిణీ చేయకపోవడం వల్ల చెట్లకు విష జంతువులకు నిలయంగా మారుతుందని, కనీసం అధికారులు వాటి శుభ్రత మీద కూడా దృష్టి సారించడం లేదని చెత్త, చెట్లు, వ్యర్థాలతో అపరిశుభ్రంగా ఉందని, ప్రభుత్వము నిర్మాణం చేసి గాలికి వదిలేసినట్లుగా ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకొని అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని, ముఖ్యమంత్రి సభలో కనీసం డబుల్ బెడ్ రూమ్ లో పంపిణీ ప్రస్తావన లేకపోవడం పేద ప్రజలను అవమానపరిచినట్లుగా ఉందని, హనుమకొండ లో అంబేద్కర్ నగర్, జితేందర్ సింగ్ నగర్, న్యూ శాయంపేట లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనిల్, రాజు, కుమార్, నవీన్ మహేష్ లు పాల్గొన్నారు.

బాసర అమ్మవారి సేవలో ఇంపాక్ట్ ఫౌండేషన్ అధినేత గంప నాగేశ్వర్ రావు ప్రత్యేక పూజలు

మనుమరాలికి అక్షరాభ్యాసం పూజలు

వ్యాసపురి కన్యకా పరమేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ తరపున సన్మానం

బాసర నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) గంప నాగేశ్వర్ రావు గారు ఇంపాక్ట్ ఫౌండేషన్ మనుమరాలు ఝాన్సిక పాపకు అక్షరాభ్యాసం చేయించేందుకు బాసర జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని దర్శించడం ఒక పవిత్ర కార్యక్రమంగా నిలిచింది. ఈ సందర్భంలో ఇంపాక్ట్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు వాడేకర్ లక్ష్మణ్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాపకు ఝాన్సిక అని పేరు పెట్టి, గంప ఆదిత్య భరత్, దివ్య అమృత అక్షరాభ్యాసం చేశారు. విరికి వాడేకర్ లక్ష్మణ్ గారు తన ఆత్మీయతతో గంప కుటుంబాన్ని సత్కరించి, ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో బాబురావు, గౌతమ్, సాయినాథ్, హేమలత, అనిల్, సచిన్, విట్టల్ వంటి మరెందరో పాల్గొని, ఈ విశేషానికి పాలుపంచుకున్నారు.

తేమ శాతం 17 ఉంటే తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలి

అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 20(వుదయం ప్రతినిధి) తేమ శాతం 17 ఉంటే ఎలాంటి జాప్యానికి తావులేకుండా తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, మార్కెటింగ్, సహకార, వ్యవసాయ, పిఏసీఎస్ సీఈఓలతో కొనుగోలు కేంద్రాలు రిజిస్ట్రేషన్, ట్యాబ్ లో నమోదులు, కొనుగోలు ప్రక్రియ, కొనుగోలు కేంద్రాల్లో రిజిస్టర్లు నిర్వహణ, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు, పరికరాలు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యము పూర్తిగా ఆరబెట్టిన తరువాత తేమ శాతం కచ్చితంగా ఉన్న ధాన్యం కొనుగోలులో ఆలస్యం చేయొద్దని సూచించారు. రైతులు కల్లాల వద్దనే అరబెట్టి తేమ శాతం వచ్చిన తరువాత కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. విక్రయాలకు వచ్చే రైతులు పట్టాదారు పాసుబుక్కు, ఆధార్, బ్యాంక్ పాసుబుక్కు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్లు, మాయిచ్చర్ మీటర్లు, టార్పాలిన్లు, గన్నీలు, డిజిటల్ గ్రీన్ క్యామ్ బర్లు, కాంటాలు, హన్స్ రిమోవర్స్, ట్యాబ్ ఉండాలని తెలిపారు. అలాగే ప్రతి కొనుగోలు కేంద్రంలో 7 రకాల రిజిస్టర్లు పక్కాగా నిర్వహించాల్సి ఉందని అన్నారు. రైతులకు నీడ, మంచినీరు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సన్న, దొడ్డు రకం కేంద్రాలు వేరువేరుగా ఉండాలని, కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యానికి ఎస్ అనే అక్షరం తో ఎరుపు రంగు గుర్తు పెట్టాలని, దొడ్డు రకానికి ఆకుపచ్చ గుర్తు పెట్టాలని సూచించారు. నాణ్యత ఉన్న ధాన్యం కొనుగోలులో ఏదేని జాప్యం జరిగి రైతులు ఇబ్బంది పడితే కేంద్రం ఇంచార్జిలను భాద్యులను చేసి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల సంస్థ డిఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సహకార అధికారి వాల్య నాయక్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, పిఏసీఎస్ సీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి సభ్యులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ముస్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 20(వుదయం):వరంగల్ సభ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయోత్సవ సభ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈపతకం ప్రవేశపెట్టారని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. ఇందిరా గాంధీ ఆశయాల మేరకు మహిళలను స్వయం సాధికారత కలిగిన శక్తులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తున్నదని తెలిపారు.

బాసర అమ్మవారిని దర్శించుకున్న నిర్మల్ జిల్లా నూతన విద్యాధికారి

బాసర నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) నేడు నూతన జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ పి.రామారావు గారు బాసర అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందినారు. వేద పండితులు ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట పీఆర్టియూ రాష్ట్ర అధ్యక్షులు కొక్కుల గంగాధర్, నాగభూషణ విద్యాలయం ప్రిన్సిపాల్ జే బాబురావు, ఏంఈఓ మైసాజీ, భోజన్న, సీఆర్ పి మహేష్, సంతోష్ లు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్ర ఆవిష్కరణ..

ఎల్కతుర్తి నవంబర్ 20(వుదయం ప్రతి నిది) నేడు ఎల్కతుర్తి అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ నవంబర్ 26న భారత రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకొని భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల నవంబర్ 26 మంగళవారం రోజున భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కార్లతో యాత్ర ఉంటుందని ఇట్టి యాత్ర ఎల్కతుర్తి మండలం నుంచి మొదలుకొని భీమదేవరపల్లి , అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్ మీదుగా హుస్నాబాద్ చేరుకొని అంబేద్కర్ చౌరస్తాలో ముగింపు సభ ఉంటుందని మాట్లాడుతూ భారత రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజల కోసం అనుగుణంగా ఉన్నప్పటికి ఈ మధ్య కొందరు మనువాదులు, బూర్జవ నాయకులు రాజ్యాంగంను మారుస్తామని బహిరంగం ప్రకటనలు చేస్తున్నారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉండి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని మరియు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ విగ్రహాల చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంబేద్కర్ పేరు మీదుగా విజ్ఞాన కేంద్రాలు చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘ పక్షాన డిమాండ్ చేస్తున్నాం .భారత రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుట్టినరోజును ప్రపంచ జ్ఞాన దినోత్సవం ప్రకటించారు అంతటి మహామేధావుని ప్రపంచ దేశాలు కొనియాడుతున్నారు ఆ మహానీయుడి ఆశయాల కోసం అనునిత్యం కొనసాగిస్తూ గ్రామాల్లో, మండలాల్లో, జిల్లాల్లో తెలంగాణ అంబేద్కర్ సంఘం తరఫున కమిటీలు వేస్తూ ప్రజలను చైతన్య పరిచేవిధంగా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమములో మేకల చేరాలు రాష్ట్ర ఉపాధ్యక్షులు, కండె సుధాకర్ రాష్ట్ర కార్యదర్శి, సాతురి రాజమౌళి హనుమకొండ జిల్లా కో కన్వీనర్,మ్యాక రమేష్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, గొర్రె థామస్ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, కొమ్ముల రవీందర్ కొప్పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు,కట్కూరి జగ్జీవన్, మేకల ఐలయ్య, మైస అనిల్ తదితరులు పాల్గొన్నారు

ఆర్ట్స్ కళాశాల పిఆర్ఓ గా హరికుమార్!

హనుమకొండ, నవంబర్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పౌర సంబంధాల అధికారిగా(పి ఆర్ ఓ) గా డాక్టర్. వేదాంతం హరికుమార్ నియమిస్తూ బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియామక పత్రాన్ని హరి కుమార్ కు అందజేశారు . ఇప్పటివరకు 23 సంవత్సరాలుగా ఆర్ట్స్ కళాశాల పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా(పిఆర్ఓ) గా డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి పని చేశారని, ఇటీవల పదవీ విరమణ చేసిన సందర్భంగా కొత్తగా హరికుమార్ ను పి ఆర్ ఓ గా నియమించినట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ అంజన్ రావు, డాక్టర్ కరుణాకర్, డాక్టర్ రమేష్, డాక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

57 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవ పోటీలలో బహుమతులు సాధించిన నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (వుదయం):స్థానిక జిల్లా నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవములలో బాగంగా జగిత్యాల జిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో కళాశాలల విద్యార్థినులకు వివిధ విభాగాలలో పోటీలు లలో (వ్యాసరచన ,రంగవల్లి ,మెహందీ)ప్రథమ ద్వితీయ బహుమతులు సాధించారు .ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో బహుమతులు సాధించిన విద్యార్థినులను కళాశాల కరెస్పాండెంట్ శ్రీపాద నరేష్,ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమారు,అధ్యాపకులు విద్యార్థినులను అభినదించారు

అర్థం కాని విషయాలు

మన సినిమా పాటలు -
అందమైన పర్వతాలు
నదీనదాలు జలపాతాలు
ఉద్యానవనాలు, పచ్చిక బయళ్ళు
మంచి సాహిత్యం
మృదువైన సంగీతం
స్ఫురద్రూపి కథానాయకుడు
సౌందర్యరాశి కథానాయిక
కనువిందు వస్త్రాలు, అలంకరణలు
యవ్వన తరంగాలు,
చిందేసే పరువాలు
ఒంటి నిండా నవ్వులు కేరింతలు
అంతా బాగుంది
అని పరవశం పండుతుంటే
మొదలవుతాయి
పానకంలో పుడకలు
బడి పిల్లల ఉదయం కసరత్తులా
చేతులు పైకెత్తడాలు
కాళ్ళు వంచడాలు
నడుం తిప్పడాలు
అకస్మాత్తుగా కిందికి పడిపోయిన
అనుభవం అనుభూతి
వెకిలి నాట్యాలు ఎందుకిలా?
ఏవయ్యింది వీరికి?
తేరుకునే లోపల
వారు సరిపోరన్నట్టు
వారి వెనకా ముందు
పక్కనా ఎక్కడి నుంచో
ఊడి పడ్డట్టు
గుర్తుపట్టని జనాల
ఉరుకులు పరుగులు
అవి నాట్యాలా?
వ్యాయామాలా?
కుప్పిగంతులా?
జంతు రంగస్థల విన్యాసాలా?
అది ఒక అర్థం కాని విషయం!
అంతులేని విస్మయం!

సీతా రామ రాజు సనపల

సింగరేణి లెవల్ హాకి పోటీల్లో మందమార్రి గెలుపు

బెల్లంపల్లి, నవంబరు20 (వుదయం ప్రతినిధి) మణుగురులో మంగళవారం నిర్వహించిన సింగరేణి కంపెనీ లెవల్ హాకీ పోటీ టోర్నమెంట్ లో శ్రీ రాంపూర్ ఏరియపై 1.0 గోల్స్ తో బెల్లంపల్లి మరియు మందమార్రి ఏరియా జట్టు గెలుపొందినట్లు సింగరేణి క్రీడాకారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు వారిని అభినందించారు.

పుస్తె మెట్టలను అందజేసినా జడ్పీ టీసీ పబ్బ హేష్ గుప్తా

నర్సాపూర్,నవంబర్20(వుదయం ప్రతినిధి): ఊమెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట మండలం పిలుట్ల గ్రామానికి చెందిన ఇరాన్ రాజు నూతన దంపతులకు పుస్తె మెట్టెలను జడ్పీ టీసీ పబ్బ మహేష్ గుప్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ ఉప అధ్యక్షుడు పిల్లి శివకుమార్, బబ్బురి వెంకటేష్, ముంద్రాతి బుచ్చి బాలేష్, బొంమిడాల మురళి, దొడ్లే అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేకంగా ప్రతిజ్ఞ,

యాదాద్రి భువనగిరి/ రాజాపేట, నవంబర్ 20 వుదయం ప్రతినిధి : అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా బుధవారం రాజపేట మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రార్ధన సమయంలో విద్యార్థులు ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు. మండల విద్యాధికారి చందా రమేష్ ఆధ్వర్యంలో సుమారు మూడు నిమిషాలు ఈ ప్రతిజ్ఞ విద్యార్థులచే సామూహికంగా చేపట్టారు. ప్రత్యేక సామూహిక ప్రతిజ్ఞ అనంతరం పాము కుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజు తదితరులున్నారు.

విష్ణు ఫార్మసీ కళాశాలలో ఇంట్రడక్షన్ ప్రోగ్రాం 2024

నర్సాపూర్ నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) మెదక్ జిల్లా నార్సాపుర్ లోని విష్ణు షార్మాసి కళాశాలలో బుధవారం ఇండక్షన్ ప్రోగ్రామును నిర్వహించారు. ఈ కార్య క్రమానికి అతిథులుగా ఆదిత్య " (సెకెటరీ, S.V.ES , రవీంద్ర బాబు" (డైరెక్టర్ అక్రిఔషన్, %ూఎజూ%) గార్లు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా ఆదిత్య విస్సామ్ మాట్లాడుతూ యువత యొక్క ప్రాముఖత గురించి వివరిస్తూ దేశం అభిమద్దిలో యువకులదా కిలక పాత్ర ఉంటుందని, ఎన్ని ఆటుకాలు ఎదురైన గాని వాటిని అధిగమించి లక్ష్యాన్ని సాధించాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. అదే విధంగా 3. రవీంద్రబాబు మాట్లాడల ఫారాపి విద్యార్థులు, ఇంజనీరింగ్ విద్యార్థులతో కలిసి పలు రకాల పరిశోధనలు చేయాలని వారితో కలిసి నూతన ఆవిష్కరణాలు చేయలని అందుకోసం కళాశాలతో సవహారం. మరియు అధ్యాపకుల సహకారం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాలో లక్ష్మి ప్రసాద్ రమేష్ (ప్రిన్సిపాల్, VIPER విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ యుగం వచ్చిన... పుస్తకం విలువ పుస్తకానిదే - ఎమ్మెల్యే పాయల్ శంకర్

గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ఆదిలాబాద్ నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) : కంప్యూటర్ యుగం వచ్చిన... పుస్తకం విలువ పుస్తకానిదేనని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ గ్రంథాలయంలో ఎందరో మంది పుస్తకాలు చదివి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ఇతర రంగాలలో ఉద్యోగాలు సాధించిన వారు ఉన్నారని గుర్తు చేశారు. గతంలో ఏదైనా సమాచారం కావాలన్నా, ఏదైనా విషయాలు తెలుసుకోవాలనుకున్న లైబ్రరీ పైనే ఆధారపడవలసి వస్తుందన్నారు. సంవత్సరాల కాలం పాటు భద్రంగా పుస్తకాలను, న్యూస్ పేపర్లను, సంవత్సర పత్రికలను భద్రంగా ఉంచారన్నారు. పుస్తకాల నుంచి జ్ఞానాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రారంభమైన గ్రంథాల వ్యవస్థ ఎందరో జీవితాలను ఉన్నతవంతులుగా తీర్చిదిద్దాయని గుర్తు చేశారు. గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. మండల స్థాయిలోనే కాకుండా గ్రామస్థాయిలో సైతం గ్రంథాల వ్యవస్థ పోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో సమాచారం కోసం కొన్ని నెలల తరబడి పుస్తకాలు లింకన సమాచారం దొరకకపోతున్న అన్నారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా క్షణాల్లోనే సమాచారం దొరుకుతుందన్నారు. అదే రీతిలో లైబ్రరీ సైతం మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ పుస్తకాల్లో ఉన్నటువంటి ఆలోచనలు మన మనసులోకి రావాలంటే అదే అదే రీతిలో మనం నడవడిక తోని సాధ్యమవుతుందన్నారు. లైబ్రరీకి కావాల్సిన ప్రతిపాదనను సిద్ధం చేయాలని సూచించారు. ఎమ్మెల్యే, ఎంపీ నిధుల నుంచి కేటాయించి అభివృద్ధి చేద్దామన్నారు. కార్యక్రమంలో లైబ్రరీ శ్రీనివాస్అ, శోక్ రెడ్డి, అంకత్ రమేశ్, ముకుంద్ తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహ గర్జనను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పిలుపు

బెల్లంపల్లి, నవంబర్20 (వుదయం ప్రతినిధి) మంచిర్యాల జిల్లాలో సిసిసి గెస్ట్ హౌస్ లో డిసెంబర్ 1వ తారీఖున హైదరాబాద్ ఫేరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జన చలో హైదరాబాద్ వాల్ పోస్టర్స్ ను మంచిర్యాల జిల్లా లోని మాల మహానాడు ముఖ్య నాయకులతో కలిసి చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి విడుదల చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో జనాభా లెక్కల ప్రకారం అత్యధికంగా 30 లక్షల జనాభా మాలలు ఉన్నారని రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్న మాలలను రాజకీయ పార్టీలు గుర్తించడం లేదని మాలల ఆత్మగౌరవం కోసం హక్కుల కోసం లక్షలాది మందితో ఈ సభ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలో సభలు ఏర్పాటు చేసిన సందర్భంగా మాలలు భారీగా స్పందించి స్వచ్ఛందంగా తరలివచ్చి వాళ్ళ సత్తాను చాటారని అదేవిధంగా డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జన చలో హైదరాబాద్ లో స్వచ్ఛందంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా లక్షలదిగా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు తోగరు సుధాకర్, సుధమల్ల హరికృష్ణ, పొట్ట మధుకర్, జూపాక సుధీర్, ముంతమాల పుల్లయ్య, కూన రవి, ఎర్రం తిరుపతి, కాటం రాజేశం, చిప్పరి రాజ మల్లయ్య, గజల్ లక్ష్మణ్, కుంభాల రాజేష్, కాసర్ల యాదగిరి, మనోజ్ భూపెల్లి మల్లన్న తదితరులు పాల్గొన్నారు

భూసార పరీక్ష ఆధారంగా ఎరువు వాడాలి.

తిరువతి జిల్లా, చంద్రగిరి, యర్రవారిపాలెం, నవంబర్ 20 (వుదయం ప్రతినిధి): యల్లమంద, ఉస్తికాయలపెంట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని%ఓ% నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా వ్యవసాయ అధికారి ఖాదర్ భాష మాట్లాడుతూ రైతుల పొలంలో మట్టి నమూన సేకరించి, భూసార పరీక్షలు చేయించుకొని, భూసార పరీక్ష పత్రం లో సిఫారసు చేసిన మోతాదు లో ఎరువులు వాడుకొంటె, రైతుకు ఎరువులపై పెట్టె ఖర్చు తగ్గడంతో పాటు భూమి ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ రబీ 2024-25 గాను పంటల ఇన్సూరెన్స్ (ప్రధాన మంత్రి ఫసల్ భీమ యోజన) పథకం గురించి వివరించారు. వరి కి ఇన్సూరెన్స్ కోసం ప్రిమియం 630 రూపాయలు చెల్లించాలని, చివరి తేది డిసెంబర్ 31, వేరుశనగ కి ప్రిమియం 450 రూపాయలు చెల్లించాలని, చివరి తేది డిసెంబర్ 15 తెలిపారు. సీ ఎస్సి సెంటర్ లో క్రాప్ ఇన్సూరెన్స్ రైతులు నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేసారు. సాగు విస్తీర్ణం తగ్గినందుకు గల కారణాలు రైతులని అడిగి తెలుసుకునీ వాటికి ఏమి చేస్తే రైతులని మేలు జరుగుతుంది అని వివరించారు, ఓయన్డిసి గురించి వివరించారు వేరుశెనగ, ఉలవల పొలాలను పరిశీలించి గ్రామసభలు నిర్వహించి వంటలలో పాటించవలసిన మెలకువలు వివరించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని వారి శాఖలలో అమ లవుతున్న పథకాలు వివరించారు. వ్యవసాయ అధికారి జి. ఖాదర్ బాషా మాట్లాడుతూ మట్టి నమూన సేకరణ, వివిధ పంటలో విత్తన శుద్ధి, ఎరువుల యాజమాణ్యం, పురుగులు, తెగులు నివారణ చర్యలు గురించి వివరించారు. వెటర్నరీ డాక్టర్ కృష్ణకాంత్ మాట్లాడుతూ డి వర్మింగ్, సిల్లాగ్ ఫీడ్, మేత జొన్న, మొక్కజొన్న విత్తనాలు, వివిధ రోగాల టీకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు , రైతు సేవాకేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మొదలగురు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి : జిల్లా అధికారి గోవింద్

మెదక్, (2024 నవంబర్ 20 వుదయం ప్రతినిధి : నిజాంపేట నవంబర్ 20: వరిలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా వ్యవసాయ అధికారి ఏం గోవింద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని నందిగామ గ్రామంలో బుధవారం రోజున ధాన్యం కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వరి కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి విస్తరణ అధికారి రాజు రైతులు ఉన్నారు.

ఘనంగా "ఓరియంటేషన్, ఇండక్షన్ ప్రోగ్రాం"

హనుమకొండ, నవంబర్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ నగరంలోని ప్రముఖ వాగ్దేవి విద్యాసంస్థల వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ రాంనగర్, హనుమకొండ వారు బుదవారం రోజున 2024-2025 విద్యా సంవత్సరమునకు గాను నూతనంగా విచ్చేసినటువంటి బీ.ఫార్మసీ, ఫార్మా.డి విద్యార్థుల "ఓరియంటేషన్, ఇండక్షన్ ప్రోగ్రాం" ప్రిన్సిపల్ డాక్టర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన తల్లితండ్రుల, విద్యార్థుల ఉత్సాహంతో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డాక్టర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ మొదటగా వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ని ఎంచుకోవడం పట్ల తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. తదుపరి వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ యొక్క లక్ష్యములు, లక్షణాలు, విద్యార్థులు అనుసరించవలసిన పద్ధతులను, నడవడిక, అధ్యాపకులు మరియు గత విద్యార్థులు సాధించిన ఘనతలను వివరంగా వివరించినారు. విద్యార్థులు తమ తమ కోర్సులను పూర్తి చేసిన తర్వాత కాలేజీలో నిర్వహించబడే క్యాంపస్ ప్లేస్మెంట్స్ తో పాటు వివిధ నియామకాలను అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించినారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె శ్రీనివాసరెడ్డి, హెచ్.ఓ.డీ.లు డాక్టర్ వై. శ్రవణ్ కుమార్, డాక్టర్ ఈ. వెంకటేశ్వర్లు, డాక్టర్ డి. కుమారస్వామి, డాక్టర్ సి. హెచ్. మహేష్ మరియు డాక్టర్ బి. ఎస్. శరవణభవ, సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ ఎస్. పావని, టి. రజని, ఎం. శృతి, కే. రాగిణి, డాక్టర్ ఎం. మాధవి, డాక్టర్ లక్ష్మీ కళ్యాణి, వి. శ్రీలేఖ, వి. రశ్మిత, బి. భవాని, ఎల్. మనీషా, డాక్టర్ పి .గిరిజ, ఎం. సుమలత, సఫియా నసీర్, స్నేహప్రియ, ఏ. ఓ. రజిత, డి.టి.ఓ ధనలక్ష్మి , తల్లితండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంత వైభవంగా నిర్వహించడం పట్ల కళాశాల సెక్రటరీ కం కరస్పాండెంట్ డాక్టర్ సి.హెచ్. దేవేందర్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సి.హెచ్. వాహినీ దేవి లు ప్రిన్సిపల్, అధ్యాపకులను అభినందించినారు.

రేషన్ బియ్యం పంపిణీ చేస్తారా.. లేదా?

- పేద లబ్ధిదారులు ఆవేదన

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్లు/ (వుదయం ప్రతినిధి)ప్రజా పంపిణీ దుకాణాల్లో బియ్యం లేవని డీలర్లు చెబుతున్నారని పేద లబ్ధిదారులు వాపోతున్నారు. బియ్యం ఇవ్వకుండా తిప్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదే విషయమై డీలర్లను వివరణ కోరగా.. గోదాం నుంచి కొన్ని రేషన్ షాపులకు బియ్యం సరఫరా జరగలేదని తెలిపారు.పంపిణీ గడువు ఈనెల 20వ ముగుస్తుండడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బియ్యం సరఫరా జరగని దుకాణాలకు వెంటనే రేషన్ బియ్యం పంపించాలని సంబంధికులను కోరినట్లు తెలిపారు.పేద లబ్ధిదారుల అవసరాల దృష్ట్యా జిల్లా అధికారులు సివిల్ సప్లై కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పంపిణీ గడువు పొడిగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆయిల్ ఫామ్ సాగు చేపట్టడం వల్ల రైతులకు నికర ఆదాయం

దుబ్బాక, నవంబర్20(వుదయం ప్రతినిధి): : దుబ్బాక మండలం చిట్టాపూర్ క్లస్టర్ లోని హబ్సిపూర్ గ్రామంలో ఆయిల్ పామ్ తోట ఆవరణలో ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానశాఖ అధికారి డి. రమేష్, వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేపట్టడం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు.

గిరిజన నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

సంగారెడ్డి, ,నవంబర్20(వుదయం ప్రతినిధి): చలో లగచర్ల కార్యక్రమానికి బయలుదేరిన గిరిజన నాయకులను సంగారెడ్డి పట్టణ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్ తో పాటు సంఘం నాయకులను సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ కి తరలించారు. జైపాల్ నాయక్ మాట్లాడుతూ శాంతియుతంగా లగచర్లకు బయలుదేరిన తమను పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమని చెప్పారు.
అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని తెలిపారు.

నిరుపేద యువతి పెళ్లికి ఆర్థిక సహాయం

మిర్యాలగూడ, ,నవంబర్20(వుదయం ప్రతినిధి): వేములపల్లి మండలం ఆమనగల్లులో తండ్రి లేని నిరుపేద కుటుంబానికి చెందిన ఉత్తెర్ల రేణుకకి ఈనెల 23న పెళ్లి తన చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయింది. అప్పటినుంచి తల్లి కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. తన కూతురు పెళ్లి ఖర్చులు కూడా పెట్టలేని పరిస్థితుల్లో ఉందని పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు తెలుసుకున్నారు. బుధవారం పెళ్లి ఖర్చులకు ఆర్థిక సాయంతో పాటు క్వింటా బియ్యం ఇవ్వడం జరిగింది.

అన్నారంలో చర్చిని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

తుంగతుర్తి, ,నవంబర్20(వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో నూతనంగా నిర్మించిన సిఎస్ఐ చర్చిని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, గుండ గాని రాములు గౌడ్, దొంగరి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

పెద్ద మనసు చాటుకున్న లహరిక

నిజామాబాద్ అర్బన్, ,నవంబర్20(వుదయం ప్రతినిధి): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలూరులో 9వ తరగతి చదువుతున్న విద్యర్థిని లహరిక తన జన్మదిన సందర్భంగా ప్రాథమిక పాఠశాల ఆలూరు పేద విద్యార్థులకు పెద్ద మనస్సుతో అందరికి కానుకగా పెన్సిల్స్ అందజేయడం జరిగింది. చిన్న వయసులోనే ఇంత పెద్ద ఆలోచన రావడం అభినందనీయంగా ఉందన్నారు.
పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి అన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి సహకారం

షాద్‌నగర్, ,నవంబర్20(వుదయం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం కోసం శివశక్తి కంపెనీ అధినేత కృష్ణ కుమార్ బ్రదర్స్ 10 లక్షల రూపాయల నగదును అయ్యప్ప సమాజ భక్తులకు అందజేశారు. బుధవారం స్థానిక ఆలయంలో కృష్ణ కుమార్ బ్రదర్స్ పది లక్షల రూపాయల నగదును ఆలయ నిర్మాణం కోసం అందజేయడం విశేషం. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఇవ్వడం జరిగిందన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 20(వుదయం ప్రతినిధి):బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్యాల పరిధిలోని అమన్ గల్ ఆరోగ్య ఆయుష్మాన్ మందిర్ (సబ్ సెంటర్) ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్యులు మరియు స్టాఫ్ సమయపాలన పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగే లాగా చర్యలు తీసుకోవాలని, గర్భిణీ స్త్రీలను ట్యాగ్ ఫెసిలిటీస్ కి పంపించాలని, 102 వాహనాన్ని వినియోగించుకోవాలని, వ్యాధి నిరోధక టీకాలు పుట్టిన దగ్గర నుండి ఐదు సంవత్సరాలలోపు అందరికీ 100% అయ్యేలాగా చూడాలని, గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో చేయాలని, రెండు వారాల మించి దగ్గు ఉన్నచో తెమడ పరీక్ష చేయించాలని క్షయ వ్యాధిని త్వరగా గుర్తించి ఆరు నెలల వరకు మందులు వాడినచో నయమవుతుందని అన్నారు. రికార్డులను పరిశీలించడం మరియు అన్ని ఆన్లైన్ లో అయ్యేటట్టుగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

అమరన్' సినిమా వీక్షించిన విద్యార్థులు

ఖానాపూర్,నవంబర్ 20(వుదయం విలేఖరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండల కేంద్రంలో గల రాఘవేంద్ర సినిమా థియేటర్లో రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల, రాఘవేంద్ర లిటిల్ హాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు''అమరన్'' చిత్రాన్ని వీక్షించారు. బుధవారం రోజున రాఘవేంద్ర విద్యాసంస్థల ఆధ్వర్యంలో దేశభక్తి కలిగి ఉన్న ఆ చిత్రాన్ని విద్యార్థులకు చూపించారు. చిత్రాన్ని వీక్షించిన విద్యార్థులు ప్రతి సైనికుడు ఎలా ఉండాలి,ఎలా నడుచుకోవాలి అనే విషయాన్ని అందరికీ చెప్పారు. సైనికులు మన దేశాన్ని ఎలా కాపాడుతున్నారు,వారు పడే బాధలను కళ్లకు కట్టినట్టు ఈ చిత్రంలో చూపించారన్నారు. ఇంత మంచి చిత్రాన్ని చూపించిన రాఘవేంద్ర విద్యాసంస్థల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అయ్యప్ప స్వాముల బిక్షా కార్యక్రమం

పెద్దపల్లి జిల్లా: నవంబర్, 20 (వుదయం) ప్రతినిధిబీ ప్రతినిధిశ్రీరాంపూర్ మండలంలో అయ్యప్ప స్వాముల బిక్షా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజి ఎంపీపీ గోపగోని సారయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయ్యప్ప భక్తులు పాదయాత్రలో భాగంగా బిక్షను స్వీకరించి, భక్తుల భవితవ్యం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, అయ్యప్ప స్వాముల బృందం, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వాములకు అన్నదానం నిర్వహించడంతో పాటు, భక్తులు తమ సేవలను అందించి విశేష భక్తి ప్రదర్శించారు. అయ్యప్ప స్వాముల ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తజనాల్లో ఉత్సాహాన్ని నింపింది.

బీసీల సమరభేరి సభను విజయవంతం చేయండి

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్ ముదిరాజ్
బీసీల సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ
కుల సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 20(వుదయం):జిల్లా కేంద్రంలోని కౌండిన్య హాల్లో బుధవారం రోజున జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకట్ ముదిరాజ్ ఈనెల 25న హైదరాబాదులోని రవీంద్ర భారతిలోజరిగేబీసీలసమరభేరి పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు,అన్ని కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని బీసీల సమస్యల గురించి ఏర్పాటు చేసిన సమరభేరి కార్యక్రమంలో పాల్గొని సభను విజయవంతం చేయగలని, కోరారుదేశంలో70 శాతం కలిగిన బీసీలకు కేవలం 2000 కోట్ల బడ్జెట్ కేటాయించడం బీసీలను అలగదొక్కే కార్యక్రమంలో ఒక భాగం అన్నారు,70 కోట్ల జనాభాకు కేంద్రంలోఒక వెనుకబడిన తరగతుల మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాల న్నారు,చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు హైదరాబాదులో జరిగే ఈ సమరభేరి కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లాలోని అన్ని కుల సంఘాల ప్రజలు హాజరుకావాలని రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోబీసీ సంక్షేమ సంఘంరాష్ట్ర ప్రధాన కార్యదర్శులు,టి.నందగోపాల్ చిగుర్ల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శిఅవారిలత,కార్యదర్శిముసిపట్లలక్ష్మీనారాయణ,యువజన సంఘం జిల్లా అధ్యక్షులుకొక్కుగంగాధర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరువురం రాంచందర్, విద్యార్థిసంఘంజిల్లాఅధ్యక్షులు,దండుగులవంశీ, జిల్లామహిళా సంక్షేమ సంఘం సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా, సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షురాలు బండెల్లిమల్లేశ్వరి,పట్టణాధ్యక్షులుగడ్డిరాజేష్,నిలుకూజలిగంయాత్ కో-ఆర్డినేటర్ హృషి కేష్,బిసినాయకులు తదితరులు పాల్గొన్నారు.

కవ్వాల్ అడవులను సందర్శించిన నెదర్లాండ్ దేశస్థులు

జన్నారం,నవంబర్ 20(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని కవ్వాల్ అడవిలో నెదర్లాండ్ దేశస్తులు పర్యటించారు. మంగళవారం రాత్రి మండల కేంద్రానికి చేరుకున్న వారు హరిత రిసార్ట్ లో బస చేసినట్లు హరిత రిసార్ట్ మేనేజర్ వీరేందర్ తెలిపారు. బుధవారం రోజున మల్యాల, అల్లినగర్,గిరిజన గ్రామాలను వారు సందర్శించారు. అడవి జంతువులు వృక్ష సంపదపై అటవీ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గురువారం ఆసిఫాబాద్ జిల్లా నార్నూర్ గిరిజన గ్రామాల్లో పర్యటించనున్నట్లు పేర్కొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబరచాలి
అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా,నవంబర్ 20(వుదయం ప్రతినిధి):క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబరచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. బుధవారం కేసముద్రం రోడ్డు లోని ఎన్. టి.ఆర్ స్టేడియంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ బిసి ప్రీ మెట్రిక్ మరియు పోస్ట్మెట్రిక్ సంక్షేమ గృహాల క్రీడలకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ముఖ్య అతిదిగా హాజరై క్రీడలను ప్రారభించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి ఎం.నరసింహస్వామి మాట్లాడుతూ వాలీబాల్, కోకో కబడ్డీ, రన్నింగ్ వంటి క్రీడలు నిర్వహించారని మొత్తం 350 మంది బాల బాలికలు వివిధ క్రీడల్లో పాల్గొన్నారని ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయబడుతారని తెలిపారు. అనంతరం పోటీలలో విజేతలుగా నిలిచిన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి జ్యోతి, గ్రౌండ్ వాటర్ అధికారి వేముల సురేష్, పి.డి లు, పి.ఈ.టీ లు సంక్షేమ వసతి గృహాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

50 ఏళ్లు నిండిన ప్రతి రజకునికి ప్రభుత్వం పెన్షన్ ఇవ్వాలి

– ప్రపంచానికీ మొట్ట మొదటి శాస్త్రవేత్త రజకుడు

యాదాద్రి భువనగిరి / నవంబర్ వుదయం ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ వడ్డెబోయిన శ్రీధర్ బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ప్రపంచానికీ మొట్ట మొదటి శాస్త్రవేత్త రజకుడు అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంకా వెట్టిచాకిరి చేస్తున్నా జాతి రజకులు మాత్రమే అని మురికి చెపుట కంపుకొట్టే, దుస్తులను (బట్టలను) ఊరు బయట చెరువు దగ్గరికి తీసుకెళ్లి ఉడికించిన నీళ్లతో మంచి మల్లెపూల సువాసనలు వచ్చేలాగా పరిశుభ్రం చేసి ఆ దుస్తులను ఇస్త్రీ చేసి ప్రజా ఆరోగ్యాన్ని కోరుకునే రజక బిడ్డ ఈ ప్రపంచానికి ఒక శాస్త్రవేత్తగా మారి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు అని తెలిపారు. కాని రజకుల బ్రతుకులు జీవితాలు మాత్రం నోటికాడి బుక్క కోసం ఎదురుచూసే రోజులుగా రెక్క ఆడితే కాని డొక్కా ఆడని విధంగా ఆవేదన భరితంగా మారిపోయాయి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రజక వృత్తి చేసుకునే రజకులకు మరియు రజక మహిళల కు రక్షణ ఏది కులవృత్తికి సరిపడా విలువేది చాకలి, రజక, యువత కులవృత్తి కాకుండా విద్య అభ్యసించి ఉద్యోగం పొందాలంటే దేశంలో కొన్ని చోట్ల రజకులు ఎస్సీ లుగా మరికొన్ని చోట్ల బీసీలుగా వున్నారు. కుల వృత్తి చేసుకొనే 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకునికి పెన్షన్ ఇవ్వాలనీ అలాగే రాబోయే స్థానిక ఎన్నికల్లో రాజకీయంగా రజకులకు అవకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కులగణనలో కురువలను మదాసి/ మదారి కురువలుగా గుర్తించాలి

అలంపూర్ నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) అలంపూర్ నియోజక వర్గంలోని అయిజ పట్టణంలో కురువ కులస్తులు కులగణనలో వారిని మదాసి/ మదారి కురువలుగా గుర్తించాలని తెలుపుతూ ఎమ్మార్వో జ్యోతి, ఎంపిడివో వెంకటయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కురువ కులస్తులు మాట్లాడుతూ కులగణనలో అన్ని కులాల వారు ఏమి చెబితే అది నమోదు చేసుకొని కేవలం కురువ కులం వారిని మాత్రమే తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కులగణన జీవో నెంబర్ 18 ప్రకారం ప్రజలు ఎవరు ఏది చెబితే అదే వ్రాయాలని చెబుతున్నా, అన్ని కులాల వారు ఏది చెప్పిన ఎన్యుమరేటర్లు అదే వ్రాసుకుంటున్నారు. కానీ మదాసి/మదారి కురువ కులస్తులకు మాత్రమే కుల సర్టిఫికెట్ చూపమని అడిగి, లేదు అని చెబితే బిసి బి కురుబ/కురుమ గా కులాన్ని మార్చేస్తున్నారని కులజులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున మా సమస్యను ఎమ్మార్వో, ఎంపిడివో అర్థం చేసుకొని మా కురువ కులం ఓసీలో, బిసి, లేదా ఎస్సీ లో దేనిలో ఉంటే దానిని వ్రాయమని ఎన్యుమరేటర్లకు చెప్పాలని తెలిపారు. ఇట్టి విషయమై కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వగా సానుకూలంగా స్పందిస్తూ ఎటువంటి ఎటువంటి సర్టిఫికెట్స్ అడగడం లేదని తెలిపారు.

సీఎం వేములవాడ పర్యటన లో గల్ఫ్ ఎక్స్ గ్రేషియా చెల్లింపుకు

మరో కోటి రూపాయలు విడుదల

GOVERNMENT OF TELANGANA
GENERAL ADMINISTRATION (NRI) DEPARTMENT

Memo.No.8730/NRI/A1/2024-3 Dated:20-11-2024.

Sub : GAD-NRI - Financial Assistance of Rs. 5.00 lakhs to the family member of deceased Gulf worker - Allocation of additional budget - Reg.

Ref: 1. NRI.No.1316, Fin. (FRS-I) Dept., Dated: 04-10-2024.
2. G.O.Rt.No.216, (GA(NRI) Dept., Dated: 07-10-2024.
3. Memo No.8730/NRI/A1/2024-2, Dated: 21-10-2024.
4. Received from CDM, Kamareddy, Lr.No.C4/595/2024, Dt.26-10-2024.
5. Received from CDM, Rajanna Sircilla, Lr.No.C5/1242/2024, Dated: 07-11-2024 and 16-11-2024.
6. Received from CDM, Hyderabad, Vide D3/28949/2024, Dt.26-10-2024.
7. Memo.No.9392/NRI/A1/2024-1, CDM, Rajanna Sircilla, Dt. 26-10-2024.
8. Memo.No.9392/NRI/A1/2024-A, CDM, Nirmal, Dt. 04-11-2024.
9. Memo.No.9392/NRI/A1/2024-K, CDM, Kamareddy, Dt. 09-11-2024.
10. Memo.No.9392/NRI/A1/2024-N78, CDM, Nizamabad, Dt. 09-11-2024.
11. Memo.No.9392/NRI/A1/2024-M8, CDM, Ranga Reddy, Dt. 09-11-2024.
12. Memo.No.9392/NRI/A1/2024-N6, CDM, Nalgonda, Dt. 09-11-2024.
13. Memo.No.9392/NRI/A1/2024-1, CDM, Jagtyal, Dt. 09-11-2024.

-:O:-

Government in reference 2nd cited, has issued guidelines for sanction of ex-gratia of Rs. 5.00 lakhs (Rupees five lakhs) to the family member of deceased Gulf worker.

2. Government keeping in view the proposals received vide references 5th to 13th cited and also reference 2nd cited, hereby allocate the additional funds/funds, as per the following:

Sl.No.	Name of the District	Ex-gratia allocated (in Rs. Lakhs)
1.	Kamareddy	20.00
2.	Rajanna Sircilla	25.00
3.	Hyderabad	5.00
4.	Nalgonda	5.00
5.	Nizamabad	10.00
6.	Ranga Reddy	10.00
7.	Jagtyal	15.00
8.	Nirmal	10.00
	Total :	100.00 lakhs

3. The concerned District Collectors are requested to examine and issue sanction proceedings to all eligible cases for sanction of ex gratia respectively.

4. The Collector and District Magistrates concerned above are requested to send necessary proposals to the G.A(NRI) Department, for additional funds/funds as and when required in future.

NAVIN MITTAL
PRINCIPAL SECRETARY TO GOVERNMENT (POLL), (FAC)

To
The Collector and District Magistrates concerned.
Copy to :
The OSD to Chief Secretary.
The PS to Secy to Govt. (Pol.)/PS to Jt. Secy., (Profs.)
The PAO, Hyderabad
The Director, Treasuries and Accounts, Hyderabad.
The District Treasury Officer(s) concerned (through C&DM concerned)
The Asst. Secretary to Govt. (Claims), GAD, (with a request distribute the budget accordingly).

// FORWARDED BY ORDER //

SECTION OFFICER

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 20(వుదయం):గల్ఫ్ దేశాలలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేయడానికి తెలంగాణ ప్రభుత్వ జిఎడి ఎన్నారై విభాగం బుధవారం అదనంగా ఒక కోటి రూపాయలు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటనలో బుధవారం 17 మంది గల్ఫ్ మృతుల వారసులకు రూ.5 లక్షల చొప్పున రూ.85 లక్షలు ఆర్థిక సహాయం మంజూరి పత్రాలను అందజేసిన నేపథ్యంలో నిధుల కొరత లేకుండా అదనంగా మరో కోటి రూపాయలు విడుదల చేశారు. గత నెలలో విడుదల చేసిన రూ.6 కోట్ల 45 లక్షలకు ఇది అదనం అని అన్నారుగల్ఫ్ కార్మికుల సంక్షేమానికి నేనున్నానని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి భరోసాగా నిలిచారని, గల్ఫ్ బాధితులకు కాంగ్రెస్ అభయహస్తం అందిస్తున్నదని టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డిలు కొనియాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు రూ.25 లక్షలు, కామారెడ్డి కి రూ.20 లక్షలు, జగిత్యాల కు రూ.15 లక్షలు, నిజామాబాద్, రంగారెడ్డి, నిర్మల్ జిల్లాలకు రూ.10 లక్షల చొప్పున, హైదరాబాద్, నల్గొండ జిల్లాకు రూ.5 లక్షల చొప్పున మొత్తం ఒక కోటి రూపాయలు గల్ఫ్ ఎక్స్ గ్రేషియా చెల్లింపు కోసం ప్రభుత్వం అదనంగా కేటాయించింది అని తెలిపారు.

బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు

నర్సాపూర్ నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం నర్సాపూర్ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో సభ్యత నమోదును, నూతన బూత్ కమిటీ, మండల కమిటీ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా బిజెపి ఎన్నికల ఇంచార్జ్ మీసాల చంద్రయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ గోడ రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్, నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రమణ రావు ముదిరాజ్ ,మెదక్ జిల్లా కార్యదర్శి నాగరాజు,సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మల్లారెడ్డి , మెదక్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షులు ఉమాశ్రీ, శివంపేట్ మండల అధ్యక్షులు రవి ,చిలిపిచేడ్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, శివంపేట్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ ,అశోక్ షాదుల్లా బిజెపి ముఖ్య నాయకులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు..

మహిళలు దేశాన్ని పాలించాలి... డాక్టర్ ప్రేమ్ కుమార్...

(గద్వాల నవంబర్ 20 వుదయం ప్రతినిధి) మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని . దేశాన్ని పాలించే స్థాయికి రావాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు. మహిళ యునివర్సిటీ చాకలి ఐలమ్మ యునివర్సిటీ)కి కొత్త గా నియమించబడిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్ నీ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ యునివర్సిటీ మొదటి వైస్ చాన్సలర్ గా నియమించబడినందు కు హర్షం వ్యక్త%శీ% చేశారు... యునివర్సిటీ లో ఉన్న విద్యార్థినులకు చక్కటి వసతి కల్పించాలని.. ఉన్నత విద్య కై ప్రోత్సహించాలనీ... మహిళ యునివర్సిటీ అభివృద్ధి కి పాటు పడాలని .. యునివర్సిటీ లో ఉన్న పేద , మధ్య తరగతి విద్యార్థుల ఎక్కువ గా ఉన్నందున హాస్టల్ వసతి కల్పించాలని, స్కాలర్షిప్ సౌకర్యం కల్పించాలని. అలాగే పరిశోధనలు ప్రోత్సహించాలని. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ నీ కోరుతున్నట్లు సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు...

కాళోజీ కళాక్షేత్రంలో ఘనంగా కవి సమ్మేళనం.!

హనుమకొండ, నవంబర్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) : కాళోజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం ఫౌండేషన్ కార్యదర్శి వి. ఆర్. విద్యార్థి అధ్యక్షతన కవి సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల కాలంగా వరంగల్ కవిలోకం ఎదురుచూస్తున్నటువంటి వేదిక కాళోజీ కళాక్షేత్రంను ప్రభుత్వం ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని, ఈ సందర్భంగా కాళోజీ ఫౌండేషన్ తరుపున ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాళోజీ ఫౌండేషన్ సంయుక్త కార్యదర్శి పొట్లపల్లి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ 'పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది' అంటూ జీవితమంతా సమాజం కోసం అంకితం చేసిన మహా వ్యక్తి, శక్తి కాళోజీ అని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ వరంగల్ కవిలోకం ఎదురుచూసిన కల ఆవిష్కృతమైందని కవులు, రచయితలు, కళాకారులు వరంగల్ ను గొప్ప సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రముఖ కవి బిల్ల మహేందర్ ఆహ్వానంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంకు అతిథులుగా ఆచార్య బన్న అయిలయ్య, అనిశెట్టి రజిత, ముహమ్మద్ సిరాజుద్దీన్, సీతాల రాఘవేందర్, డిపీఆర్ఓ భానుప్రకాశ్ లతో పాటు కవులు నెల్లుట్ల రమాదేవి, అంజనీదేవి, చింతల కమల, దేవులపల్లి వాణి, మాధారపు వాణిశ్రీ, అన్వర్ , తాడిచర్ల రవి, కుమార్ , పల్లేరు వీరస్వామి, కార్తీకరాజు, జితెందర్, మహ్మద్ గుల్షన్ , ఉమ, రమాదేవి, వందన, రాజమోహన్ , వకులవాసు, హాజీనూరానీ, శంకర్ నారాయణ, అనిత, విద్యాదేవి, పెద్ది వెంకటయ్య,, మస్నా వెంకటేశ్వర్లు,వి.రవికుమార్ , వలబోజు రాంబ్రహ్మచారి, బూర భిక్షపతి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బిజినెస్

12ఏళ్ల రికార్డును బద్దలు కొట్టిన టాటా-మహీంద్రా

భారతదేశపు అతిపెద్ద కార్ల కంపెనీ మారుతీ సుజుకి ఇండియా, రెండవ అతిపెద్ద కార్ కంపెనీ హ్యుందాయ్ మోటార్స్ ఇండియా పరిస్థితి దారుణంగా తయారైంది. ఈ కంపెనీలు ఢీణ, జఙ్తీశీవఅ వంటి కొత్త కంపెనీల నుండి మార్కెట్లో సవాలును ఎదుర్కొంటున్నాయి. మహీంద్రా, టాటా వంటి కంపెనీలు మార్కెట్లో అద్భుతమైన పురోగతిని సాధించాయి. 12 ఏళ్లుగా కొనసాగుతున్న రికార్డులు బద్దలయ్యేలా తయారైంది ప్యాసింజర్ వాహనాల మార్కెట్ పరిస్థితి. మారుతీ సుజుకి ఇండియా, హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్యాసింజర్ వెహికల్ కేటగిరీలో అమ్మకాలు నిరంతరం క్షీణిస్తున్నాయి. దీంతో ఆయా కంపెనీల మార్కెట్ వాటా కూడా తగ్గిపోయింది. ఒకప్పుడు ఇవి రెండు మార్కెట్‌లో అత్యంత ఆధిపత్య బ్రాండ్‌లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 మొదటి అర్ధభాగం (ఏప్రిల్-సెప్టెంబర్) డేటాను పరిశీలిస్తే, మార్కెట్ వాటా పరంగా, మారుతీ హ్యుందాయ్ గత 12 సంవత్సరాలలో కనిష్ట స్థాయికి పడిపోయాయి. ఇది ప్యాసింజర్ వెహికల్ మార్కెట్లో వినియోగదారుల మారుతున్న డిమాండ్, ఆప్షన్లు మారుతున్నా వైనాన్ని చూపిస్తున్నాయి. పరిశోధనా సంస్థ జెఫరీస్ నివేదిక ప్రకారం.. మారుతీ, హ్యుందాయ్ మార్కెట్ వాటా మొదటి అర్ధభాగం(మొదటి ఆరు నెలలు)లో తగ్గింది, ఇదే సమయంలో మహీంద్రా, టయోటా, టాటా మార్కెట్ వాటా భారీగా పెరిగింది. ఇది మాత్రమే కాదు, మహీంద్రా అండ్ మహీంద్రా, టయోటా మార్కెట్ షేర్ ఆల్ టైమ్ హైకి చేరుకుంది. మార్కెట్ వాటాను పరిశీలిస్తే, మహీంద్రా మొదటి అర్ధ భాగంలో 12.5 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. ఇప్పటి వరకు ఇదే అతని అత్యుత్తమ ప్రదర్శన. అదే సమయంలో, టాటా మోటార్స్ అద్భుతమైన పురోగతిని కనబరిచింది. టాటా మోటార్స్ మార్కెట్ వాటా 13.3 శాతంగా ఉంది. అయితే, ఇది 2022-23లో 14 శాతం కంటే కొంచెం తక్కువగా ఉంది, ఇది దాని 11 సంవత్సరాల రికార్డు గరిష్టం. అయితే, దేశంలోని ప్యాసింజర్ వాహన పరిశ్రమకు పెద్ద సవాలుగా మారిన దేశం నుంచి కార్ల ఎగుమతి ఎలా తగ్గుతోందో కూడా నివేదికలో ప్రస్తావించారు.

నగరానికి ఊపిరి పోస్తున్న ఎలక్ట్రిక్ వాహనాలు

దేశంలో చాలా మంది ఇప్పుడు పెట్రోల్, డీజిల్ వాహనాల నుండి ఎలక్ట్రిక్ వాహనాలకు మారాలని చూస్తున్నారు. గత కొన్ని నెలల గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. కంపెనీలు కూడా ఈ విభాగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. అయితే, ఎలక్ట్రిక్, పెట్రోల్ వాహనాల ప్రయోజనాల గురించి చాలా మంది అయోమయంలో ఉన్నారు. మరీ ముఖ్యంగా, మైలేజ్/రేంజ్ ఈ గందరగోళానికి కారణంగా తెలుస్తోంది. అందుకే ఏది కొనాలో తెలియక చాలామంది తికమకపడుతున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఎలక్ట్రిక్ వాహనాలు కొనేవారి సంఖ్య ఇటీవల కాలంలో గణనీయంగా పెరిగిందనే చెప్పాలి. పెరుగుతున్న ఇంధన ధరలు, కాలుష్యం కారణంగా.. ప్రభుత్వాలు, ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలు కొనేలా ప్రోత్సహిస్తున్నాయి. వీటిపై భారీగా సబ్సిడీలు ఇవ్వడంతో సామాన్యులు సైతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎలక్ట్రిక్ వాహనాలపై సబ్సిడీని మరోసారి పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. ఈవీలను కొనుగోలు చేసే వారి కోసం కేంద్ర ప్రభుత్వం ఫేమ్ సబ్సిడీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో ఈ పథకాన్ని పొడిగించే అవకాశం ఉందని పలు నివేదికలు చెబుతున్నాయి. అదే జరిగితే ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి భారీ ఊరట లభిస్తుందని చెప్పవచ్చు. ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఫేమ్ సబ్సిడీ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం చెల్లుబాటు గడువు ముగిసినప్పటికీ, ఈవీల వినియోగాన్ని పెంచడానికి కేంద్రం ఇప్పటికే ఈ పథకం చెల్లుబాటును అనేక సార్లు పొడిగించింది. ప్రస్తుతం, ఈ పథకం మార్చి 2024 వరకు చెల్లుబాటులో ఉంది. ఫేమ్ సబ్సిడీ పథకం చెల్లుబాటును ఈ ఆర్థిక సంవత్సరం తర్వాత పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇది ఇలా ఉంటే ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై రోడ్డు టాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీలను ఎత్తివేయడంతో ఈ రంగానికి సరికొత్త ఊపిరి పోసినట్లు అయింది.

బంగారం రుణాలకు ఇక ఈఎంఐ పేమెంట్స్

అత్యవసర పరిస్థితుల్లో తలెత్తే ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఒక్కోసారి బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకోవాల్సి వస్తుంది. బంగారం తాకట్టు రుణాలు సురక్షితమైనా.. ఈ రుణాలను వాయిదాలపై చెల్లించే ఫెసిలిటీ లేదు. ఈ నేపథ్యంలో బంగారం రుణాలను ఈఎంఐల్లో చెల్లించే పద్ధతిని అందుబాటులోకి తేవాలని ఆర్బీఐ యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ రుణాల మంజూరు విషయంలో అవకతవకలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నదని వార్తలొచ్చాయి. ప్రస్తుతం బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు బంగారం తాకట్టుపై ఇచ్చే రుణాల చెల్లింపునకు బుల్లెట్ రీపేమెంట్ ఆప్షన్ ఇస్తున్నాయి. లోన్ టెన్యూర్ పూర్తయిన తర్వాత రుణ గ్రహీత తాను తీసుకున్న మొత్తం రుణం ఒకేసారి చెల్లించే విధానమే బుల్లెట్ పేమెంట్. అలా కాకుండా గడువుకు ముందే నిధులు అందుబాటులో ఉంటే అసలూ వడ్డీ చెల్లించి రుణ గ్రహీత తాను తాకట్టు పెట్టిన బంగారం విడిపించుకునే సౌకర్యం ఉంటుంది. బంగారం రుణాల మంజూరు విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని ఆర్బీఐ ఇటీవల గుర్తించింది. బంగారం విలువ నిర్ధారణలో లోపాలు, వేలంలో పారదర్శకత లేమి వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు రుణ గ్రహీతలు వడ్డీ చెల్లించి బంగారం రుణాలను దీర్ఘకాలం కొనసాగిస్తున్నట్లు ఆర్బీఐ గుర్తించింది. అందువల్లే బంగారం తాకట్టుపై రుణాలకూ ఈఎంఐ ఆప్షన్ అమల్లోకి తెచ్చే విషయం పరిశీలిస్తున్నామని ఇటీవల జారీ చేసిన సర్క్యులర్‌లో ఆర్బీఐ పేర్కొన్నట్లు సమాచారం. గత సెప్టెంబర్ 20కల్లా బ్యాంకులన్నీ సుమారు 1.4 లక్షల కోట్ల విలువైన బంగారం రుణాలు మంజూరు చేశాయని ఆర్బీఐ గణాంకాలు పేర్కొంటున్నాయి. గతేడాదితో పోలిస్తే ఇది 14.6 శాతం ఎక్కువ.

వరుస నష్టాలకు బ్రేక్..

దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. వరుసగా ఏడు సెషన్లలో నష్టాలను చవిచూసిన మార్కెట్లు మంగళవారం పుంజుకున్నాయి. విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు ఉపసంహరించడంతో వరుసగా నష్టాలను చవిచూశాయి. బ్లూచిప్ స్టాక్స్ రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ రాణించడం, ప్రపంచ మార్కెట్లలో సానుకూల పవనాలు, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించడంతో మార్కెట్లు సానుకూలంగా మొదలయ్యాయి. ట్రేడింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే సెన్సెక్స్ 1000 పాయింట్లకుపైగా లాభాల్లో కొనసాగింది. నిఫ్టీ సైతం దాదాపు 600 పాయింట్ల వరకు చేరింది. చివరలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు స్వల్పంగా తగ్గాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 77,548.00 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో ఒకదశలో 77,411.31 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 78,451.65 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 239.38 పాయింట్ల లాభంతో 77,578.38 వద్ద ముగిసింది. నిఫ్టీ 64.70 పాయింట్ల లాభంతో 23,518.50 వద్ద ముగిసింది. నిఫ్టీలో ఎంఅండ్ఎం, ట్రెంట్, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐషర్ మోటార్స్ టాప్ గెయినర్స్‌గా ఉండగా.. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ, హిందాల్కో నష్టపోయాయి. సెక్టార్లలో మీడియా, ఆటో, రియల్టీ 1-2.5 శాతం, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్ 0.5 శాతం చొప్పున పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒకశాతం వరకు వృద్ధిని నమోదు చేశాయి.

రెండు వారాల్లో రూ.5 లక్షల కోట్లు

సంపాదించిన ఎలాన్ మస్క్..!

ఎలోన్ మస్క్‌కి నవంబర్ నెల చాలా ప్రత్యేకమైనది. గత రెండు వారాల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిచినప్పటి నుండి అతని నికర విలువ రూ. 5 లక్షల కోట్లకు పైగా పెరిగింది. అంటే 62 బిలియన్ డాలర్లు. మంగళవారం కూడా అతని నికర విలువలో 13 బిలియన్ డాలర్ల పెరుగుదల కనిపించింది. 3 సంవత్సరాల క్రితం అంటే నవంబర్ 2021లో ఎలోన్ మస్క్ అత్యధిక నికర విలువ కలిగిన రికార్డు బద్దలవుతుందా లేదా అనేది ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న. అప్పుడు ఎలోన్ మస్క్ నికర విలువ 340 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రస్తుతం ఇది 326 బిలియన్ డాలర్లుగా ఉంది.

అంటే ఎలోన్ మస్క్ తన సొంత రికార్డును బద్దలు కొట్టడంలో కేవలం 14 బిలియన్ డాలర్లు మాత్రమే వెనుకబడి ఉన్నాడు. ప్రస్తుతం ఎలోన్ మస్క్ నికర విలువకు సంబంధించి ఎలాంటి గణాంకాలు కనిపించాయో కూడా తెలుసుకుందాం. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం, నవంబర్ 19 న ఎలోన్ మస్క్ నికర విలువలో వి12.9 బిలియన్ల పెరుగుదల ఉంది. ఆ తర్వాత అతని మొత్తం నికర విలువ 326 బిలియన్ డాలర్లుగా మారింది. విశేషమేమిటంటే ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ సంపద ప్రస్తుత సంవత్సరంలో 97.2 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రస్తుతం ఆసియాలోనే అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ వద్ద కూడా ఇంత సంపద లేదు. ముఖేష్ అంబానీ మొత్తం నికర విలువ ప్రస్తుతం 95 బిలియన్ డాలర్లకు పైగా ఉంది. డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన రెండు వారాల్లోనే ఎలోన్ మస్క్ సంపదలో 62 బిలియన్ డాలర్లు అంటే రూ. 5 లక్షల కోట్లకు పైగా పెరుగుదల కనిపించడం.

నవంబర్ 5న ఎలోన్ మస్క్ మొత్తం నికర విలువ 264 బిలియన్ డాలర్లుగా నమోదైంది. అప్పటి నుండి అతని నికర విలువ వి62 బిలియన్లు పెరిగింది.

ఎలోన్‌మస్క్ డొనాల్డ్ ట్రంప్‌కు అతిపెద్ద మద్దతుదారు అని నిపుణులు భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో మస్క్ రాజకీయ నిధులు కూడా సమకూర్చారు. అటువంటి పరిస్థితిలో ట్రంప్ విజయం తర్వాత ఎలోన్ మస్క్ కంపెనీ టెస్లా షేర్లలో పెరుగుదల ఉంది.

రూ.10,20 నాణేలు తీసుకోకుంటే మూడేళ్ల జైలు శిక్ష..!

చాలా మంది దుకాణదారులు 10,20 రూపాయల నాణేలు తీసుకోవడానికి నిరాకరిస్తున్నారు. ఇవి నకిలీవని, చెల్లవంటూ దుకాణాదారులతో పాటు ఇతరులకు కూడా తీసుకోవడం లేదు. ఈ నాణేలు చెల్లుబాటు అవుతాయని ప్రభుత్వం, ఆర్బీఐ, బ్యాంకులు పదేపదే చెబుతున్నప్పటికీ చాలా మంది వీటిని తీసుకోవడానికి నిరాకరిస్తున్నారు. తాజాగా మరోజారీ ఆర్బీఐ హెచ్చరిక జారీ చేసింది. ఈ నాణేలు తీసుకోకపోతే చట్టరీత్యా నేరమని మీకు తెలుసా? మీరు అలాంటి వ్యక్తులపై కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఎవరైనా నాణేలను స్వీకరించడానికి నిరాకరిస్తే (నాణెం చెలామణిలో ఉంటే) అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చు. అతనిపై ఇండియన్ కరెన్సీ యాక్ట్, ఐపీసీ సెక్షన్ల కింద చర్యలు తీసుకోనున్నారు. ఈ విషయంపై రిజర్వ్ బ్యాంకుకు కూడా ఫిర్యాదు చేయవచ్చు. దీని తర్వాత, దుకాణదారుడు లేదా నాణేలను స్వీకరించడానికి నిరాకరించిన వారిపై చర్యలు తీసుకోవచ్చు. భారతదేశంలో రూ.10 నాణెం విడుదలైన రెండు దశాబ్దాలు గడిచినా, ఇప్పటికీ చాలా మంది ప్రజలు చట్టబద్ధమైన కరెన్సీగా స్వీకరించేందుకు సంకోచిస్తున్నారు.

హైదరాబా ద్‌లో ఇప్పటికే కొన్ని దుకాణాలు, ప్రాంతాల్లో రూ.10 నాణెం తీసుకోని వారు మూడు సంవత్సరాల జైలుకు గురవుతారు అని హెచ్చరిక బోర్డులు కూడా పెట్టారు. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కాలంలో బ్యాంకులు కూడా ప్రజల్లో, వ్యాపారాల్లో రూ.10 కాయిన్లపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో హోటల్స్, క్యాంటీన్లు రూ.10 నాణెం తీసుకోవడం ప్రారంభిస్తున్నాయి. అయినా చాలా మంది తీసుకోవడం లేదు.

డీప్‌ఫేక్ వీడియోలపై ఆర్బీఐ వార్నింగ్..

డీప్‌ఫేక్ వీడియోలు మరోసారి కలకలం రేపాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ పేరిట డీప్‌ఫేక్ వీడియోలు అలజడి సృష్టించాయి. ఇన్వెస్టర్లకు సలహాలు ఇస్తున్నట్లుగా సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోలపై ఆర్బీఐ స్పందించింది. ఇలాంటి వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. వీడియోలో ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడుతున్నట్లుగా ఉన్న డీప్‌ఫేక్ వీడియోలు ఇంటర్నెట్‌లో చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా కొన్ని పెట్టుబడి పథకాలు తెస్తున్నట్లుగా.. ఫలానా పథకంలో పొదుపు చేసుకోవాలంటూ సలహాలు ఇస్తున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోలు ఆర్బీఐ దృష్టికి రావడంతో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు సూచించింది. సదరు వీడియోలతో ఆర్బీఐ అధికారులకు ఎలాంటి సంబంధం లేదని, అవన్నీ ఫేక్ వీడియోలు అంటూ స్పష్టంచేసింది. ఆర్బీఐ ఎప్పుడూ పెట్టుబడులకు సంబంధించిన సలహాలు ఇవ్వబోదని తేల్చిచెప్పింది. గతంలో కూడా ఇలాంటి డీప్‌ఫైక్ వీడియోలు కలకలం రేపాయి. ప్రముఖ నాయకులు, నటుల వీడియోలు హల్‌చల్ చేశాయి.

దీంతో ఆయా ప్రముఖుల అప్రమత్తతతో కొట్టిపారేశారు. అలాంటి వీడియోలు నమ్మొద్దని సూచించారు. సోషల్ మీడియా విచ్చలవిడి పెరిగిన తర్వాత.. ఇలాంటి ఫేక్ వార్తలు బాగా విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

జాతీయం – అంతర్జాతీయం

శ్వాసనాళాలపై తీవ్ర ప్రభావం చూపుతున్న వాయు కాలుష్యం..

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ నగరంతో పాటు ఎన్‌సీఆర్ పరిధిలో కాలుష్యం భారీగా పెరిగింది. ఊపిరితీసుకునేందుకు కూడా ఇబ్బందులుపడాల్సిన దుస్థితి ఎదురవుతున్నది. ఈ క్రమంలో శ్వాసనాళాలపై కాలుష్యం ఎలా ప్రభావం చూపుతుందో ఢిల్లీ ఎయిమ్స్ తొలిసారిగా డెమో చూపించింది. పీఎం 10, పీఎం 2.5తో పాటు నాలుగు విభిన్న రకాల శ్వాసనాళాలతో కూడిన డెమోలో పీఎం 1, పీఎం 1.5 పరిమాణంలోని అతిసూక్ష్మ కాలుష్య కారకాల ఘోరమైన ప్రభావం స్పష్టంగా చూపుతుంది. గాలి నాణ్యత పడిపోయిన సందర్భంలో శ్వాస పీల్చుకునే సమయంలో పీఎం 2.5 కణాలు మొదట శ్వాసనాళం చుట్టూ అంటుకుంటాయి.

ఆ తర్వాత క్రమంగా ఈ కణాలు శ్వాసనాళం రంధ్రాలను లక్ష్యం చేసుకొని చిన్నగా అయ్యేలా చేస్తాయి. పైప్ చిన్నగా మారడంతో శ్వాస తీసుకోవడంలో సమస్యలు మొదలవుతాయి. ఊపిరితిత్తులకు తగినంత ఆక్సిజన్ లభించింది. ఫలితంగా ఊపిరితిత్తుల పనితీరులో మార్పులు వస్తాయి. ఎయిమ్స్ పల్మనరీ విభాగం సీనియర్ డాక్టర్ కరణ్ మదన్ మాట్లాడుతూ వాయు కాలుష్యం భారీగా ఉంటే మూడు నుంచి నాలుగు వారాల్లో శ్వాసకోశం ప్రభావితమవుతుందన్నారు. కాలక్రమేణా ఆస్తమా మారుతుందన్నారు. కాలుష్యం ఆరోగ్యాన్ని అనేక విధాలుగా ప్రభావితం చేస్తున్నప్పటికీ.. మొదటి లక్ష్యం ఊపిరితిత్తులే. వాటితో పాటు శ్వాస ద్వారా రక్తంలోకి చేరే కాలుష్య కణాలు కొలెస్ట్రాల్, రక్తపోటు, దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధుల బారినపడేలా చేస్తాయి. కాలుష్యంతో ఇప్పటికే గుండె జబ్బులు ఉన్నవారు, అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు, కరోనరీ బ్లాకేజ్ సమస్య ఉన్నవారిలో గుండెపోటు ప్రమాదాన్ని పెంచడానికి కారణం కూడా ఇదేనన్నారు. విషపూరితమైన గాలి మన ఊపిరితిత్తులను ప్రభావితం చేయడమే కాకుండా గుండెపోటు, స్ట్రోక్, స్వల్ప ఊబకాయం ప్రమాదం పెంచుతుందని పేర్కొన్నారు. ఢిల్లీలో కొంతకాలంగా పెరుగుతున్న కాలుష్య స్థాయి కారణంగా ఎయిమ్స్‌లోని ఓపీడీ స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. చాలా మంది రోగులకు స్టెరాయిడ్లు, ఇంజెక్షన్లు ఇవ్వాల్సి వస్తోందని చెప్పారు. కాలుష్యానికి ఎక్కువ కాలం గురికావడంతో గర్భిణుల్లో ప్రీమెచ్యూర్ డెలివరీకి కారణమవుతుందని అధ్యయనాలు వెల్లడించాయి.

ఎఫ్‌బీఐ డైరెక్టర్ పదవికి ట్రంప్ ఇంటర్వ్యూలు

అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్న డొనాల్డ్ ట్రంప్ తన ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగా ఎఫ్‌బీఐ డైరెక్టర్ బాధ్యతల నుంచి క్రిస్టోఫర్ వ్రేను తొలగించనున్నట్లు తెలుస్తోంది. ఆ పదవి కోసం ఇంటర్వ్యూలు కూడా కొనసాగిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ట్రంప్ రన్నింగ్‌మేట్, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన జేడీ వాన్స్ ఓ పోస్ట్ ద్వారా వెల్లడించారు. అయితే, వెంటనే ఆ పోస్టును డిలీట్ చేశారు. 'అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్‌తో భేటీ కానున్నారు. ఎఫ్‌బీఐ డైరెక్టర్‌తో సహా మా ప్రభుత్వం కోసం అనేక స్థానాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నాం' అని వాన్స్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. తరువాత ఆ పోస్టును తొలగించారు. ఇక, గతంలోనూ పవర్ ఫుల్ ఎఫ్‌బీఐ డైరెక్టర్ కావాలంటూ వాన్స్ పిలుపునిచ్చారు. ఇకపోతే, ప్రస్తుతం ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా ఉన్న క్రిస్టోఫర్ వ్రేను ట్రంప్ ఇంటికి పంపనున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై ఎఫ్‌బీఐ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. 'ట్రంప్ తన కార్యవర్గంలో ఎవరు పనిచేయాలనే దానిపై ఆయనే నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆ నిర్ణయాలను ఆయనే స్వయంగా ప్రకటిస్తారు' అని ట్రంప్ ట్రాన్సిషన్ టీమ్ ప్రతినిధి తెలిపారు. మరోవైపు, ట్రంప్ తన కార్యవర్గ విస్తరణలో భాగంగా ప్రపంచ కుబేరుడు ప్రొఫెషనల్ రెజ్లర్ అయిన లిండా మెక్‌మాన్‌ను విద్యాశాఖ మంత్రిగా నియమించారు. మెక్‌మాన్ 2009 నుంచి కనెక్టికట్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో పనిచేశారు. ఆ తరువాత ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు స్మాల్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌కు కొంతకాలం నాయకత్వం వహించారు.

కాలుష్యం కట్టడికి కృత్రిమ వర్షమే మార్గం

న్యూఢిల్లీ: దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం నానాటికీ పెరిగిపోతుంది. దట్టమైన పొగమంచు కారణంగా గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ క్రమంలోనే వాయు కాలుష్య స్థాయిలను ఎదుర్కొనేందుకు కృత్రిమ వర్షం కురిపించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ కోరారు. ఈ మేరకు ఆయన కేంద్రానికి ఓ లేఖ రాసినట్లు మీడియాకు వెల్లడించారు. 'ఉత్తర భారతదేశాన్ని పొగమంచు కప్పేస్తుంది. దీని నుంచి విముక్తికి కృత్రిమ వర్షమే ఏకైక పరిష్కారం. ఇది మెడికల్ ఎమర్జెన్సీ. ప్రధాని మోదీ జోక్యం చేసుకోవడం నైతిక బాధ్యత. కాలుష్య నియంత్రణకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. కృత్రిమ వర్షంపై కేంద్రానికి గత మూడు నెలలుగా లేఖలు రాస్తున్నాను. కానీ, వారు పట్టించుకోవడం లేదు. దీనిపై కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలి. చర్యలు తీసుకోలేకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయాలి' అని రాయ్ పేర్కొన్నారు. మరోవైపు, దిల్లీ నగరాన్ని మంగళవారం కూడా పొగమంచు కమ్మేసింది. దీంతో సగటు గాలి నాణ్యతా సూచీ(ఏక్యూఐ) 494కు పడిపోయింది. చాలా ప్రాంతాల్లో ఏక్యూఐ 500 దాటిందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీంతో వరుసగా రెండోరోజు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతోంది. కాగా, కాలుష్యం నియంత్రణకు ఆప్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆరోపిస్తూ భాజపా నిరసనలు చేపట్టింది. గాలి నాణ్యత అధికంగా క్షీణించిన ప్రదేశాల్లో మాస్కులు పంచుతూ భాజపా నేతలు నిరసనలు తెలిపారు.

అణ్వాయుధ వినియోగంపై కొత్త రూల్‌కు పుతిన్ గ్రీన్‌సిగ్నల్

మాస్కో: అణ్వాయుధాల వినియోగంపై రూపొందించిన కొత్త విధానానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్. నూతన అణ్వాయుధ సిద్ధాంతాన్ని అమలు చేసేందుకు ఆయన ఫుల్ పవర్స్ ఇచ్చేశారు. తమ శత్రు దేశానికి మద్దతు ఇచ్చే దేశాల వద్ద సుదీర్ఘ దూరం ప్రయాణించే మిస్సైళ్లు ఉన్నప్పుడు, ఆ దేశంపై అణ్వాయుధంతో దాడి చేసేందుకు తాము కూడా సిద్ధంగా ఉంటామని ఇటీవల రష్యా ఓ కొత్త సిద్ధాంతాన్ని తయారు చేసింది. దాని ప్రకారం ఉక్రెయిన్‌కు సపోర్టు ఇచ్చే దేశాలపై కూడా అటాక్ చేసేందుకు వెనుకాడబోమని రష్యా ఇవాళ్టి ప్రకటనతో స్పష్టం చేసింది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రకటించి వెయ్యి రోజులు అయ్యింది. ఈ నేపథ్యంలో పుతిన్ కొత్త ముసాయిదాకు లైన్ క్లియర్ చేస్తూ ఇవాళ ఆదేశాలు ఇచ్చారు. నాటో దేశాలతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సెప్టెంబర్‌లో అణ్వాయుధ వినియోగంపై రష్యా కొత్త విధానాన్ని రూపొందించింది. ఏ దేశం కవ్వింపు చర్యకు పాల్పడినా.. ఆ దేశంపై అటాక్ చేసేందుకు వెనుకాడమోమని రష్యా తేల్చి చెప్పింది. సరిహద్దు వద్ద ఎటువంటటి సైనిక నిర్మాణం చేపట్టినా అది కవ్వింపు చర్యే అవుతుందని రష్యా తెలిపింది.

త్వరలోనే భారత్‌లో పర్యటించనున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్ లో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ అధికారికంగా ప్రకటించింది. ఎప్పుడు పర్యటిస్తారని విషయంపై ఇరు దేశాలు పనిచేస్తున్నాయని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీతో పుతిన్ భేటీ కానున్నారు. అక్టోబరు నెల చివర్లో బ్రిక్స్ సదస్సు కోసం రష్యాలో మోడీ పర్యటించారు. కజాన్‌లో పుతిన్ తో మోడీ భేటీ అయ్యారు. భారత్‌లో పర్యటించాల్సిందిగా పుతిన్‌ను మోడీ ఆహ్వానించారు. రష్యా–ఉక్రెయిన్ సమస్యపై గతంలోనే మోడీ, పుతిన మధ్య చర్చ జరిగింది. "ఇరు దేశాలతో భారత్ టచ్ లో ఉంది. ఈ వివాదాలను చర్చలతో పరిష్కరించుకోవాలనేది మా వైఖరి. వివాదాలకు తావులేకుండా శాంతియుతంగా సమస్య పరిష్కరించుకోవాలని విశ్వశిస్తున్నాం. శాంతిని నెలకొల్పేందుకు సాయం చేయడానికి భారత్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది.' అని ప్రధాని మోడీ అన్నారు. మరోవైపు, శాంతి ప్రణాళికతో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ మాస్కోలో పర్యటించారు. అందులో భాగంగానే పుతిన్ తో భేటీ అయ్యారు.

మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో ఎన్నికల పోలింగ్ ప్రారంభం

మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ నియోజకవర్గాలకు పోలింగ్ బుధవారం ప్రారంభమైంది. సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ జరగనుంది. 9.63 కోట్ల మంది ఓటర్లు 4 వేల 136 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఈవీఎంలలో నిక్షిప్తం చేయనున్నారు. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగనుండగా 31 సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్నది. ఈ నెల 23 మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. మరోవైపు ఝార్ఖండ్‌లో రెండు విడుతల్లో పోలింగ్ జరుగుతోంది. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకు గాను తొలి విడత నవంబర్ 13వ తేదీన 43 స్థానాలకు పోలింగ్ జరిగింది. మిగతా38 స్థానాలకు నేడు పోలింగ్ జరుగుతున్నది. ఈ ఎన్నికల్లో సీఎం హేమంత్ సొరేన్, ఆయన భార్య కల్పనా సొరేన్, విపక్ష బీజేపీ నేత అమర్ కుమార్ బౌరీ సహా 528 మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ నెల 23న ఫలితాలు వెలువడనున్నాయి. కాగా, 31 సమస్యాత్మక ప్రాంతాల్లో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. ఝార?ండ్‌లో సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనున్నది.

రాష్ట్రపతి జోక్యంతోనే మణిపుర్‌లో మళ్లీ శాంతి:

న్యూఢిల్లీ: ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో కొంతకాలంగా మళ్లీ హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని, వాటిని పునరుద్ధరించేందుకు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరారు. ఈ మేరకు ఆయన రెండు పేజీల లేఖ రాశారు. మణిపుర్‌లో మానవహక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఫిర్యాదు చేశారు. ప్రజల జీవితాలకు రక్షణ కల్పించేందుకు వెంటనే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మణిపుర్‌లో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల కారణంగా ఇప్పటివరకు మహిళలు, చిన్నారులు సహా 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. లక్షలాది మంది రోడ్డున పడ్డారన్నారు. కేవలం రాష్ట్రపతి జోక్యం చేసుకుంటేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని, మళ్లీ మణిపుర్ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించగలుగుతారని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పునరుద్ధరించడంలో సీఎం బీరేన్ సింగ్ విఫలమయ్యారని పౌరహక్కుల నేత, మణిపుర్ ఉక్కు మహిళ ఇరోమ్ షర్మిల ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు బాధ్యత వహిస్తూ.. వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని, ఇక్కడ సమస్యల పరిష్కారం కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు.

ఇరాన్ అణుస్థావరాలపై దాడి చేశాం.. పార్లమెంట్‌లో ఇజ్రాయెల్ ప్రధాని ప్రకటన

ఇరాన్ అణు కార్యక్రమం లో భాగంగా కీలక పరికరాలు తయారుచేసే స్థావరాలపై తాము అక్టోబర్‌లోనే దాడి చేశామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అంగీకరించారు. ఈ విషయాన్ని ఆయన ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రకటించారు. అయితే ఇజ్రాయెల్‌లో అణు కార్యక్రమం ఆగలేదని ఆయన వెల్లడించారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్ చుట్టూ మోహరించిన మూడు ఎస్–300 బ్యాటరీలను తాము ఏప్రిల్‌లో ధ్వంసం చేశామని నెతన్యాహు తెలిపారు. మరో మూడు బ్యాటరీలు ఆ దేశం వద్ద మిగిలిఉండగా.. అక్టోబర్‌లో చేసిన దాడిలో వాటిని కూడా ధ్వంసం చేశామని చెప్పారు. అదే సమయంలో క్షిపణుల్లో వాడే ఘన ఇంధన తయారీ కేంద్రాన్ని కూడా పేల్చేశామన్నారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని పట్టించుకోకపోతే మిగిలిన సమస్యలు పునరావృతం అవుతాయని, ఇరాన్ ముసుగు సంస్థలు మరోసారి బలోపేతమై ఇజ్రాయెల్‌పై దాడులకు దిగుతాయని నెతన్యాహు పేర్కొన్నారు. అందుకే ఇరాన్ అణుసామర్థ్యాన్ని సంతరించుకోకుండా చూడటం చాలా ముఖ్యమని చెప్పారు. అమెరికాలో అధికారంలోకి వచ్చే కొత్త ప్రభుత్వంతో కలిసి ఇరాన్ అణుస్థావరాలు, ఇతర ముప్పులపై దాడి చేసే సామర్థ్యాలను పరీక్షిస్తామని నెతన్యాహు వెల్లడించారు. ఏ రకంగా దాడులు చేస్తాం, మా పాలసీ ఏమిటి అనేది ఇప్పుడే బహిర్గతం చేయమని, కొత్త అధ్యక్షుడు ఆఫీస్‌లోకి వచ్చేందుకు ఇంకా సమయం ఉందని అన్నారు. బైడెన్ పాలన చివరి రోజుల్లో అమెరికా నుంచి వచ్చే సూచనలన్నీ పాటిస్తామని కచ్చితంగా చెప్పలేమని పేర్కొన్నారు. బైడెన్ కార్యవర్గం చాలాసార్లు షరతులు విధించిందని నెతన్యాహు గుర్తు చేశారు. బైడెన్ తీరుపై అసంతృప్తి వెల్లగక్కారు.

'అది సాంకేతిక తప్పిదం'.. హిందీ వివాదంపై ఎల్ఐసీ

న్యూఢిల్లీ: ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ వెబ్‌సైట్ హిందీలో మాత్రమే కనిపించడంపై తలెత్తిన వివాదంపై ఆ సంస్థ స్పందించింది. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఈ సమస్య ఉత్పన్నమైందంటూ వివరణ ఇచ్చింది. సమస్య పరిష్కారం అయ్యిందని, హిందీ/ ఇంగ్లిష్ భాషల్లో లభిస్తోందని తెలిపింది. యూజర్లకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నట్లు పేర్కొంటూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. ఇంతకీ ఏం జరిగిందంటే.? ఎల్ఐసీకి చెందిన హెూంపేజీలో ఈ ఉదయం హిందీ భాష మాత్రమే దర్శనమిచ్చింది. పైన లాంగ్వేజీ మార్చుకునే ఆప్షన్ ఉన్నా.. అది పనిచేయకపోవడం వివాదానికి దారి తీసింది. దీనిపై తమిళనాడు ముఖ్యమంత్రి సీఎం స్టాలిన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎల్ఐసీ వెబ్‌సైట్ హెూంపేజీ స్క్రీన్‌షాట్‌ను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. హిందీని బలవంతంగా రుద్దే సాధనంగా ఎల్ఐసీని మార్చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది సంస్కృతి, భాషలపై దాడిగా అభివర్ణించారు. భారతీయులందరి సహకారంతో ఎల్ఐసీ వృద్ధి చెందిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ వివాదంపై తమిళనాడులోని ఇతర రాజకీయ పార్టీలు కూడా ఇదే రీతిన స్పందించాయి. భాజపా మిత్రపక్షమైన పీఎంకే వ్యవస్థాపకుడు డాక్టర్ ఎస్ రామ్‌దాస్ సైతం దీన్ని తప్పుబట్టారు. హిందీ మాట్లాడని వారిపై బలవంతంగా రుద్దే ప్రయత్నం అని పేర్కొన్నారు. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె పళనిస్వామి స్పందిస్తూ.. భాషను ఎంపిక చేసుకునే ఆప్షన్ కూడా హిందీలోనే ఉండడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు. హిందీని బలవంతంగా రుద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంత వరకైనా వెళుతుందనడానికి ఇదే నిదర్శనమని దుయ్యబట్టారు.

సంక్షోభంలో బీరేన్ సర్కార్.. మణిపూర్ బీజేపీ ప్రభుత్వానికి డేంజర్ బెల్స్

ఇంఫాల్: గత ఏడాదిన్నరగా మణిపూర్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు, సంక్షోభం కొనసాగుతున్న క్రమంలో బీజేపీ నేతృత్వంలోని ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వానికి డేంజర్ బెల్స్ మోగుతున్నాయి.ఒక పక్క సొంత పార్టీ, కూటమి నేతలు ఆయనపై అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా, కేంద్రం కూడా ఆయన పనితీరుపై ఆగ్రహంతో ఉన్నట్టు తెలిసింది. రాష్ట్రంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న క్రమంలో సోమవారం బీరేన్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఎన్డీఏ సమావేశానికి 25 మందికి పైగా సభ్యులు గైర్హాజరవ్వడం చర్చనీయాంశంగా మారింది. జిరిబామ్ జిల్లా ఉదంతంతో సీఎం బీరేన్ సింగ్ వైఫల్యాన్ని నిరసిస్తూ ఎన్డీఏ భాగస్వామిగా ఉన్న నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) తాము కూటమి నుంచి వైదొలగుతున్నట్టు ఆదివారం ప్రకటించింది. దీంతో కూటమి సంక్షోభంలో పడింది. బీరేన్ సింగ్‌ను అధికారంలోంచి తొలగిస్తే తమ పార్టీ మద్దతుపై పునరాలోచిస్తామని ఎన్‌పీపీ చీఫ్, మేఘాలయ ముఖ్యమంత్రి కన్రాడ్ కే సంగ్మా ప్రకటించారు. దీంతో ఆ పార్టీ ఏడుగురు సభ్యులు వైదొలగడంతో కూటమి బలం తగ్గింది. దీంతో అప్రమత్తమైన బీరేన్ సింగ్ సోమవారం రాత్రి హఠాత్తుగా తమ కూటమి సభ్యులను సమావేశపరిచారు. అయితే 11 మంది ఎమ్మెల్యేలు సమావేశానికి హాజరు కాలేదు.

బ్రెజిల్ అధ్యక్షుడి హత్యకు కుట్ర.. ఐదుగురు అధికారుల అరెస్ట్..!

బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డసిల్వాను హత్య చేసేందుకు కుట్ర జరిగింది. ఈ కుట్రతో సంబంధం ఉన్న ఐదుగురు అధికారులను బ్రెజిల్ పోలీసులు అరెస్ట్ చేశారు. 2022 ఎన్నికల్లో ఏర్పాటైన ప్రభుత్వాన్ని కూల్చేయడానికి కూడా కుట్ర దారులు ప్లాన్లు వేశారని పోలీసులు తెలిపారు. దేశ ఉపాధ్యక్షుడు గెరాల్డో అల్కిమిన్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి అలెగ్జాండ్రే డీ మొరాయిస్ లను కూడా హత్య చేసేందుకు వారు కుట్ర పన్నారని తమ విచారణలో తేలిందని దర్యాప్తు అధికారులు తెలిపారు. కుట్ర దారుల్లో నలుగురు మిలిటరీ అధికారులు, ఒకరు పోలీసు అధికారి ఉన్నారు. వీరిని అదుపులోకి తీసుకునేందుకు ఐదు అరెస్ట్ వారంట్లు, మూడు సెర్చ్ అండ్ సీజర్ వారంట్లు జారీ చేసినట్లు పోలీసులు తెలిపారు. అనుమానితుల పాస్ పోర్టులను కూడా జప్తు చేసినట్లు చెప్పారు. ఈ కుట్ర అమలు చేసేందుకు ఆర్మీ ప్రత్యేక దళాల్లో మిలిటరీ జవాన్లకు శిక్షణ ఇచ్చారని తేలింది. వీరితోపాటు రిటైర్డ్ ఆర్మీ అధికారి కూడా భాగస్వామిగా ఉన్నాడు. వీరిని అరెస్ట్ చేయడానికి పోలీసు అధికారులకు అలెగ్జాండ్రియా డీ మోరాయిస్ ఆదేశాలు జారీ చేశారు. 2022 నవంబర్, డిసెంబర్ నెలల్లో ఈ కుట్ర జరిగినట్లు తేలింది.

చక్కని ఆరోగ్యం

బీట్‌రూట్ ఆకుల ప్రయోజనాలు

ఆరోగ్యానికి బీట్‌రూట్ చాలా ప్రయోజనాలను చేకూరుస్తుంది. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి బాగా సహాయపడతాయి. ఎక్కువగా డైట్ ఫాలో అయ్యే వాళు ఈ బీట్‌రూట్‌ను తింటారు. ఇందులో ఉండే పోషకాలు జుట్టు, చర్మ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. ఇందులో విటమిన్లు ఎలాంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా కాపాడుతుంది. రోజూ ఉదయం పూట ఈ బీట్‌రూట్ జ్యూస్‌ను తాగితే చర్మం మెరుస్తుంది. యంగ్ లుక్‌లో అందంగా కనిపిస్తారు. అయితే కొందరు బీట్‌రూట్ ముక్కలను కూడా తింటారు. ఇలా తినలేని వారు బీట్‌రూట్ జ్యూస్ చేసి తాగుతుంటారు. అయితే ఎక్కువ మంది ఈ బీట్‌రూట్‌ను మాత్రమే తింటారు. కానీ ఈ ఆకులను అసలు పట్టించుకోరు. బీట్‌రూట్ కంటే అందులోని ఆకుల్లోనే పోషకాలు ఎక్కువగా ఉంటాయట. ఈ ఆకులను తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో ఖనిజాలు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి బాగా సహాయపడతాయి. బీట్‌రూట్ కంటే వాటి ఆకులను తినడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. ఇందులోని నైట్రిక్ ఆక్సైడ్ రక్తపోటును అదుపులో ఉంచడంలో బాగా సహాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉండే గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. కాబట్టి ఈ ఆకులను వేస్ట్ అని పారేయకుండా వండుకుని తినడం ఆరోగ్యానికి మంచిది. దీనివల్ల కేవలం రక్తపోటు అనే కాకుండా శరీరానికి రక్తం కూడా అధిక మొత్తంలో ఎక్కుతుంది. దీంతో రక్తహీనత సమస్య కూడా రాదు. ఈ ఆకుల్లోని పోషకాలు శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా ఉండటంలో కాపాడుతుంది. డెంగీ, జ్వరం, జలుబు వంటివి రాకుండా ఈ బీట్‌రూట్ ఆకులు కాపాడటంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. ఎక్కువగా సీజనల్ ఫీవర్ బారిన పడకుండా ఉంటారు. ఇమ్యూనిటీ పవర్ ఉంటే ఎలాంటి వ్యాధులు వచ్చిన కూడా తట్టుకునే శక్తి ఉంటుంది. భవిష్యత్తులో రాకుండా ఉండాలంటే తప్పకుండా బీట్‌రూట్ ఆకులను తినాలి. అప్పుడే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రాకుండా ఆరోగ్యంగా ఉంటారు. బీట్‌రూట్ తిన్నా, జ్యూస్ తాగిన చర్మం మెరుస్తుంది. అదే ఈ ఆకులను తిన్నా కూడా చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.

చలికాలంలో పిల్లలకు ఈ ఫుడ్ పెడితే.. అనారోగ్య సమస్యలన్నీ పరార్

తల్లిదండ్రులు పిల్లలను చిన్నప్పటి నుంచి ఎంతో జాగ్రత్తగా చూసుకుంటారు. ఒక్క క్షణం కూడా వాళ్లను వదిలిపెట్టకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటారు. పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకున్న సరే.. వాళ్లకి ఏదో ఒకటి అవుతుంది. పిల్లలకు ఐదేళ్లు వచ్చే వరకు తల్లిదండ్రులు కంటికి రెప్పలా కాపాడుకోవాలి. అయితే సీజన్ మారే కొలది పిల్లలకు అనారోగ్య సమస్యలు వస్తాయి. చలికాలంలో సాధారణంగా మనమే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటాం. అలాంటిది పిల్లలు తట్టుకోవడం చాలా కష్టం. ముఖ్యంగా అప్పుడే పుట్టిన పిల్లలు అయితే చెప్పక్కర్లేదు. వీరి చర్మం చాలా లేతగా ఉంటుంది. చలికి, వేడికి అంతగా తట్టుకోలేరు. కాబట్టి ఈ సీజన్‌లో పిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా పిల్లల ఆహార విషయంలో అయితే అసలు అజాగ్రత్తగా ఉండకూడదు. చలికాలంలో పిల్లలకు పెట్టే ఫుడ్ బట్టి వారు చలికి తట్టుకోగలరు. శనగపిండితో తయారు చేసే లాప్సీని పిల్లలకు పెడితే వారి శరీరానికి వెచ్చగా తగులుతుంది. అలాగే జీర్ణ క్రియకు ఆరోగ్యంగా ఉండటంతో పాటు రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. మరి ల్యాప్సీ రెసిపీ చేయడం ఎలాగో ఈ స్టోరీలో చూద్దాం. పిల్లల ఆరోగ్యానికి ఉపయోగపడే ల్యాప్సీ రెసిపీని తయారు చేయాలంటే టేబుల్ స్పూన్ నెయ్యి, శనగ పిండి, బెల్లం, చిటికెడు రాక్ సాల్ట్, యాలకుల పొడి తీసుకోవాలి. ముందుగా గ్యాస్‌పై పాన్ ఉంచాలి. ఆ తర్వాత అందులో నెయ్యి వేసి.. శనగపిండి వేసి వేయించాలి. శనగపిండి రంగు మారే వరకు దాన్ని వేయించాలి. ఇలా వేయించిన తర్వాత అందులో బెల్లం వేయాలి. ఈ రెండు బాగా కలిసిన తర్వాత కొద్దిగా నీరు వేస్తూ కలపాలి. ఆ మిశ్రమానికి సరిపడా నీరు వేస్తూ లాప్సీ రెసిపీని కలపాలి. చివరిగా ఉప్పు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ ల్యాప్సీ బాగా దగ్గరగా అయిన తర్వాత ఒక పాత్రలోకి తీసుకుని పిల్లలకు పెట్టాలి. ఇలా రోజూ తయారు చేసి పిల్లలకు పెట్టడం వల్ల వారు చలికాలంలో ఆరోగ్యంగా ఉంటారు. విపరీతమైన చలిని కూడా పిల్లలు తట్టుకుంటారు. అయితే మీ పిల్లలు తినే తీపి బట్టి చేసుకోవాలి. ఎక్కువ తీపిగా చేయకూడదు. దీన్ని పంచదారతో కూడా చేయవచ్చు. కానీ ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదు. కాబట్టి పిల్లలకు చేసే ఏ పదార్థం అయిన బెల్లంతో చేయడమే అలవాటు చేయండి. శనగ పిండి, బెల్లంలో ఉండే పోషకాలు పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి బాగా ఉపయోగపడుతుంది.

ఈ ఆకుకూరను తినకపోతే.. ఆరోగ్య ప్రయోజనాలు మిస్ చేసుకున్నట్లే!

ఆకు కూరలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటిని డైలీ తినడం వల్ల సగం అనారోగ్య సమస్యల నుంచి తప్పించుకోవచ్చు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఈ ఆకు కూరల్లో ఫైబర్, పొటాషియం, కాల్షియం, ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, జింక్, విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఎలాంటి అనారోగ్య సమస్యలు దరి చేరనివ్వకుండా కాపాడతాయి. అయితే ఈ రోజుల్లో చాలా మంది పెద్దగా ఆకు కూరలు తినడం లేదు. బయట దొరికే ఫాస్ట్‌ఫుడ్ తినడానికి ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ఆరోగ్యానికి మేలు చేసే ఫుడ్ కంటే అనారోగ్యానికి మేలు చేసే ఫుడ్ తింటున్నారు. దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు. అయితే ఏ సీజన్‌లో అయిన మార్కెట్లో లభ్యమయ్యే మెంతి కూరను చాలా మంది తక్కువగా తింటారు. అసలు దీన్ని డైట్‌లో యాడ్ చేసుకోరు. మెంతికూరలో పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. వారానికి ఒకసారి అయిన మెంతికూర తినడం వల్ల శరీరానికి కలిగే

ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో చూద్దాం. మెంతి కూర అనేది మార్కెట్లో ఈజీగా లభిస్తుంది. దీనిని పప్పు లేదా కూరలో వండుకుని తినడం వల్ల అందులోని ప్రయోజనాలు శరీరానికి అందుతాయి. మెంతి కూరలో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. దీనివల్ల కడుపు నిండినట్లుగా అనిపించడంతో పాటు మలబద్ధకం, జీర్ణ సమస్యలు, కడుపు ఉబ్బరం, కడుపులో మంట, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. ఈ మెంతి కూరను తినడం వల్ల ఆరోగ్యంగా బరువు కూడా తగ్గుతారు. ఈ మెంతి కూర మధుమేహం ఉన్నవారికి బాగా సాయపడుతుంది. ఇందులోని పోషకాలు టైప్ 2 డయాబెటిస్ నుంచి విముక్తి చేస్తుంది. అలాగే శరీరంలో ఉండే విష పదార్థాలను బయటకు పంపించే విధంగా మెంతి కూర పనిచేస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. చర్మంపై ముడతల రాకుండా యంగ్ లుక్‌లో ఉండేలా చేస్తుంది. ముఖ్యంగా మహిళలకు బాగా ఉపయోగపడుతుంది. పీరియడ్స్ నొప్పితో బాధపడుతున్న వారికి మంచి ఔషధం. మెంతి కూరను తినడం వల్ల నెలసరి నొప్పులు, కడుపు తిమ్మిరి వంటి సమస్యల నుంచి విముక్తి కలిగిస్తుంది. ఇందులోని పోషక గుణాలు గుండె పోటు, రక్తపోటు వంటి సమస్యల నుంచి కూడా విముక్తి కలిగించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. అయితే మార్కెట్లో ఆకు కూరల్లో రసాయనాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి అంత మంచివి కాదు. కాబట్టి ఈ మెంతి కూరను ఇంట్లోనే పెంచుకోండి. మెంతి గింజలను ఇంటి పెరట్లో నాటితే దాదాపుగా ఒక 20 రోజుల్లో మెంతి కూర అవుతుంది. వీటిని ఎక్కువగా తిన్నా కూడా ఆరోగ్యానికి మంచిదే. అయితే కేవలం మెంతి కూరనే కాకుండా మెంతి గింజలతో పౌడర్ చేసుకుని ఆ వాటర్ తాగిన కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. పక్షవాతం, కాలేయ ఆరోగ్యం, పిత్తాశయం వంటి సమస్యల నుంచి కూడా విముక్తి చెందుతారు.

ఇలా ఊసిరిని తింటే.. చెప్పలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలు

ఉసిరి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. తినడానికి రుచిగా ఉండే ఉసిరిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. ఇందులో ఎక్కువగా విటమిన్ సి ఉంటుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఉసిరిలో ఎక్కువగా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కడుపులో మంటను తగ్గించడంతో పాటు రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. అయితే ఈ ఉసిరి సీజనల్‌గా మాత్రమే లభిస్తుంది. చాలా మంది దీన్ని నీటిలో ఊరబెట్టి తింటారు. అయితే ఉసిరిని కేవలం నీటిలోనే కాకుండా తేనెలో కూడా ఊరబెట్టి తింటే ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట తేనెలో నానబెట్టిన ఉసిరిని ఉదయం పూట తింటే దీర్ఘకాలికంగా బాధపడుతున్న అనారోగ్య సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. జుట్టు ఆరోగ్యంగా.. ఉసిరి జుట్టు పెరగడానికి బాగా ఉపయోగపడుతుంది. ఇందులోని పోషకాలు జుట్టు రాలిపోకుండా చేస్తాయి. అయితే బాగా ఎక్కువగా జుట్టు రాలిపోతుంటే.. తేనెలో ఉసిరిని నానబెట్టి తినాలి. ఇలా డైలీ చేయడం వల్ల ఈ సమస్య నుంచి విముక్తి చెందుతారు. జుట్టు కూడా బలంగా, దృఢంగా పెరుగుతుంది. ఆస్తమా నుంచి ఉపశమనం.. ఆస్తమాతో బాగా ఇబ్బంది పడేవారు ఉసిరికాయలో తేనెను కలిపి తినాలి. ఇలా తినడం వల్ల బ్రోన్కైటిస్, ఇతర శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇందులో పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఊపిరితిత్తుల నుంచి విషాన్ని తొలగించడంలో బాగా సహాయపడతాయి. గుండె ఆరోగ్యంగా ఉండేలా.. ఉసిరిని, తేనెను కలిపి తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులోని పోషకాలు శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను బయటకు నెట్టవేస్తుంది. దీనివల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అలాగే రక్తపోటును కూడా నియంత్రిస్తుంది. రక్తపోటు అదుపులో ఉండటం వల్ల గుండె ప్రమాదాలు తగ్గుతాయి. జలుబు నుంచి విముక్తి... దీర్ఘకాలికంగా జలుబుతో బాధపడుతున్నట్లయితే ఉసిరిని ఇలా తినడం మంచిది.

ప్రయోజనాలను అందించే రెయిన్‌బో డైట్

రంగులను ఎవరు ఇష్టపడరు చెప్పండి. గోడపై అందమైన శక్తివంతమైన పెయింటింగ్ మీ ఇంట్లో ఉన్నాయా? అయితే మీ ఇల్లు ఓ అందమైన బృందావనం అనుకోండి. జీవితంలో రంగులను జోడించడం ఎప్పుడు కూడా ఆశావాద దృక్పథాన్ని జోడించినట్టే అవుతుంది. మరి ఇంట్లో మాత్రమే కాదు మీ మీ భోజనంలో కూడా దీన్ని ఉపయోగించవచ్చు. మరి ఎలా ఉపయోగించాలి అనుకుంటున్నారా? ఇక రెయిన్‌బోలు అందాన్ని చూపిస్తూ ప్రజలను విస్మయానికి గురిచేస్తుంటాయి కదా. ఫిట్‌నెస్ ప్రపంచంలో, పండ్లు, కూరగాయలలో కూడా ఓ అందమైన ఇంద్రధనస్సు దాగి ఉంది. రెయిన్‌బో డైట్ అనేది ఇటీవల ప్రచారంలో ఉన్న కొత్త పదం. అయితే దీని గురించే మనం తెలుసుకుందాం. రంగు రంగుల పండ్లు కూరగాయలు ఆరోగ్యాన్ని అందంగా మారుస్తాయి. ఎందుకంటే వాటిలో ఫైటోన్యూట్రియెంట్లు ఉంటాయి. మొక్కలకు మంచి రంగులు ఉంటాయి. వాటి విలక్షణమైన రుచి సువాసనలను అందించే సమ్మేళనాలు కూడా ఉంటాయి. ఫైటోన్యూట్రియెంట్లు మొక్క రోగనిరోధక శక్తిని బలపరుస్తాయి. వ్యాధి, అధిక ఎండ ల నుంచి మొక్కను రక్షిస్తాయి. అయితే మానవులు మొక్కల ఆహారాన్ని తిన్నప్పుడు, ఫైటోన్యూట్రియెంట్లు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి మనలను కూడా రక్షిస్తాయి. ఫైటోన్యూట్రియెంట్లు శక్తివంతమైన క్యాన్సర్ వ్యతిరేక, గుండె జబ్బుల వ్యతిరేక ప్రభావాలను కలిగి ఉంటాయి. మీ భోజనంలో రంగు రంగుల శ్రేణిని చేర్చడం ద్వారా, మీ ప్లేట్ సౌందర్య ఆకర్షణను మెరుగుపరచడమే కాకుండా మీ ఆహారంలో పోషక ప్రయోజనాలను కూడా పెంచిన వారు అవుతారు. ఇక ఈ రెయిన్‌బో డైట్ అనేది పండ్లు, కూరగాయలలోని వివిధ రంగులు వివిధ పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలను సూచిస్తుంది. ఈ రెయిన్ బో డైట్ లో ఎలాంటి ఆహారాలు ఉన్నాయో చూసేద్దాం. ఎరుపు: టొమాటోలు, స్ట్రాబెర్రీలు, రెడ్ బెల్ పెప్పర్స్ వంటి ఆహారాలలో లైకోపీన్, ఆంథోసైనిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. ఈ సమ్మేళనాలు కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో సహాయపడతాయి. పసుపు: నారింజ పసుపు క్యారెట్లు, చిలకడదుంపలలో బీటా-కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది శరీరం విటమిన్ ఎగా మారుతుంది. ఆరోగ్యకరమైన దృష్టి, చర్మం, రోగనిరోధక పనితీరును నిర్వహించడానికి కీలకం. ఆకుపచ్చ: బచ్చలికూర, కాలే, బ్రోకలీ వంటి ఆకుకూరలు విటమిన్లు సి, కె, ఫోలేట్, అలాగే కాల్షియం, ఐరన్ వంటి ఖనిజాలతో నిండి ఉంటాయి. ఈ ఆహారాలు ఎముకల ఆరోగ్యానికి తోడ్పడతాయి. వాపును తగ్గిస్తాయి. బ్లూ, పర్పుల్: బ్లూబెర్రీస్, వంకాయలు, ఊదా ద్రాక్షలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ఆంథోసైనిన్లు మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. తెలుపు: వెల్లుల్లి, ఉల్లిపాయలు, కాలీఫ్లవర్ వంటి తెలుపు, గోధుమ రంగు ఆహారాలు అల్లిసిన్, ఇతర సమ్మేళనాలను కలిగి ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో , గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. పెరుగు లేదా స్మూతీకి బెర్రీలను యాడ్ చేస్తే మరింత మంచిది. మీ ఆమ్లెట్‌లో బచ్చలికూరను చేర్చడం ద్వారా కూడా మంచి ప్రయోజనాలు పొందవచ్చు. మీ సలాడ్‌లో భాగంగా బెల్ పెప్పర్స్, క్యారెట్లు, ముల్లంగి వంటి వివిధ రకాల రంగురంగుల కూరగాయలతో ఆకు కూరలను యాడ్ చేసేయండి. క్యారెట్ స్టిక్స్, దోసకాయ ముక్కలు మొదలైన రంగురంగుల స్నాక్స్‌ను ఎంచుకోండి.

షుగర్ ఉన్నవారు ఖర్జూరం తినవచ్చా?

ఖర్జూరంలో పోషకాలు అధికంగా ఉంటాయి. చాలామంది ఖర్జూరం ఇష్టంగా తింటారు. అయితే డయాబెటిస్ ఉన్నవారు మితంగా తింటేనే మంచిది. ఖర్జూరంలో ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, జింక్, విటమిన్లు ఎ, కె, బి-కాంప్లెక్స్ విటమిన్ లు సమృద్ధిగా ఉంటాయి. ఖర్జూరంలో మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉండటం వల్ల రక్తపోటును నియంత్రించడంలో తోడ్పడుతుంది. డయాబెటిస్‌తో బాధపడేవారు రోజూ 2 లేదా 3 ఖర్జూరాలను తింటే రక్తపోటు అదుపులో ఉంటుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఖర్జూరంలోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఖర్జూరం తియ్యగా, కొలెస్ట్రాల్ లేకుండా తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ను కలిగి ఉంటుంది. కాబట్టి ఖర్జూరం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచదు. ఖర్జూరాలు తియ్యగా ఉన్నప్పటికీ షుగర్ ఉన్నవారు తినొచ్చు అంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఖర్జూరంలో గ్లైసెమిక్ ఇండెక్స్ 43 నుంచి 55 శాతం వరకూ ఉంటుంది. కాబట్టి, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు త్వరగా పెరగవు.

అందుకే, వీటిని తినొచ్చు. ఇందులోని ఫైబర్ కంటెంట్ షుగర్ వారికి హెల్ప్ చేస్తుంది. ఖర్జూరంలోని ఫైబర్ రక్తంలో చక్కెరను నెమ్మదిగా గ్రహించి రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా చేస్తుంది. దీంతో బరువు పెరిగే ప్రమాదం ఉండదు. ఖర్జూరాల్లోని కాల్షియంతో పాటు మినరల్స్ ఎముకల దృఢత్వాన్ని మెరుగుపరుస్తాయి.

ఇందులో ఉండే విటమిన్ సీ, ఏ, ఈ సహా ఇతర విటమిన్లు కళ్లు, రక్తం, జట్టుకు మేలు చేస్తాయి. రక్తంలో హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచగలదు. శరీరంలో వాపు, మంట తగ్గేందుకు ఖర్జూరాలు తోడ్పడతాయి. రోగ నిరోధక శక్తని

కూడా ఖర్జూరాలు పెంచగలవు. అందుకే ప్రతీ రోజూ వీటిని తప్పక తినమని నిపుణులు సూచిస్తున్నారు. అతిగా తింటే ఖర్జూరాల్లోని కార్బ్స్ వల్ల దుష్ప్రభావం పడే అవకాశం ఉంటుంది. అందుకే డయాబెటిస్?తో బాధపడే వారు రోజుకు 2 ఖర్జూరాలు తీసుకోవడం ఉత్తమం. అతిగా తీసుకోవద్దు. అయితే, వీటిని తినే ముందు డాక్టర్‌ని సంప్రదించాలి. వారిచ్చే సలహాల ప్రకారమే ఈ డేట్స్‌ని తినడం మంచిది.

సినిమా

షేప్ సెట్ చేసుడు కూడా తెలుసంటోన్న మెకానిక్ రాకీ..

హైప్ పెంచేస్తున్న విశ్వక్‌సేన్ రిలీజ్ ట్రైలర్

టాలీవుడ్ యాక్టర్ విశ్వక్‌సేన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం మెకానిక్ రాకీ (%వీవఎష్ణుఅఅఎ =శీఎనఎ%). విశ్వక్ సేన్ 10 (%ఖూ% 10)గా తెరకెక్కుతోన్న ఈ మూవీకి రవితేజ ముళ్లపూడి (డెబ్యూ) దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. నవంబర్ 22న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలవుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే ట్రైలర్‌ను విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా రిలీజ్ ట్రైలర్ లాంచ్ చేశారు. అతన్ని తక్కువ అంచనా వేయొద్దు.. వాడు మెకానిక్.. ఇంజినీర్ కాదు.. ప్రపంచాన్ని కొంచెం చూసి ఉంటాడు.. అంటూ విశ్వక్ సేన్ క్యారెక్టరైజేషన్ ఎలివేట్ చేసే సన్నివేశాలతో సాగుతున్న రిలీజ్ ట్రైలర్ సినిమాపై హైప్ పెంచేస్తుంది. మనకు షేపవుట్ చేసుడే కాదు.. షేప్ సెట్ చేసుడు కూడా తెలుసంటున్నాడు మెకానిక్ రాకీ. ఇప్పటికే లాంచ్ చేసిన గుల్లెడు గుల్లెడు సాంగ్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండగా.. నరేశ్, వైవా హర్ష, హర్షవర్ధన్, రఘురామ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి తెరకెక్కిస్తున్నారు.

సైకిల్ తోసుకుంటూ వెళ్తున్న రామ్ పోతినేని

ఈ ఏడాది టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటించిన డబుల్‌ఇస్మార్ట్ భారీ అంచనాల మధ్య విడుదలై డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. దీంతో ఈ సారి రూటు మార్చి సరికొత్త కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈ మూవీ పూజా కార్యక్రమాన్ని నవంబర్ 21న నిర్వహిస్తున్నట్టు తెలియజేస్తూ.. మూవీ లవర్స్ కోసం ప్రీ లుక్ విడుదల చేశారు మేకర్స్. తాజా..కొత్త.. ఇదివరకెన్నడూ చెప్పనిది.. అంటూ సైకిల్‌ను తోసుకుంటూ వెళ్తున్న స్టిల్ షేర్ చేశారు మేకర్స్. సూపర్ టాలెంటెడ్ మహేశ్ బాబుతో పనిచేసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నానంటూ ట్వీట్ చేశాడు రామ్. కొంతకాలంగా యాక్షన్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన రామ్ ఈ సారి మాత్రం ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే కథతో రాబోతున్నాడని అర్థమవుతోంది. ఇంతకీ రామ్ కోసం మహేశ్ బాబు ఎలాంటి కథ రెడీ చేశాడనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కించనుందని తెలుస్తోంది. ఇంతకీ ఇందులో రామ్‌కు జోడీగా ఎవరు కనిపించబోతున్నారన్నది తెలియాల్సి ఉంది.

ఆ తేదీనే బచ్చలమల్లి.. అల్లరి నరేశ్ రిలీజ్ లుక్ వచ్చేసింది

అల్లరి నరేశ్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ బచ్చలమల్లి సుబ్బు మంగాదేవి దర్శకత్వంలో రూరల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుదల తేదీపై మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ చిత్రం క్రిస్మస్ సెలబ్రేషన్స్‌లో భాగంగా డిసెంబర్ 20న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. అల్లరి నరేశ్ సిగరెట్ తాగుతూ సీరియస్ మూడ్‌లో ఉన్న స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. ముందుగా ఇదే తేదీన నాగచైతన్య నటిస్తోన్న తండేల్ విడుదల కావాల్సి ఉండగా.. వాయిదా వేస్తూ ఫిబ్రవరి 7న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. మొత్తానికి తండేల్ తేదీన వస్తోన్న బచ్చలమల్లి సినిమాను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. రాబోతున్న ఈ మూవీలో అమృతా అయ్యర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హాస్యా మూవీస్ బ్యానర్‌పై రాజేశ్ దండా, బాలాజీ గుప్తా సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నాడు. రావు రమేశ్, హరితేజ, ప్రవీణ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

సంక్రాంతికి వస్తున్నాం..

థియేటర్లలోకి వచ్చే టైం చెప్తామంటున్న వెంకటేశ్ టీం

టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ నటిస్తోన్న తాజా చిత్రం సంక్రాంతికి వస్తున్నాం ఎఫ్2, ఎఫ్3 సినిమాల తర్వాత మరోసారి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తన్నాడు. %ఎవఅఎఎ ూఅఅశ్రీ% 3గా వస్తోన్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన ఈ మూవీ టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో వెంకటేశ్ లుంగీ ధరించి సీరియస్‌గా తుపాకీ పట్టుకుని ఉండగా.. ఓ వైపు ఐశ్వర్య రాజేశ్ చీరలో.. మరోవైపు మీనాక్షి చౌదరి మోడ్రన్ అవతార్‌లో కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని 2025లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుండగా.. రేపు ప్రెస్‌మీట్‌లో విడుదల తేదీని ప్రకటిస్తామని తెలియజేశారు మేకర్స్. భారీ బడ్జెట్‌తో కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే , ప్రముఖ తమిళ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.



పుష్ప 2 ది రూల్ రిలీజ్ ఆన్ ది వే

తెలుగు ప్రేక్షకులకు బ్యాడ్ న్యూస్..!

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ కాంపౌండ్ నుంచి త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న పాన్ ఇండియా చిత్రం పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాంచైజీ మూవీని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. ఈ నేపథ్యంలో ప్రీక్వెల్ పుష్ప ది రైజ్ నవంబర్ 22న రీరిలీజ్‌కు రెడీ అవుతోంది. అయితే ఇందులో ఓ ట్విస్ట్ ఇస్తూ తెలుగు ప్రేక్షకులకు నిరాశ కలిగించే వార్త బయటకు వచ్చింది. రీరిలీజ్ కేవలం హిందీలో మాత్రం ఉండబోతుందట. ప్రస్తుతానికి తెలుగు వెర్షన్‌ను విడుదల చేసే ప్లాన్ ఏం లేదని ఫిలిం నగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. సీక్వెల్‌కు ముందు ప్రీక్వెల్‌ను మరోసారి బిగ్ స్క్రీన్స్‌పై వీక్షించాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు నిరాశనే మిగిల్చింది. ఈ నేపథ్యంలో ఒరిజినల్ వెర్షన్‌ను కూడా రీరిలీజ్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు మూవీ లవర్స్. సీక్వెల్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా సందడి చేయనుండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు

-మొదటిపేజీ తరువాయి

నెరవేరుస్తున్నామని తెలిపారు. రాత్రికి రాత్రి ఏదీ జరిగిపోదన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్‌పైకి వెళ్లిందన్నారు. కీలక సమయంలో ప్రజలు ఘన విజయం అందించారని చెప్పారు. ఢిల్లీలో పరపతి పెరిగిందని.. కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందన్నారు. 64 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ.4వేలకు పెంచామని చెప్పారు. విజయవాడ వరదల సమయంలో సీఎం సహాయనిధికి రూ.500 కోట్లు విరాళంగా వచ్చాయన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు శాపాలుగా మారాయన్నారు. ఎంత తవ్వితే అన్ని తప్పులు బయటపడుతున్నాయన్నారు. వైసీపీ అప్పులతో ఏపీ వెంటిలేటర్‌పైకి వెళ్లిందని విమర్శించారు. వైసీపీ పాలనలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని.. అప్పులపై లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని అన్నారు. ఆ బాధ్యత నాపై ఉంది...

"వైసీపీ పాలనలో నా కుటుంబంపై ఆరోపణలు చేశారు. అధికారం కొత్త కాదు.. కేంద్ర రాజకీయాలు నాకు కొత్త కాదు. రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో సంక్షేమం మొదలుపెట్టాం. రూ.30 తో మొదలైన పెన్షన్... ఇప్పుడు రూ.4 వేలు చేశాం" అని అన్నారు. పేదల కోసం అనేక సంస్కరణలు, పథకాలు తీసుకొచ్చామని వెల్లడించారు. సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఘనత టీడీపీదే అని అన్నారు. పేదలకు పక్కా ఇళ్లు నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. టీడీపీ పాలనలో 120 సంక్షేమ పథకాలు ప్రారంభించామని తెలిపారు. ఏపీలో సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం తనకు ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 150 రోజులు పూర్తి అయ్యిందని.. 150 రోజుల్లో తమ ప్రభుత్వం చేసిన పనులు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతిక్షణం ప్రజల కోసమే పరితపిస్తా అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

వైసీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసిందని, అయితే చెత్తను మాత్రం ఎత్తలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. తాము చెత్త పన్నును రద్దు చేశామని... చెత్తను తీయిస్తున్నామని చెప్పారు. అమరావతి కొనసాగి ఉంటే రాష్ట్రానికి ఆదాయం వచ్చేదని అన్నారు. అమరావతికి పూర్వవైభవం తీసుకొస్తామని చెప్పారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

రోడ్లపై గుంతలు పూడ్చడానికి రూ. 860 కోట్లు విడుదల చేశామని సీఎం తెలిపారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని



రోడ్లను తయారుచేస్తామని చెప్పారు. రూ. 75 వేల కోట్లతో రాష్ట్రంలో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని తెలిపారు. రూ. 30 నుంచి 40 వేల కోట్ల పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. అమరావతి రైల్వే లైన్ కు కేంద్రం సహకరించిందని తెలిపారు.

సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు...

ఇప్పటికే రాష్ట్రంలో 101 అన్నా క్యాంటీన్‌లు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని సీఎం తెలిపారు. బెజవాడలో వరద సమయంలో రూ.500 కోట్ల విరాళాలు వచ్చాయని.. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు కూడా స్పందించారన్నారు. ఏపీలో బుక్ చేసుకున్న వారందరికీ గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం చెత్త పన్ను వేసింది కానీ.. చెత్త ఎత్తలేదని విమర్శించారు. ఏపీలో 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పెరుకుపోయిందని తెలిపారు. "మేం చెత్తపన్ను రద్దు చేశాం.. చెత్తను తీయిస్తున్నాం" అని తెలిపారు.

అమరావతి కొనసాగి ఉంటే రాష్ట్రానికి ఆదాయం వచ్చేదని.. అయినా కూడా అమరావతికి పూర్వవైభవం తీసుకువస్తామని స్పష్టం చేశారు. పెట్టుబడులు ఆకర్షించడానికి చేయాల్సిన పనులు చేస్తున్నామన్నారు. వైసీపీ పాలనలో రోడ్లన్నీ గుంతలు పెట్టి వెళ్లారని మండిపడ్డారు. గ్రామాల్లో ఉండాలంటే ప్రజలకు కూడా విరక్తి పుట్టే పరిస్థితి వచ్చిందన్నారు. రోడ్ల గుంతలు పూడ్చడానికి రూ.860 కోట్లు విడుదల చేశామన్నారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు తయారుచేస్తామని వెల్లడించారు. రోడ్ల నిర్మాణానికి వినూత్న ఆలోచనలతో ముందుకెళ్తున్నామన్నారు. రూ.75 వేల కోట్లతో ఏపీలో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని.. రూ.30 నుంచి 40 వేల కోట్ల పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. అమరావతి రైల్వే లైన్‌కు కూడా కేంద్రం సహకరించిందని చెప్పుకొచ్చారు.

వారి జోలికొచ్చారో ఖబద్దార్...

ఇప్పటికే మెగా డీఎస్సీ ప్రకటించామని.. పరిశ్రమల కోసం 25 పాలసీలు తీసుకొచ్చామన్నారు. ఏపీలో రూ.85 వేల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఎన్‌టీపీసీ, జెన్‌కో జాయింట్ వెంచర్‌తో విశాఖలో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నారని.. రూ.65 వేల కోట్ల పెట్టుబడులతో రిలయన్స్ బయోగ్యాస్ రాబోతోందన్నారు. రిలయన్స్ బయోగ్యాస్‌తో రెండున్నర లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. కరుడుగట్టిన నేరస్తులకు ఏపీలో స్థానం లేదన్నారు. ఆడబిడ్డల జోలికి వస్తే ఏం చేయాలో అది చేస్తామని.. ఆడబిడ్డల జోలికి వస్తే ఖబద్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వల్లే అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని.. నేరాలు చేస్తే తాట తీస్తామని, దోషులకు శిక్షల విషయంలో రాజీలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

బెల్టు షాపు పెడితే.. బెల్టు తీస్తా: చంద్రబాబు మాస్ వార్నింగ్ మద్యం అమ్మకాలు పారదర్శకంగా ఉండాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేవలం వైన్ షాపుల ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలని చెప్పారు. ఎవరైనా బెల్టు షాపులు పెడితే... వారి బెల్టు తీస్తామని మాస్ వార్నింగ్ ఇచ్చారు. బెల్టు షాపులు లేకుండా స్థానిక ఎమ్మెల్యేలు చూసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానని హెచ్చరించారు. అమ్మాయిలు, మహిళలపై సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెడితే అదే వారికి ఆఖరి రోజు అన్నారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

నాలుగు దశాబ్దాలుగా ప్రజలు తనను ఆదరించారని... ఎక్కువసార్లు ప్రజలు తనను సీఎం చేశారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో తనను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని... జైలుకు కూడా పంపించారని అన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా తాను ప్రజల కోసమే పని చేశానని చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని అన్నారు. కీలక సమయంలో ప్రజలు తమకు ఘన విజయం అందించారని చెప్పారు. కేంద్రం అన్ని విధాలుగా సాయం చేస్తోందని చెప్పారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని అన్నారు.

అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ. 4 వేలకు పెంచామని చంద్రబాబు చెప్పారు. 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. వైసీపీ పాలనలో రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. అప్పులను లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని చెప్పారు. పేదలకు పక్కా ఇళ్లను నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందని అన్నారు.

మంచి నీటి సమస్యను తీర్చే బాధ్యత తనదే

-మొదటిపేజీ తరువాయి

పూర్తిగా విశ్వసిస్తున్నట్లు చెప్పారు.

మంచినీటి సమస్యను తీర్చే బాధ్యత నాదే

రాష్ట్రంలో మంచినీటి సమస్యను తీర్చే బాధ్యత తనదేనని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. రక్షిత మంచి నీరు ప్రతి ఒక్కరి హక్కు అన్నారు. జలజీవన్ మిషన్‌పై ప్రశ్నోత్తరాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పారు. జలజీవన్ మిషన్ అమలులో ఏపీ దేశానికే తలమానికంగా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. కలుషిత నీరు అనే మాట వినపడకుండా చేస్తామని, కిడ్నీ సమస్యలు తగ్గిస్తామన్నారు. పాడైన ఆర్వో ప్లాంట్లను పునరుద్ధరిస్తామన్నారు.

వరుస దోపిడీలు, అరాచకాలే వైఎస్సార్‌సీపీ సర్కారు నుంచి కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇంతటి విపత్కర పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సమర్థ నాయకుడు సీఎం చంద్రబాబు అని కితాబిచ్చారు. కూటమి ప్రభుత్వం 150 రోజుల ప్రగతిపై శాసనసభలో జరిగిన చర్చలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. చంద్రబాబు సమర్థ నాయకత్వంలో రాష్ట్రం త్వరలోనే ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని పవన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

డొక్కా సీతమ్మ పేరు పెట్టటం అభినందనీయం

గత ప్రభుత్వంలో జగన్ పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆస్తుల పత్రాలపై బొమ్మలు పెట్టుకున్నారని పవన్ విమర్శించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టటం అభినందనీయమని తెలిపారు. సామాజిక మాధ్యమాల విషయంలో అసభ్యకరమైన పోస్టుల విషయంలోనూ కఠినంగా వ్యవహరించారని అన్నారు. గత ప్రభుత్వంలో వైఎస్సార్?సీపీ కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలపైనా అసభ్యకరమైన పోస్టులు పెట్టారని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియా యాక్టివిస్టులమని చెప్పుకునే గూండాలకు గట్టి హెచ్చరిక చేసిన సీఎం, హోం మంత్రికి పవన్ ధన్యవాదాలు తెలిపారు. ఇసుక, బెల్టు దుకాణాలు ఇతర అంశాలపై సీఎం ఆశయాలను నెరవేర్చేలా మంత్రులంతా పనిచేస్తామని హామీ ఇస్తున్నామని పవన్ కల్యాణ్ అన్నారు.

గత ప్రభుత్వం ఫిల్టర్ బెడ్లు కూడా మార్చలేదు: రక్షిత మంచినీరు పొందటం ప్రజల ప్రాథమిక హక్కు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. జలజీవన్ మిషన్?పై సభ్యులు అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం సమాధానం ఇచ్చారు. నిర్దేశిత సమయంలోనే రాష్ట్రవ్యాప్తంగా రక్షిత తాగునీటిని అందించేలా కార్యాచరణ చేపడతామని వెల్లడించారు. రక్షిత తాగునీటి సరఫరా కోసం గత ప్రభుత్వం కనీసం ఫిల్టర్ బెడ్లు కూడా మార్చలేదని అన్నారు. కేంద్రం అమలు చేస్తున్న జలజీవన్ మిషన్?ను రాష్ట్రంలో విస్తృత పరుస్తామని తెలిపారు. అధికారులు కట్టుదిట్టంగా జలజీవన్ మిషన్ పథకాన్ని అమలు చేసేలా కార్యాచరణ చేపట్టాల్సిందిగా సూచించారు. కలుషిత నీరు తాగటం వల్ల ఉద్దానం, ప్రకాశం జిల్లా, ఎన్టీఆర్ ఎగువ ప్రాంతాల్లోని ప్రజలు కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్న పరిస్థితులు ఉన్నాయని పవన్ కల్యాణ్ తెలిపారు. జలజీవన్ మిషన్ పథకం వినియోగించుకోవటంలో రాష్ట్రం అగ్రస్థానంలో నిలవాలని అన్నారు. 2027 వరకూ జలజీవన్ మిషన్ పథకాన్ని కేంద్రం పొడిగించిందని గడువులోగా దీన్ని సమర్థంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలకు తాగునీరు అందించాలన్న సంకల్పం అందరిలోనూ ఉండాలని అన్నారు.

మెగా సిటీతో మారనున్న రూపురేఖలు

గుంటూరు: కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత అమరావతికి మంచి రోజులు వచ్చాయి. ఇప్పటికే కీలక ప్రాజెక్టులు మంజూరు అయ్యాయి. వాటికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మెగా సిటీని అభివృద్ధి చేయాలని ప్లాన్ చేస్తోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్థికంగా ఎదగడానికి వడివడిగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే అమరావతిపై ఫోకస్ పెట్టిన కూటమి ప్రభుత్వం.. తాజాగా మెగా సిటీని నిర్మించడానికి ప్లాన్ చేస్తోంది. 4 కీలక నగరాలతో మెగా సిటీని అభివృద్ధి చేయనుంది. "విజయవాడ, మంగళగిరి, అమరావతి, గుంటూరు" నగరాలను విలీనం చేయాలని యోచిస్తోంది. ఇదే జరిగితే.. ఈ నగరాల చుట్టూ ఉన్న భూముల ధరలు విపరీతంగా పెరగనున్నాయి.ఆర్థిక అవృద్ధికి రియల్ ఎస్టేట్ కీలకమని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటునందించేందుకు.. రియల్ ఎస్టేట్ రంగంలో సడలింపులు ఇచ్చే యోచనలో ఉంది. ముఖ్యంగా లేఅవుట్ అనుమతుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుందని తెలుస్తోంది. ఈ 4 నగరాలను విలీనం చేస్తే.. ఇప్పటికే ఉన్న మౌళిక వసతులను వినియోగించుకోవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.గుంటూరు, విజయవాడ మధ్య ఇప్పటికే భూముల ధరలు భారీగా పెరిగాయి. ఈ నగరాలతో అమరావతి, మంగళగిరికి అనుసంధానం చేస్తే.. రియల్ఎస్టేట్ రంగం మరింత పుంజుకుంటుందని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. మెగా సిటీకి అడుగులు పడితే.. ఇప్పుడు మంజూరు అయిన ప్రాజెక్టులతో మెట్రో నగరంగా

అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఇక్కడ ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయి. దీంతో పరిశ్రమలకు సులువుగా కేటాయించే అవకాశం ఉంది.ఇప్పటికే అమరావతి అవుటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులు.. ఫైనల్ ఎలైన్‌మెంట్, డీపీఆర్, భూసేకరణపై ఫోకస్ పెట్టారు. ఇదే సంవత్సరంలో ఈ ప్రాజెక్టును ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు. 2018 లోనే ఈ ప్రాజెక్టు కోసం అడుగులు పడినా.. 2019లో ప్రభుత్వం మారడంతో ఆగిపోయింది.

2024లో చంద్రబాబు సీఎం అయ్యాక.. మళ్లీ ఈ ప్రాజెక్టుకు ఊపిరి పోశారు. కేంద్రం నుంచి అవుటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు ఆమోదం లభించేలా చేశారు. దీంతో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు రంగంలోకి దిగారు. భూసేకరణ కోసం అధికారులను నామినేట్ చేయాలని కోరుతూ.. ఇటీవల ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు లేఖలు రాశారు. మెగా సిటీకి అడుగులు పడితే.. ఈ రింగ్ రోడ్డు చుట్టూ రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం భావిస్తోంది.అమరావతి ప్రాంతంలోని 22 మండలాలు, 87 గ్రామాల మీదుగా ఓఆర్‌ఆర్ నిర్మాణం కానుందని తెలుస్తోంది. దీంతో ఆయా గ్రామాల్లో భూములకు ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భూముల ధరలకు రెక్కలు రానున్నాయి. విజయవాడ చుట్టుపక్కల ఉన్న మైలవరం, గన్నవరం, నూజివీడు, గుడివాడ, మంగళగిరి, తాడికొండ, పొన్నూరు, పెడన, మచిలీపట్నం, దెందూలూరు నియోజకవర్గాల్లోని భూముల ధరలు పెరిగే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.

ఆ ఇద్దరినీ అరెస్టు చేయాల్సిందే..

-మొదటిపేజీ తరువాయి

వినిపిస్తున్నాయి. వైసీపీ సోషల్ మీడియా ఇన్ చార్జ్ సజ్జల భార్గవ్ రెడ్డి లాంటి వారిపై చర్యలు లేవని విమర్శలు వస్తున్నాయి.

తనతో పాటు తన తల్లి విజయమ్మ, సోదరి సునీతలపై సోషల్ మీడియాలో కించపరిచే పోస్టులు పెట్టించింది కడప వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి అని పోలీసులు ఇప్పటికే నిర్ధారణకు వచ్చారని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల తెలిపారు. అయినప్పటికీ ఆయనను ఇంకా ఎందుకు విచారించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. వైసీపీ సోషల్ సైకో వర్రా రవీందర్ రెడ్డి కేసులో అవినాశ్ రెడ్డిని విచారించి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అసభ్యకర పోస్టులకు సజ్జల భార్గవరెడ్డి మూలకారణమని... ఆయనను ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు.

ఈ అనుచిత పోస్టులకు కారణమైన సజ్జల భార్గవ్ రెడ్డిని కూడా అరెస్టు చేయాలన్నారు. సోషల్ మీడియాలో పోస్టుల వ్యవహారంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇప్పటికే వైఎస్ షర్మిల స్వాగతించారు. గతంలో తమపై పోస్టులు పెట్టిన వారందరినీ శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం చిన్న చేపల్ని పట్టుకుని పెద్ద చేపల్ని వదిలేస్తుందన్న భావనలో షర్మిల ఉన్నారు. అందుకే వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు సజ్జల భార్గవ్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని ఆమె ఇవాళ డిమాండ్ చేశారు.

అసభ్యకర పోస్టుల వెనుక ఎంత పెద్ద తలకాయలు ఉన్నా పోలీసులు వదిలిపెట్టవద్దని షర్మిల అన్నారు. పోస్టులు పెట్టిన వారిని అరెస్ట్ చేసిన పోలీసులు... వారి వెనకున్న వారిని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. తెర వెనకున్న వారిని వదిలేస్తే న్యాయం జరగదని చెప్పారు. వివేకా హత్య కేసులో సునీతకు తాను అండగా ఉంటానని... అసలు దోషులు ఎవరో కనిపెట్టి శిక్షించాలని అన్నారు.

లోకాయుక్త చట్ట సవరణ బిల్లుకు ఆమోదం

అమరావతి : రాష్ట్రాభివృద్ధికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమైంది. ఈ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలో రూ. 85 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఎస్ఐపీబీ నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో నేరాలను నియంత్రించేందుకు పీడీ యాక్ట్ పటిష్టం చేస్తూ సవరణ బిల్లుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. లోకాయుక్త చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇవే కాదు.. మరికొన్ని ముఖ్యమైన నిర్ణయాలను కూడా మంత్రివర్గ సమావేశంలో ఆమోదించారు.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం నిర్ణయాలు..

రాష్ట్రంలో 85వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఎస్ఐపీబీ నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం.

నేరాలను నియంత్రించేందుకు పీడీ యాక్ట్ పటిష్టం చేస్తూ సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం.

లోకాయుక్త చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం.

లోకాయుక్త నియామకంలో ప్రతిపక్ష నేత లేనప్పుడు ఏం చేయాలనేదానిపై చర్చ.

పార్లమెంట్‌లో అనుసరించిన విధానం ఇక్కడ కూడా కొనసాగించాలని నిర్ణయం.

దేవాలయ కమిటీల్లో ఇద్దరు సభ్యులకు చోటు కల్పించేలా చట్టసవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం.

కర్నూల్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కేబినెట్‌లో వచ్చిన ప్రతిపాదనలకు నిర్ణయం.

ఈగల్ పేరుతో యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్‌కు ప్రత్యామ్నాయ విభాగం ఏర్పాటుకు నిర్ణయం.

స్వయంగా ఈగల్ పేరును సూచించిన సీఎం చంద్రబాబు.

కాంట్రాక్టర్లకు మొబలైజేషన్ అడ్వాన్స్‌లు పునరుద్ధరించాలని నిర్ణయం.

ఏపీ టవర్ కార్పొరేషన్‌ను ఫైబర్ గ్రిడ్‌లో విలీనం చేయాలని నిర్ణయం.

అమరావతి సాంకేతిక కమిటీ ఇచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం.

కొత్తగా టెండర్లు పిలిచి అమరావతి నిర్మాణ పనులు కొంసాగించేలా సాంకేతిక కమిటీ ప్రతిపాదనలు.

స్పోర్ట్స్ పాలసీ, పర్యాటక పాలసీలకు మంత్రివర్గం ఆమోదం.

మంత్రివర్గంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పలు సూచనలు చేశారు.

లోకల్‌గా వున్న సంప్రదాయ క్రీడలకు ప్రోత్సాహకాలను పవన్ ప్రస్తావించారు. కల్చరల్ హెరిటేజ్ టెక్స్‌టైల్ టూరిజంతో పాటు సేఫ్టీ పాలసీపైన కూడా కేబినేట్‌లో సూచనలు ఇచ్చారు.

చంద్రబాబులో ఎప్పటికీ మార్పురాదు

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. హామీలు అమలు చేయలేకనే చంద్రబాబు బడ్జెట్‌ను ఆలస్యం చేశారని విమర్శించారు. బడ్జెట్‌ను ప్రవేశపెడితే రాష్ట్రానికి ఉన్న అప్పులను చూపించవలసి ఉంటుందన్నారు. అప్పుల విషయంలో చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయనకు ఎల్లో మీడియా తోడైందని మండిపడ్డారు. కాగ్ రిపోర్ట్‌పై కూడా చంద్రబాబు తప్పుడు ప్రచారం చేశారన్నారు. చంద్రబాబును బొంకుల బాబు అని ఎందుకు అనకూడదని ఎద్దేవా చేశారు. గతంలో చంద్రబాబు దిగిపోయే నాటికే పరిమితికి మించి అప్పులు చేశారని, ఆరోగ్యశ్రీ సహా వివిధ బకాయిలు ఉన్నాయని తెలిపారు. చంద్రబాబు హయాంలో 19 శాతం అప్పులు పెరిగితే, తమ హయాంలో 15 శాతం మాత్రమే పెరిగాయన్నారు.

వైసీపీ అధికంగా అప్పులు చేసిందని చంద్రబాబు చెబుతున్నారని, కానీ ఇందులో రెండేళు కరోనా కాలం ఉందని గుర్తు చేశారు. చంద్రబాబు ఏం చెప్పినా వక్రీకరనే ఉంటుందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిని తాము రూ.25 లక్షలకు పెంచామన్నారు. తమ హయాంలో చేసిన పనులను కూడా చంద్రబాబు టీడీపీ హయాంలో చేసినట్లుగా చెప్పుకుంటున్నారని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ కింద తాము ఖర్చు చేసిన రూ.3,762 కోట్లను తమ హయాంలో ఎన్టీఆర్ వైద్య సేవ స్కీం కింద ఖర్చు చేసినట్లు చూపించుకున్నారని ఆరోపించారు.

తల్లిదండ్రులకు కనీసం రెండు పూటలు భోజనం పెట్టాడా? అన్న జగన్

మా కుటుంబంలో విభేదాలు ఉన్నాయి... మీకూ కుటుంబం ఉంది కదా... తల్లి, చెల్లి పేరుతో రాజకీయం ఎందుకు చేస్తున్నారు? అని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... తన సోదరి షర్మిలపై బాలకృష్ణ తప్పుడు ప్రచారం చేయించలేదా? అని ప్రశ్నించారు. ఐటీడీపీ పేరుతో తన కుటుంబంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తనపై, తన తల్లిపై, తన చెల్లిపై అసభ్య పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్రా రవీందర్ రెడ్డి పేరుతో ఫేక్ ఐడీ క్రియేట్ చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా చంద్రబాబుపై జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

చంద్రబాబూ... నీ తల్లిదండ్రులెవరో ప్రజలకు చూపించావా?

చంద్రబాబు ఎప్పుడైనా తన తల్లిదండ్రులను ప్రజలకు చూపించాడా? అని జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. మానవతా విలువల గురించి మాట్లాడే నైతిక అర్హత చంద్రబాబుకు లేదన్నారు. రాజకీయంగా ఎదిగిన తర్వాత ఆయన తన తల్లిదండ్రులతో కలిసి ఉన్నారా? కనీసం వారికి రెండు పూటలు భోజనం పెట్టి వారిని సంతోషంగా ఇంటికి పంపించారా? వారు చనిపోతే కనీసం తలకొరివి పెట్టాడా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. రాజకీయాల కోసం చంద్రబాబు ఏమైనా చేస్తాడని, ఏ గడ్డి అయినా తింటాడని, ఏ అబద్ధమైనా ఆడుతాడని, ఏ మోసమైనా చేస్తాడని ధ్వజమెత్తారు.

చంద్రబాబు మరో పదేళ్లు సీఎంగా ఉంటారన్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా... ఎవరు సీఎంగా ఉంటారనే విషయం వారు చేసే మంచి పనుల మీద ఆధారపడి ఉంటుందన్నారు. పనులు చేసినవారిని ప్రజలు ఆశీర్వదిస్తారని అభిప్రాయపడ్డారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.